
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కర్నూలు
గురువారం 3 ఆగస్టు 2017 | 16





నామినేషన్ దాఖలు చేస్తున్న దృశ్యం



అభిమానం వెంట రాగా..

అట్టహాసంగా టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి నామినేషన్

- హాజరైన డిప్యూటీ సీఎం కేఈ, మంత్రులు, నాయకులు
- అంతకుముందు నంద్యాలలో భారీ ర్యాలీ
- తరలి వచ్చిన టీడీపీ కార్యకర్తలు, అభిమానులు



టెక్కె మార్కెట్ యార్డు వద్ద భూమా బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ.. చెల్లెళ్లకు అండగా ఉంటానన్నప్పుడు మంత్రి అఖిలప్రియ భావోద్వేగంతో కన్నీరు పెట్టుకున్నారు. ర్యాలీకి హాజరైన జనం కూడా ఉద్వేగానికి లోనయ్యారు.

మరిన్ని ఫొటోలు 9లో..

శిల్పాకు ఓటు వేస్తే 13 ఏళ్లు వెనక్కి..

- ఆయనకు కౌంట్‌డౌన్ మొదలైంది
- రాజకీయాల్లోకి కొత్తగా వచ్చిన మేం ఫ్యాక్షనిస్టులమా?
- ఉప ఎన్నిక మంచి-చెడు, ధర్మం-అధర్మం మధ్య జరుగుతోంది

మంత్రి భూమా అఖిలప్రియ

7

నంద్యాలలోనే తిష్ఠ

- వ్యూహ ప్రతివ్యూహాలతో నాయకగణం బిజీ బిజీ
- యుద్ధవ్యూహాలను తలపిస్తున్న ఎత్తులు పైఎత్తులు
- వార్డుకో ఇన్‌చార్జిగా ఎమ్మెల్యే స్థాయి నాయకుడు
- రాష్ట్ర నాయకుల మకాంతో కిటకిటలాడుతున్న లాడ్జిలు
- కొత్తవారు వస్తే బస లభించడం కష్టమే

6

సిగ్గుతో చావాల్సిందేనా?



తుగ్గలి పాఠశాలలో తాళం వేసిన మరుగు దొడ్లు

- ప్రభుత్వ పాఠశాలల్లో వేధిస్తున్న మరుగుదొడ్ల కొరత
- ఉన్నా నిర్వహణ, నీరు లేక మూతపడిన వైనం
- అవస్థలు పడుతున్న విద్యార్థులు
- ఏటా కోట్లు ఖర్చు చేస్తున్నా మౌలిక వసతులు ఏవీ?
- మిన్నకుండి పోతున్న విద్యాశాఖ అధికారులు

నెట్‌వర్క్ కథనం 8వ పేజీలో..

నేడు వైసీపీలోకి ఎమ్మెల్సీ శిల్పా

నంద్యాలలో వైఎస్ జగన్ సమక్షంలో చేరిక

7



నేడు వైఎస్ జగన్ రాక



- నంద్యాలలో బహిరంగ సభ
- అభ్యర్థి శిల్పా తరఫున ప్రచారం
- జనసమీకరణకు వైసీపీ నాయకుల సన్నాహాలు

7

అబద్ధాలు చెప్పేందుకే..



- భూమా సంతాప తీర్మానానికి హాజరు కాని జగన్‌కు మానవత్వం ఉందా?
- ఎమ్మెల్సీ శిల్పాకు ప్రాధాన్యం లేదనడం విడ్డూరంగా ఉంది

ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి

గుండె మార్పిడితో ప్రాణదానం

- శాస్త్ర ఆవిష్కరణ సాధించిన అద్భుతం
- కర్నూలులో హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు ప్రతిపాదనలు
- నేడు జాతీయ గుండె మార్పిడీ దినం

మానవ మేధకు సాధ్యం కానిది లేదు. శాస్త్ర పరిశోధనల అత్యున్నత ఫలితంగా గుండె మార్పిడీ ఆపరేషన్ అందుబాటులోకి వచ్చింది. 1967లో సౌత్ ఆఫ్రికాకు చెందిన క్రిస్టియన్ బార్నాండో తొలిసారి గుండెమార్పిడీ ఆపరేషన్ చేశారు. ఆ రోగి 18 రోజుల తర్వాత మరణించారు. ఆ తర్వాత 1983లో సైక్లోసిలిన్ మందును కనుక్కోవటంతో గుండె మార్పిడీ ప్రక్రియ ఊపందుకొంది. ఇండియాలో 1994లో ఢిల్లీలోని ఎయిమ్స్‌లో ప్రొఫెసర్ వేణుగోపాల్ తొలిసారిగా గుండె మార్పిడీ చేశారు. 2003లో ఆగస్టు 3ను అటల్‌బిహారీ వాజ్‌పేయ్ జాతీయ గుండె మార్పిడీ దినంగా ప్రకటించారు. అప్పటి నుంచి ఆగస్టు 3న జాతీయ గుండె మార్పిడీ దినోత్సవం జరుపుకుంటున్నారు.


మాడ్యులర్ ఓటీలతో డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి

కర్నూలు(హాస్పిటల్): ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏటా 5 వేల గుండెమార్పిడీ చికిత్సలు జరుగుతున్నాయి. అమెరికాలో 2 వేల దాకా చేస్తారు. ఇండియాలో 50 వేల గుండె మార్పిడీ ఆపరేషన్లు అవసరం కాగా ఏటా 200 కూడా జరగడం లేదు. చెన్నైలో కంప్యూటరైజ్డ్ సిస్టమ్ ఉండటం, అక్కడి ప్రభుత్వం సహకరించం వల్ల చాలా ఆపరేషన్లు జరుగుతున్నాయి.

మార్పిడీ ఎవరికి అసవరం ?..

- గుండె పెద్దగా కావటం (డైలో లేటంజ్ కార్డియో మైనోపాతి)
- హార్ట్ ఫెయిల్యూర్ (చివరి దశకు రావటం)
- పుట్టుకతో వచ్చే జబ్బులు
- మందులు వేసుకున్నా గుండె వేగం సరిగా లేకపోవడం.

ఏర్పాట్లు

- బ్రెయిన్ డెడ్ రోగి సమాచారాన్ని తెలుసుకోవాలి.
- జీవన్‌ధాన్‌లో రిజిస్టర్ చేసుకోవాలి.
- బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుంచి 9 అవయవాలను ఇతర వ్యక్తులు తీసుకోవచ్చు.
- బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుంచి అవయవాలను అంబులెన్స్, హెలిక్యాప్టర్ ద్వారా రవాణా చేస్తారు.
- ఆపరేషన్ చేయించుకున్న రోగి ఇన్యూనోసప్రజెంట్ మాత్రలు వాడాలి.
- ఇన్‌ఫెక్షన్లు కంట్రోల్ చేసుకోవాలి.
- గుండె మార్పిడీ కేసుల్లో అతి తక్కువ రోజులు బతికే అవకాశం ఉంది.

ఇంత వరకు యూకేకు చెందిన ఓ రోగి 17 సంవత్సరాలపాటు బతికాడు.

రూ. 25 లక్షలు ఖర్చు అవుతుంది


ఇండియాలో గుండె మార్పిడీ చికిత్సకు 10 నుంచి రూ. 25 లక్షలు ఖర్చు అవుతుంది. ప్రతి నెల 30 నుంచి 40 వేల మందులు అవసరమవుతాయి. లేటెస్ట్‌గా యూకేలో కొత్త పరికరం అందుబాటులోకి వచ్చింది. దీన్ని చాలా దేశాలు వాడుతున్నాయి. కర్నూలులోని రీజినల్ కార్డియోథోరాసిక్ సెంటర్‌లో హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు ప్రతిపాదనలు పంపించాం.

- డాక్టర్ సి.ప్రభాకర్‌రెడ్డి, ప్రొఫెసర్ అండ్ హెచ్‌వోడీ కార్డియోథోరాసిక్ విభాగం

స్వర వారధి

- సంగీత శాస్త్రంలో అసాధారణ ప్రజ్ఞ
- మూడు తరాల శిష్య ప్రశిష్యులు
- నేడు డాక్టర్ శ్రీపాద పినాకపాణి జయంతి

భారతీయ సంగీత ప్రపంచంలో శ్రీపాద పినాకపాణి తిరుగులేని విద్వాంసుడు. ముఖ్యంగా కర్ణాటక సంగీత శాస్త్రంలో ఆయనతో సాటి రాగలవారు లేరని అంటారు. ఎందరో సంగీతకారులు ఉన్నప్పటికీ సంగీతశాస్త్రం లోతులు శ్రీపాదకు తెలుసు. ఆయన అహోరాత్రులు శ్రమించి తంజావూరు సంగీతానికి స్వర లిపి ఆవిష్కరించారు. ఆయన కనిపెట్టిన బాణీల వల్ల సామాన్యులు కూడా కర్ణాటక సంగీతం నేర్చుకొనే అవకాశం కలిగింది. లక్షలాది మంది శాస్త్రీయ సంగీతాభిలాషులకు ఆయన బాణీలే మార్గదర్శకం. నేడు ఆయన జయంతి. సంగీత లోకం విశిష్టదినంగా భావించే రోజు.



కర్నూలు (కల్చరల్): తెలుగునాట మూడు తరాల శిష్య ప్రశిష్యులు ఉన్న సంగీతవేత్త డాక్టర్ శ్రీపాద పినాకపాణి. సంగీత సాగరాన్ని మధించి ఆయన రూపొందించిన బాణీలలో నేడు స్వరాభిమానులంతా ఓలలాడుతున్నారు. శ్రీపాద బహుముఖ ప్రజ్ఞకు ఎన్నో బిరుదులు ఆయన్ను వెతుక్కుంటూ వచ్చాయి. మరెన్నో పురస్కారాలు ఆయన ముందు మోకరిల్లాయి. కర్నూలుకు ఆయనవొక కీర్తి శిఖరం. ఆ ఘనాపాటి కర్నూలులో జీవించి, కచేరీలు చేసి, ఎన్నో బాణీలు ఆవిష్కరించి కన్నుమూశారు.

గాత్ర సంగీత శాస్త్రంలో చెరగని సంతకం..

డాక్టర్ శ్రీపాద పినాకపాణి కర్నూలులో స్థిరపడ్డారు. ఇక్కడే ఆయన కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపల్‌గా పని చేశారు. ఆయన స్వస్థలం శ్రీకాకుళం జిల్లా ప్రియాగ్రహారం. జోగమ్మ, కామేశ్వర రావు దంపతులకు 1913 ఆగస్టు 3న జన్మించారు. శ్రీపాద విశాఖపట్టణంలో ఎంబీబీఎస్ చదివారు. 1943లో అసిస్టెంట్ సర్జన్‌గా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుడిగా ఉద్యోగంలో చేరారు. 1945లో ఎండీ పూర్తి చేసిన ఆయన కర్నూలు సర్వజన వైద్యశాలలో వైద్యులుగా, కర్నూలు మెడికల్ కళాశాలలో ప్రొఫెసర్‌గా పనిచేసి, 1968లో ఆచార్యులుగా పదవీ విరమణ చేశారు. కర్నూలునే స్థిర నివాసంగా చేసుకొన్నారు. ఆయన సంగీతానికి సంబంధించిన అనేక పుస్తకాలు రాశారు. కర్ణాటక సంగీతం సామాన్యులు కూడా అభ్యసించేలా స్వరలిపి చేశారు.

బాల్యం నుంచే ...

బాల్యంలో శ్రీపాద బీఎస్ లక్ష్మణరావు, ద్వారం వెంకటస్వామి నాయుడులాంటి ప్రముఖుల వద్ద శిక్షణ పొందారు. ఆ తర్వాత ఆయన ఇతరుల బాణీల్లోకి వెళ్లకుండా, తనదైన శైలిలో కచేరీలు ఇచ్చేవారు. అంతవరకు లేని స్వరాలు ఆవిష్కరించారు. ప్రముఖ సంగీతజ్ఞుల బాణీలను అధ్యయనం చేసి, తనదైన బాణీని వెలుగులోకి తీసుకువచ్చారు. అలా సుమారు 800 కృతులకు స్వరలిపి సిద్ధం చేశారు. ఇందుకోసం ఆయన సుమారు 12 ఏళ్లు కష్టపడ్డారు.



శిష్య ప్రశిష్యులు ఏకలవ్య శిష్యులు ఎందరో...

శ్రీపాద వద్ద ఎందరో శిష్యరికం చేశారు. కొందరు ఏకలవ్య శిష్యులుగానూ ఎదిగారు. అలా సంగీత సరస్వతి నేదునూరి కృష్ణమూర్తి, నూకల చినసత్యనారాయణ,శ్రీరంగం గోపాలరత్నం, వోలేటి వెంకటేశ్వరరావు, నేతి శ్రీరామశర్మ, మల్లాది సూరిబాబు, మల్లాది బ్రదర్స్ వంటి వారంతా శిష్యులుగా, ప్రశిష్యులుగా ఆయన పేరు నిలిపిన సంగీతజ్ఞులుగా వినతికెక్కారు.

రచనలు ఇవీ...

డాక్టర్ శ్రీపాద పినాకపాణి సంగీత శాస్త్రానికి సంబంధించి అనేక పుస్తకాలు రాశారు. మనో ధర్మ సంగీతం, పల్లవి గాన సుధ, మేళరాగ మాలిక అనే పుస్తకాలతో పాటు 'సంగీత సౌరభం' అనే గ్రంథాన్ని నాలుగు విభాగాలుగా రాశారు.

ప్రముఖుల్ని అలరించారు..

తన సంగీత కచేరీలతో ఆయన దేశ వ్యాప్తంగా ఎందరినో ఆలరింప జేశారు. ఆధ్యాత్మిక గురువు గణపతి సచ్చిదానంద స్వామి, పుట్టపర్తి సాయి బాబా వంటి వారు ఆయన సంగీత బాణీలకు మంత్రముగ్ధులయ్యారు. తిరుమల తిరుపతి దేవస్థానం తన ఆస్థాన విద్వాంసుడిగా ఆయన్ను గౌరవించింది.

సంగీత కృషీవలుడు డాక్టర్ శ్రీపాద...

స్వర బాణీలతో సేద్యం చేసిన సంగీత కృషీవలుడు డాక్టర్ శ్రీపాద. కర్ణాటక సంగీతాన్ని శాసించి, అందులోనే శ్వాసించి, జీవించిన ఆయన 2013 మార్చి 11న వయోభారంతో కన్నుమూశారు. గతంలో తనకు లభించిన బంగారు కంకణాలన్నీ కరిగించి భద్రాద్రిలోని సీతమ్మ వారికి వడ్డాణం చేయించారు.తెలుగు నాట ఏ కర్ణాటక సంగీత బాణీ విన్నా...ఆయన మన ముందే ఉన్నంత భావన కలుగుతుంది.

వరించిన బిరుదులు, సత్కారాలు..

- ఆంధ్ర ప్రదేశ్ సంగీత, నాటక అకాడమీ 1966లో ఆయనకు పురస్కారం అందజేసింది.
- మద్రాసు సంగీత అకాడమి 'సంగీతకళానిధి' బిరుదుతో గౌరవించింది.
- 1970లో మద్రాసు ఫైన్ ఆర్ట్స్ అకాడమీ 'సంగీత కళా శిఖామణి' బిరుదు ప్రదానం చేసింది.
- 1973లో విశాఖలో 'గాన కళా సాగర' బిరుదును అందుకున్నారు.
- 1973లో కేంద్ర సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్ ప్రదానం చేసింది.
- 1978లో ఆంధ్ర విశ్వ విద్యాల యం 'కళా ప్రపూర్ణ' బిరుదును అందుకున్నారు.
- 2012 ఆగస్టు 3న ఆయన 101వ జన్మదిన సందర్భంగా శత వసంతాలు పూర్తి చేసుకున్న సంగీత కళానిధిని నాటి రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా సత్కరించింది. పట్టు వస్త్రాలు, 10 లక్షల నగదు బహుమతితో ఆయన్ను నాటి మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి స్వయంగా ఆయన స్వగృహానికి వచ్చి సన్మానించారు.
- టీటీడీ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో 'శ్రీగాన విద్యా వారధి' బిరుదుతో ఘనంగా సత్కరించింది.
- కేంద్ర ప్రభుత్వం 'పద్మభూషణ్' బిరుదు ఇచ్చి గౌరవించింది.

శ్రీపాద స్మారక సంగీత ఉత్సవాలు ప్రభుత్వం నిర్వహించాలి



శ్రీపాద పినాకపాణి ఒక సంగీత కళానిధి.ఆయన వర్ణాలు, కృతులు, అన్నమాచార్య కీర్తనలకు బాణీలు కట్టి భావి తరాలకు కర్ణాటక సంగీతంలో మార్గదర్శకులయ్యారు. ఒక విధంగా చెప్పాలంటే ఆయన ఆధునిక వాగ్గేయకారుడడు.

- సి. జ్యోతిర్మయి, అధ్యాపకురాలు, గాత్ర సంగీతం

జిల్లాకే గర్వకారణం...



శ్రీపాద పేరు రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాల్లో వినిపిస్తే వెంటనే కర్నూలు పేరు గుర్తు చేస్తారు. కర్నూలు జిల్లా కీర్తిని ఆయన ఆ స్థాయికి తీసికెళ్లారు. పుట్టింది శ్రీకాకుళం జిల్లాలోనే అయినా, సంగీత సాధన, కచేరీలతో ఖ్యాతి గాంచింది కర్నూలు జిల్లాలోనే. అందుకే జిల్లాకు ప్రాధాన్యత ఉంది.

- ఎం.శ్రీమహాలక్ష్మి, వీణ నాలుగో సంవత్సరం విద్యార్థిని

కువైట్ నుంచి శవమై వచ్చాడు

● 8 ఏళ్ల కింద ఉపాధి కోసం వెళ్లి.. ● సొంత ఇల్లు కూడా లేని తల్లిదండ్రులు ● జామియా మసీదు నుంచే అంతిమ యాత్ర


సర్దార్‌బాషా (ఫైల్)


మృతదేహం వద్ద రోదిస్తున్న తల్లిదండ్రులు

రుద్రవరం: కువైట్ దేశానికి ఉపాధి కోసం వెళ్లిన యువకుడు 8 ఏళ్ల తరువాత ఇంటికి శవమై వచ్చాడు. రుద్రవరం గ్రామానికి చెందిన మస్తాన్, షాబ్రూన్ దంపతుల కుమారుడు సర్దార్‌బాషా (25) కువైట్ దేశానికి ఉపాధి కోసం 8 ఏళ్ల క్రితం వెళ్లాడు. బుధవారం రాత్రి ఇంటికి సర్దార్‌బాషా శవమై వచ్చాడు. కువైట్‌లో వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడని కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. అక్కడ సర్దార్ డ్రైవర్‌గా పని చేసేవాడు. ఉన్నపళంగా మృతి చెందాడన్న వార్త తెలియగానే కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. గత కొన్ని నెలల నుంచి సర్దార్‌బాషా నుంచి తమకు ఫోన్ సమాచారం లేదని వారు ఆవేదన చెందారు.

ఇల్లు కూడా లేని తల్లిదండ్రులు

మస్తాన్, షాబ్రూన్ దంపతులకు రుద్రవరంలో ఉండేందుకు సొంత ఇల్లు కూడా లేదు. బంధువుల ఇళ్లల్లో తలదాచుకుంటున్నారు. మిగిలిన ముగ్గురు కుమారులతో కలిసి కూలీ పనులు చేస్తున్నారు. ఇద్దరు అమ్మాయిలకు కూలీ పని చేసే పెళ్లి చేశారు. దీంతో గ్రామంలోని జామియా మసీదుకు సర్దార్‌బాషా మృతదేహం బుధవారం చేరుకుంది. అక్కడి నుంచే సర్దార్‌బాషా పార్థివదేహాన్ని శ్మశానానికి తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు.

దొరికిన రూ. లక్ష నగదు

పోలీసుస్టేషన్‌లో అప్పగింత

రిటైర్డ్ హెడ్‌కానిస్టేబుల్ నిజాయితీ


దొరికిన నగదును బాధితులకు అప్పగిస్తున్న రిటైర్డ్ హెడ్‌కానిస్టేబుల్

కర్నూలు: కళ్లముందు రూ. లక్ష నగదు కట్ట కనిపిస్తే దాన్ని పోలీసుస్టేషన్‌లో అప్పగించి తన నిజాయితీని చాటుకున్నాడు ఓ రిటైర్డ్ హెడ్‌కానిస్టేబుల్. కొత్తపేటకు చెందిన అనసూయమ్మ బుధవారం రూ. లక్ష నగదును తన అకౌంట్‌లో డిపాజిట్ చేసుకునేందుకు ఎస్‌బీఐ మెయిన్‌బ్రాంచ్‌కు వచ్చింది. మార్గమధ్యంలో రూ.లక్ష ఎక్కడో పడేసుకుంది. ఆందోళనకు గురైన ఆమె వెంటనే టూటౌన్ పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. అంతలోనే రిటైర్డ్ హెడ్‌కానిస్టేబుల్ నాగేశ్వరరావు రూ.లక్ష కట్ట పట్టుకొని స్టేషన్‌కు వచ్చాడు. స్టేట్‌బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ వద్ద దొరికిందంటూ సీఐ డేగల ప్రభాకర్‌కు అప్పగించారు. అప్పటికే బాధితులు కూడా స్టేషన్‌లోనే ఉండటంతో ఆ నగదును వారికి అప్పగించారు. రిటైర్డ్ హెడ్‌కానిస్టేబుల్ నిజాయితీని సీఐ కొనియాడారు. పోయిన సొత్తు నిజాయితీగా అప్పగించినందుకు బాధితులు హెడ్‌కానిస్టేబుల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఘర్షణలో గాయపడ్డ వ్యక్తి మృతి

● రిమాండ్‌లో ఉన్న ప్రత్యర్థి వర్గం
● ఎద్దులదొడ్డిలో పోలీసుల ముందస్తు మోహరింపు


ఎద్దులదొడ్డిలో మోహరించిన పోలీసులు

తుగ్గలి: పాతకక్షల నేపథ్యంలో ఎద్దులదొడ్డి గ్రామంలో ఇటీవల జరిగిన ఘర్షణలో గాయపడి చికిత్స పొందుతున్న రాజశేఖరనాయుడు బుధవారం మృతి చెందాడు. దీంతో గ్రామంలో పోలీసులు ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామంలో పెదసానివర్గం, రాములు వర్గాలకు పూర్వం నుంచి పాతకక్షలు ఉన్నాయి. ఇటీవల గ్రామంలో నీరు-చెట్టు కింద జరుగుతున్న కాలువ పనుల విషయంలో ఈ రెండు వర్గాలకు జూలై 24న గొడవైంది. పెదసాని వర్గానికి చెందిన రామానాయుడు, సురేంద్ర, రాజశేఖర్‌నాయుడు తీవ్రంగా గాయపడ్డారు. ఈసంఘటనపై ఇరువర్గాలు ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు. రాములు వర్గానికి చెందిన 9మందిని ఇప్పటికే పోలీసులు రిమాండ్‌కు తరలించారు. కాగా పెదసాని వర్గానికి చెందిన వ్యక్తులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దీంతో వారిని అరెస్టు చేయలేదు. గాయపడిన రాజశేఖర్ నాయుడు కర్నూలు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. దీంతో గ్రామంలో ఇరువర్గాల నడుమ తిరిగి ఘర్షణ జరగకుండా పత్తికొండ సీఐ విక్రమ్‌సింహా ఆధ్వర్యంలో పత్తికొండ, మద్దికెర ఎస్‌ఐలు మధుసూదన్, అబ్దుల్‌జహీర్ బందోబస్తు ఏర్పాటు చేశారు. రాజశేఖర్‌నాయుడు మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం కర్నూలుకు వచ్చిన తుగ్గలి ఎస్‌ఐ కేశవ్ విలేఖర్లతో ఫోన్‌లో మాట్లాడుతూ గ్రామంలో మరోసారి ఘర్షణకు పాల్పడితే ఆర్డీవో ఆధ్వర్యంలో బైండోవర్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

బైక్ మీద నుంచి పడి వ్యక్తి మృతి

గడివేముల: వెలుగోడు మండలం వేల్పనూరు గ్రామానికి చెందిన మహమ్మద్ అక్బర్ బైక్‌పై వస్తూ గడివేముల మండలం కొర్రపోలూరు వద్ద కిందపడి ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు ఎస్‌ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు. గత నెల 31న రోడ్డు ప్రమాదం జరగగా గాయాలపాలైన అక్బర్‌ను చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ కోలుకోలేక బుధవారం మృతి చెందినట్లు ఎస్‌ఐ వివరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అక్రమ మద్యం పట్టివేత


మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు

కర్నూలు: ఉల్లిందకొండ పోలీసుస్టేషన్ పరిధిలో పుసులూరు గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న దంపతులు ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. ఎస్‌ఐ వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలో తనిఖీలు నిర్వహించి మద్యం విక్రయిస్తున్న బోయ జయమ్మ, అయ్యస్వామిలను అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి 77 క్వాటర్ బాటిళ్ల స్వాధీనం చేసుకున్నారు. ఈ మద్యమంతా తెలంగాణ రాష్ట్రంలోని అలంపూర్ నుంచి కొనుగోలు చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

డోన్ కోర్టుకు గంగిరెడ్డి

డోన్: వెల్దుర్తి ఎర్రచందనం, డంపు కేసులో స్మగ్లర్ గంగిరెడ్డిని బుధవారం డోన్ కోర్టు తీసుకువచ్చారు. ప్రస్తుతం గంగిరెడ్డి కడప సెంట్రల్ జైల్‌లో ఉన్నారు. అయితే వెల్దుర్తి డంపు కేసు వాయిదా నిమిత్తం ఆయనను డోన్ కోర్టులో హాజరు పరిచారు. ఫస్ట్ మేజిస్ట్రేట్ ఈ నెల 16వ తేదీకి వాయిదా వేశారు. ఈ సందర్భంగా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

9 ఇసుక ట్రాక్టర్ల సీజ్


ఇసుక ట్రాక్టర్ల యజమానులకు సూచనలు ఇస్తున్న ట్రాఫిక్ డీఎస్పీ

కర్నూలు: నగరంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 9 ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేశారు. ట్రాఫిక్ డీఎస్పీ రామచంద్ర ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను గుర్తించి వాటి రికార్డులను పరిశీలించారు. అనుమతి లేని ఇసుక రీచ్‌ల నుంచి ఇసుక తరలిస్తున్నట్లుగా గుర్తించి వాటిని సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమంగా తరలించినా, ఓవర్‌లోడుతో వెళ్లినా, ఇసుకట్రాక్టర్లపై పట్టా కప్పకుండా తీసుకెళ్లినా కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు.

విద్యుత్ తీగలు తగిలి

కొబ్బరి చెట్టు దగ్ధం

త్రుటిలో తప్పిన ప్రమాదం

బేతంచెర్ల: మండలంలోని సీతారామాపురం గ్రామంలో మంగళవారం రాత్రి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మెయిన్ లైన్ తీగలు ప్రమాదవశాత్తు లైన్ పక్కన ఉన్న టెంకాయ చెట్టుకు తగులుకొని మంటలు చెలరేగి చెట్టు కాలిపోయింది. అయితే ఆ సమయంలో జన సంచారం లేకపోవడంతో ఘోర ప్రమాదం తప్పింది. ఇప్పటికైనా అధికారులు మెయిన్ లైన్ విద్యుత్ సరఫరా నిర్వహణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.


మెయిన్ లైన్ తీగలు తగిలి అంటుకున్న కొబ్బరి చెట్టు

అగ్ని ప్రమాదాలపై అవగాహన

కర్నూలు: అగ్నిప్రమాదాలు సంభవించినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానిక కేవీఆర్ డిగ్రీ కళాశాలలో అవగాహన కల్పించారు. జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర అగ్నిమాపక శాఖ అధికారి బసివిరెడ్డి, అగ్నిమాపక సిబ్బంది పాల్గొని ప్రయోగాత్మకంగా వివరించారు.


అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక శాఖాధికారి

'భూములు కోల్పోయిన వారికి పరిహారం ఇవ్వాలి'

నంద్యాల టౌన్: గడివేముల మండలం గని, శకునాల గ్రామాలో సోలార్ పరిశ్రమలో భూములు కోల్పోయిన వారికి పరిహారం ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ ముక్తార్‌బాషా డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ సోలార్ విద్యుత్ పరిశ్రమ ఏర్పాటుకు భూములు కోల్పోయిన వారికి రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించకపోవడం వలన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. 30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూమి యజమానులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

ఇకే ఇల్లు.. రెండు బిల్లులు

ఇతరుల రేషన్ కార్డుతో ఇల్లు మంజూరు ● గృహ అర్హత కోల్పోయిన బాధితుడు

పాణ్యం: ఇందిరమ్మ గృహ నిర్మాణాల అవినీతిలో మరో కోణం బయటపడింది. 2008 సెప్టెంబర్ 28న ఫేజ్-3లో పాణ్యంకు చెందిన కప్పెట లక్ష్మమ్మ పేరున ఇందిరమ్మ గృహం మంజూరైంది. అలాగే ఈమె కోడలు లక్ష్మీదేవి పేరున మరో ఇల్లు మంజూరైంది. వీరిద్దరూ ఒకే ఇంట్లో నివాసం ఉండేవారు. వీరిద్దరికీ ఒకే రేషన్ కార్డు (డబ్ల్యూఏపీ 133100300489) ఉండడంతో అధికారులు ఇద్దరికీ చెరొక ఇల్లు మంజూరు చేశారు. ఒక ఇంటికి సొంత కార్డు, మరో ఇంటికి అదే గ్రామానికి చెందిన ఐలూరు గోవింద నాయుడు రేషన్ కార్డు (డబ్ల్యూఏపీ 133100300481)ను జతచేసి రెండు గృహాలు మంజూరు చేశారు. లక్ష్మమ్మ రూ.22,897, లక్ష్మీదేవి రూ.25,647 బిల్లులు తీసుకున్నారు. ఈ రెండు బిల్లులు కలిపి ఒకే ఇంటిని నిర్మించారు.


రెండు బిల్లులపై నిర్మించిన ఒకే ఇల్లు

లబోదిబోమంటున్న బాధితుడు

ఇదిలా ఉండగా పెయింటర్‌గా జీవనం సాగిస్తూ బాడుగ ఇంటిలో నివాసముంటున్న గోవిందనాయుడుకు 2016-17 సంవత్సరానికి ఎన్టీఆర్ గృహం మంజూరైంది. సొంత ఇల్లులేని గోవిందనాయుడు తనకు ఇల్లు మంజూరైందని, గృహ నిర్మాణాన్ని ప్రారంభిస్తానని అధికారులకు తెలియజేశాడు. నీకు ఇల్లు 2008లో మంజూరై నిర్మాణం పూర్తి చేసుకొని బిల్లు తీసుకున్నావని అధికారులు చెప్పడంతో ఆశ్చర్యానికి గురయ్యాడు. ఇప్పటి వరకు తాను ఇంటికి దరఖాస్తే చేసుకోలేదు, ఇల్లు ఎలా నిర్మిస్తానని అధికారులతో వాగ్వాదానికి దిగాడు.

అధికారులే న్యాయం చేయాలి: గోవిందనాయుడు, పాణ్యం



నాకు ఇల్లు మంజూరై బిల్లు తీసుకోవడం అధికారుల అవినీతి, నిర్లక్ష్యానికి సాక్ష్యం. దరఖాస్తే చేసుకోని నాకు ఇల్లు ఎలా మంజూరవుతుంది. ఇప్పుడు నాకు ఎన్టీఆర్ గృహం మంజూరైనా నిర్మించుకోలేని పరిస్థితి ఏర్పడింది. నాకు న్యాయం జరగని పక్షంలో న్యాయస్థానం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తాను.

ఆన్‌లైన్ లేకపోవడంతోనే ఈ పరిస్థితి: ఉమామహేశ్వరరావు, హౌసింగ్ డీఈ

2008లో ఇందిరమ్మ గృహాల్లో అవకతవకలు జరిగింది వాస్తవమే. అప్పుడు ఆధార్, ఆన్‌లైన్ లేకపోవడంతో పేపర్లపైనే రాతలు జరిగి విపరీతమైన అవినీతికి కొందరు సిబ్బంది పాల్పడ్డారు. ఇష్టాను సారంగా లబ్ధిదారులకు ఇతరుల రేషన్ కార్డు నెంబర్లు వేసి నిర్మాణాలు చేపట్టారు. ప్రస్తుతం వీటిపై ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. గోవిందనాయుడుకు జరిగిన సమస్యపై ఉన్నతాధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటాం.

జగన్ నవరత్నాలతో నంద్యాలకు వస్తున్నారు

వైసీపీ నేత బొత్స సత్యనారాయణ

నంద్యాల టౌన్: వైసీపీ నాయకుడు జగన్ మోహన్‌రెడ్డి నవరత్నాలతో నంద్యాలకు వస్తున్నారని, నంద్యాల అభివృద్ధిపై ప్రకటిస్తామని వైసీపీ నేత బొత్స సత్యనారాయణ అన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ గురువారం నంద్యాలలోని ఎస్‌పీజీ స్కూల్ గ్రౌండ్‌లో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఈ సభకు జగన్ వస్తున్నారన్నారు. ఈ సభలో నంద్యాల అభివృద్ధిపై ప్రజలకు హామీ ఇస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రజలను తెలుగుదేశం పార్టీ ఏ విధంగా మోసం చేసిందో తెలుపుతారన్నారు. దివంగత నేత రాజశేఖర్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి, వాటిని అభివృద్ధి చేసే విధంగా ప్రకటించనున్నారన్నారు. మూడు సంవత్సరాల కాలంలో నంద్యాల అభివృద్ధిని పట్టించుకోని సీఎంకు నేడు అకస్మాత్తుగా అభివృద్ధిపై ప్రేమ పుట్టుకొచ్చిందని ఎద్దేవా చేశారు. శిల్పా మోహన్‌రెడ్డి శిల్పా సొసైటీ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. వైసీపీ హామీలు ప్రజలకు ఇస్తుందని నాయకులకు ఇవ్వదని అన్నారు. వైసీపీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వైసీపీ రాష్ట్ర నాయకుడు అంబటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బొత్స

'టీడీపీ హయాంలోనే బ్రాహ్మణ సంక్షేమం'

నంద్యాల రూరల్: రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే బ్రాహ్మణుల సంక్షేమానికి పెద్దపీట వేశారని శ్రీశైలం ట్రస్టు బోర్డు మాజీ సభ్యుడు, టీడీపీ నాయకుడు చిట్టిబొట్ల భరద్వాజశర్మ అన్నారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ వైసీపీ నాయకుడు చెరుకుచర్ల రాఘురామయ్య బ్రాహ్మణుల సంక్షేమం పట్టి బూటకమని, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ ఆనంద సూర్య అబద్ధాలు చెబుతున్నాడని చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్‌కు వంద కోట్లు కేటాయించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం రూ.2 లక్షల లోపు ఆదాయం ఉన్న దేవాలయాల అర్చకులకు రూ.5 వేలు, రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఆదాయం ఉన్న దేవాలయాల పూజారులకు రూ.10 వేలు వేతనంగా ఇస్తున్నారని తెలిపారు. నంద్యాలలో నిర్మించే 13 వేల ఇళ్లలో 200 నుంచి 300 వరకు ఇళ్లు బ్రాహ్మణులకు ఇస్తామని మంత్రి అఖిలప్రియ వెల్లడించారని తెలిపారు. బ్రాహ్మణుల సంక్షేమానికి పాటుపడుతున్న టీడీపీని ఆశీర్వదించాలని ప్రజలను ఆయన కోరారు.


మాట్లాడుతున్న భరద్వాజ శర్మ

'పురపాలక పాఠశాలల్లో తెలుగు మాధ్యమం కొనసాగించాలి'

నంద్యాల టౌన్: రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పురపాలక పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని ఫ్యాప్టో కన్వీనర్ మాణిక్యరాజ్ డిమాండ్ చేశారు. ఒక సమావేశంలో ఆయన బుధవారం మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్‌కు సంబంధించి ఉత్తర్వులలో ఉన్న అసంబద్ధతలను తొలగించాలన్నారు. పురపాలక పాఠశాలల్లో ఏర్పడిన ఉపాధ్యాయ ఖాళీలను పాత పద్ధతిలోనే భర్తీ చేయాల న్నారు. పురపాలక పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ పరిధి లోకి తీసుకు రావాలని, పురపాలక ఉపాధ్యాయులకు జీపీఎస్ సౌకర్యం కల్పించాలని కోరుతూ గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు సుబ్బరాయుడు, చంద్రశేఖర్, లాజరస్, సాంబశివుడు, రామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

దాడి కేసు నమోదు

గడివేముల: గడివేముల మండలం గని గ్రామానికి చెందిన బంగి రాముడుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు. పొలం పంపకాల విషయంలో తేడాలు రావడంతో అదే గ్రామానికి చెందిన రామసుబ్బడుపై బంగి రాముడు దాడి చేశాడని తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

నంద్యాల పెద్దమార్కెట్‌లో కూరగాయల ధరలు

బంగాళాదుంప	- 20
క్యాబేజీ	- 30
క్యారెట్	- 50
పచ్చిమిర్చి	- 60
బీన్స్	- 60
కాకరకాయలు	- 40
బెండకాయలు	- 20
బీట్రూట్	- 50
వంకాయలు	- 20
టమోటాలు	- 40
దొండకాయలు	- 20
మట్టికాయలు	- 20
చిక్కుడుకాయలు	- 30
బీరకాయలు	- 30
ముల్లంగి	- 50
ఉల్లిగడ్డలు	- 15

నంద్యాలలో సినిమాలు..

ప్రతాప్:	శమంతకమణి
మినీ ప్రతాప్:	ఫిదా
సంగీత్:	గౌతమ్‌నంద
రామనాథ్:	గౌతమ్‌నంద
అభిరామ్:	వాసుకి
నిధి:	మాయామహల్
ఖలీల్:	ఫిదా
రాజ్:	దండుపాళ్యం-2

'పవన్ కళ్యాణ్ అడుగు జాడల్లో..'

నంద్యాల టౌన్: జనసేన నేత పవన్ కళ్యాణ్ అడుగు జాడల్లో అభిమానులు నడుస్తున్నారని జనసేన సేవాదళ్ సభ్యుడు దాసరి రవి అన్నారు. స్థానిక సెయింట్ లూక్స్ అంధుల పాఠశాలకు జనసేన సేవాదళ్ సభ్యులు వాటర్ ట్యాంక్‌తో పాటు విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాసరి రవి మాట్లాడుతూ జనసేన నాయకుడు పవన్‌కళ్యాణ్ ఏ పార్టీకి మద్దతు ప్రకటించినా సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమానులు సుధాకర్, మధు, జబర్, సాయి, చాంద్ పాల్గొన్నారు.


పాఠశాలకు వాటర్ ట్యాంక్ ఇస్తున్న జనసేన సేవాదళ్ సభ్యులు


అవాస్తవ ప్రచారాలు మానుకోవాలి: చమన్

నంద్యాల: వాస్తవాలతో ప్రజల మనసులు గెలవాలే తప్ప.. అవాస్తవ ప్రచారాలు చేస్తే పుట్టగతులుండవని, ఈ విషయాన్ని వైసీపీ నాయకులు, ఆ పార్టీ పత్రిక, ఛానల్ తెలుసుకోవాలని అనంతపురం జిల్లా పరిషత్ చైర్మన్ చమన్ అన్నారు. బుధవారం మూలసాగరంలో వార్డు ప్రచార కార్యక్రమం జరిగింది. చమన్‌తో పాటు పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగుర్‌మీరా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చమన్ మాట్లాడుతూ కానాల గ్రామంలో 500 మందికిపైగా దూదేకుల కులస్థులు తనకు, మంత్రులకు అఖండ స్వాగతం పలికితే దీన్ని ఓర్వలేక వైసీపీ పత్రిక అవాస్తవాలను ప్రచురించిందని విమర్శించారు. నాగూర్‌మీరా, కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దూదేకుల సంఘం నాయకులు బాబులాల్, సాయిబాబా, యాల్లూరు ఉసేన్, నూర్‌బాషా, మిద్దె ఉసేని, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చమన్

'15న అనుపూరులో రాష్ట్రస్థాయి భజన పోటీలు'

పాణ్యం: మండలంలోని అనుపూరులో ఈ నెల 15వ తేదీన రాష్ట్రస్థాయి భజన పోటీలు నిర్వహిస్తున్నట్లు శ్రీనాగేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు కంపమళ్ల నాగపుల్లయ్య శర్మ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఆలయాన్ని రూ.30 లక్షలతో జీర్ణోద్ధరణ కార్యక్రమం చేపట్టామన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు ఆలయ ప్రాంగణంలో జీవధ్వజ, శిఖరకలశ, కోదండ రామ, వాల్మీకి, రాధాకృష్ణ, విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి భజన పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. విజేతలకు రూ.15 వేలు, రూ.12 వేలు, రూ.10 వేలు, రూ.8 వేలు, రూ.6 వేలు, రూ.5 వేలు, రూ.4 వేలు, రూ.3 వేలు, రూ.2 వేలు, రూ.1116 నగదు బహుమతులుగా అందజేస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు, ఆలయ కమిటీల సహకారంతో ప్రతిష్ఠ కార్యక్రమం జరుగుతుందన్నారు.


నాగపుల్లయ్యశర్మ

ఉపాధి పనులు పూర్తి చేయండి: ఎంపీడీవో

గడివేముల: జాతీయ ఉపాధి హామీ పథకంలో నిర్దేశించుకున్న పనులను త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో శ్రీనివాసులు సీనియర్ మేటీలను ఆదేశించారు. బుధవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ మేటీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైస్కూళ్లల్లో క్రీడా మైదానంలోని కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ కోర్టులను త్వరగా నిర్మించాలన్నారు. పంట గుంటలు, చెత్త నుంచి ఆదాయ సేకరణ కేంద్రాలను త్వరగా ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో హరికృష్ణ, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

గడివేముల: గడివేముల మండలంలోని గడిగరేవుల ప్రాథమిక పాఠశాలలో బుధవారం శాంతిరామ్ మెడికల్ కాలేజి, జనరల్ హాస్పిటల్ వైద్య సిబ్బంది విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ముక్కు, గొంతు, చెవులకు వచ్చే వ్యాధుల గురించి డాక్టర్ రవిబాబు, మహేశ్వర్‌రెడ్డి విద్యార్థులకు వివరించారు. 55 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి 15 మందిని శాంతిరామ్ జనరల్ హాస్పిటల్‌కు రెఫర్ చేశారు. చెవుడు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గడిగరేవుల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయప్రకాష్, వైద్యులు సరసయ్య, కిషోర్‌బాబు, వీవీ రమణ పాల్గొన్నారు.

'భూ సమస్యలను త్వరగా పరిష్కరించండి'


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ నాగకళ్యాణి

గడివేముల: మీ ఇంటికి-మీభూమి కార్యక్రమంలో వచ్చిన భూ సమస్యలను త్వరగా పరిష్కరించాలని గడివేముల తహసీల్దార్ నాగకళ్యాణి వీఆర్వోలను ఆదేశించారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో భూ కొలతల కోసం వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వెంకటరమణ, వీఆర్వోలు పాల్గొన్నారు.

బ్రహ్మానందరెడ్డి నామినేషన్‌కు తరలిన జనం

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ తరపున పోటీ చేస్తున్న భూమా బ్రహ్మానందరెడ్డి నామినేషన్‌కు బుధవారం మండలం నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. మండల కన్వీనర్ ఏరాసు చంద్రశేఖర్‌రెడ్డి, టీడీపీ నాయకులు శీలం భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, తులసీశ్వర్‌రెడ్డి, విశ్వేశ్వర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలం నుంచి భారీ సంఖ్యలో వాహనాలు బయలు దేరాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దివంగత ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి నంద్యాల అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిదన్నారు. భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు నల్లేరుపై నడకేనన్నారు. ప్రజలు అభివృద్ధికి ఓటు వేస్తారని పేర్కొన్నారు.

ముప్పుగా మారుతున్న ముళ్లపొదలు

పట్టించుకోని ఆర్‌అండ్‌బీ అధికారులు ● పెరిగిపోతున్న ప్రమాదాలు



పెద్దదేవళాపురం వద్ద రోడ్డుపైకి వచ్చిన కంపచెట్లు, పరమటూరు సమీపాన మలుపులో ప్రమాదకరంగా కంపచెట్లు

బండిఆత్మకూరు: నంద్యాల-ఆత్మకూరు ప్రధాన రహదారి పక్కన ముళ్ల పొదలు వాహనదారుల పాలిట ముప్పుగా మారాయి. బండిఆత్మకూరు మండలంలోని ఏ.కోడూరు గ్రామం వద్ద నుంచి పెద్దదేవళాపురం వరకు పదిహేను మలుపులు ఉన్నాయి. మలుపుల వద్ద ముళ్ల చెట్లు పెరిగి రోడ్డపైకి వస్తున్నాయి. శ్రీశైలం, మహానంది ప్రముఖ శైవ క్షేత్రాలకు ఈ దారే ప్రధాన రహదారి. ప్రతి రోజూ వందలాది జీపులు, మోటార్ బైక్‌లు, ప్రైవేటు, ఆర్‌టీసీ బస్సులు, లారీలు వచ్చిపోతుంటాయి. మలుపుల వద్ద రోడ్డపైకి వచ్చిన కంపచెట్ల కారణంగా ఎదురుగా వస్తున్న వాహనాలు ఆటు, ఇటు వైపుల వాహనదారులకు కనిపించవు. కాస్త వేగంగా వచ్చే వాహనదారులు ప్రమాదాల బారీన పడుతున్నారు. నెల రోజుల క్రితం సంతజూటూరు సమీపాన మలుపులో వెంగళరెడ్డిపేట గ్రామానికి చెందిన ఉసేన్‌బాషా అనే వ్యక్తి బైక్ బోల్తాపడి మృత్యువాత పడ్డ విషయం విదితమే. రోడ్డుకు ఇరువైపులా ఆర్‌అండ్‌బీ స్థలం ఉన్నా రైతులు పూర్తిగా రోడ్డు వరకు భూమిని సాగు చేస్తున్నా ఆర్‌అండ్‌బీ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవటం లేదని, దీంతో రోడ్డుకు సైడ్ బరమ్ లేదని, ఉన్న కొద్ది స్థలంలో ముళ్ల కంపలు పెరిగి రోడ్డుపైకి వచ్చి ముప్పుగా మారిపోతున్నాయి.

కంపచెట్లు తొలగించాలి: బారెడ్డి శ్రీనివాసరెడ్డి, భోజనం



రోడ్డపైకి పెరిగి వస్తున్న కంప చెట్లను రోడ్డు, భవనాల శాఖ అధికారులు తొలగించాలి. ప్రతి నిత్యం నంద్యాల-ఆత్మకూరు రోడ్డులో వందలాది వాహనాలు వచ్చి పోతూ ఉంటాయి. తరచూ ఏదో ఒక ప్రమాదం జరుగుతున్నా కంపచెట్లు తొలగించడం లేదు. మలుపుల వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయటం లేదు. అధికారులు వెంటనే స్పందించి, ప్రమాదాలు జరగకుండా చూడాలి.

'ప్రపంచ ఆదివాసీ దినోత్సవ మహాసభకు తరలిరండి'

నంద్యాల (కర్నూలు): నంద్యాలలో ఆగస్టు 9వ తేదీన జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి గిరిజనులు తరలి రావాలని గిరిజన విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షుడు రవీంద్ర నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ నాగరాజునాయుడు ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కరపత్రాలను విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు అభివృద్ధి, ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్‌నాయక్, నాగేంద్రనాయక్, రాజునాయక్, శ్రీను నాయక్, పాల్గొన్నారు.


మహాసభ కరపత్రాలను విడుదల చేస్తున్న జీవీఎస్ నాయకులు

'అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి'

నంద్యాల టౌన్: అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యదర్శి హన్నయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ సెంటర్లలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెడుతున్నామని చెప్పి సెంటర్లను కుదించి వేసిందన్నారు. అంగన్‌వాడీల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీలుగా మార్చాలని ప్రకటించి చర్యలు తీసుకోలేదన్నారు. జీవో 3211ను ఉపసంహరించు చుకోవాలని కోరారు. ప్రభుత్వం ప్రైవేటు స్కూల్స్‌కు సంబంధించిన అనుమతులను రద్దు చేయాలన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గౌస్, కొండమ్మ, అనురాధ, జమృత్‌బేగం, ఉమ, సారమ్మ పాల్గొన్నారు.


వినతిపత్రం అందిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

బెల్టు షాపు నిర్వహిస్తే నాన్‌బెయిలబుల్ కేసు

రామాంజనేయరెడ్డి, ఎస్‌ఐ, గడివేముల



గడివేముల: గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని గడివేముల ఎస్‌ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో బెల్ట్‌షాప్‌లు లేకుండా చేశామని తెలిపారు.

ప్రశ్న: నాటుసారా నిర్మూలనకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు.

జవాబు: నాటుసారా ఉన్న ప్రాంతాల్లో ప్రతి నెల నవోదయ కమిటీ ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. నాటుసారా తాగడం వల్ల వచ్చే అనర్థాలను ప్రజలకు వివరిస్తున్నాం. నాటుసారా తయారీదారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం.

ప్ర: ఫ్యాక్షన్ గ్రామాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.

జ: ఫ్యాక్షన్ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నాం. ఫ్యాక్షన్ వల్ల వచ్చే నష్టాల గురించి ప్రజలకు వివరిస్తున్నాం. ఫ్యాక్షన్‌ను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం.

ప్ర: మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఎలాంటి చర్యలు తీసుకున్నారు.

జ: గడివేముల, పెసరవాయి, బిలకలగూడూరు గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. త్వరలో దుర్వేశి, మంచాలకట్ట, కరిమద్దెల గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రజలతో మమేకమై ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం.

సమాచారం

బండిఆత్మకూరు మండల అధికారుల ఫోన్ నంబర్లు

గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్	7093931284
పంచాయతీ రాజ్ ఇంజనీర్	8886111487
ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్	9642641846
మండల వ్యవసాయాధికారి	8886613103
ఎస్‌ఐ	9440795532 , 08514- 232433
వెలుగు ఏపీఎం	9177101437
బీసీ వసతి గృహ అధికారి	9908747425
తహసీల్దార్	8333988977
ఏఈ ట్రాన్స్‌కో	9440813402
పశువైద్యాధికారి	8790997527
ఈవోపీఆర్డీ	9866288704
ఏపీవో	7702074787
అటవీ రేంజ్ ఆఫీసర్	7093008664
కస్తూర్బా స్కూల్ స్పెషల్ ఆఫీసర్	9493548637
మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్	9966467780
మండల అభివృద్ధి అధికారి	9704234590
ఓంకారం క్షేత్ర ఈవో	9440323285
వైద్యాధికారి (నారాయణపురం)	9493353539
వైద్యాధికారి (బండిఆత్మకూరు)	7702299949
సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం	08514- 252840

చట్టాలపై అవగాహన ఉండాలి

జువైనల్ హోంను తనిఖీ చేసిన న్యాయమూర్తి సోమశేఖర్

కర్నూలు (కల్చరల్): చట్టాలపై అవగాహన ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎంఏ సోమశేఖర్ తెలిపారు. నగరంలోని జువైనల్ హోంను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హోంలో ఉన్న బాలలతో మాట్లాడారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందిస్తున్న న్యాయ సహాయం గురించి వారికి వివరించారు. ప్రభుత్వం కల్పించే సదుపాయలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎంఏ తిరుపతయ్య,కె. రాంపుల్లయ్య పాల్గొన్నారు.

నంద్యాలలోనే తిష్ఠ..!

- వ్యూహ ప్రతివ్యూహాలతో నాయకగణం బిజీ బిజీ
- బహుబలి యుద్ధవ్యూహాలను తలపిస్తున్న ఎత్తులు
- వార్డుకో ఎమ్మెల్యే స్థాయి నాయకుడు ఇన్‌చార్జి
- రాష్ట్ర నాయకులు మకాం వేయడంతో కిటకిటలాడుతున్న లాడ్జీలు
- కొత్తవారొస్తే బస చేయడకానికి కష్టమే
- నంద్యాల వీధుల్లో ఏ వీధిలో చూసినా కొత్త నేతల సందడే.. సందడి



ఆంధ్రజ్యోతి - కర్నూలు: మాహిష్మతి రాజ్యంపై కాళకేయుల దండయాత్రను ఎదుర్కోడానికి రాజమాత శివగామి యుద్ధవ్యూహాలు పన్ని దిశా నిర్దేశం చేసినట్లు నంద్యాల ఉపఎన్నికల్లో పార్టీల ఎత్తులు కనిపిస్తున్నాయి. బాహుబలి సినిమా యుద్ధ తంత్రాన్ని తలపించేలా నంద్యాల ఉప పోరు నడుస్తోంది.ఎన్నికల సమరంలో తలపండిన ముఖ్య నాయకులను ఆయా పార్టీలు రంగంలోకి దింపాయి. ఓటర్లను ఆకట్టుంటూ ప్రత్యర్థులపై విమర్శనాస్త్రాలు ఎక్కుపెడుతూ.. వ్యూహ ప్రతివ్యూహాలతో ప్రచారం చేస్తున్నారు. బరిలో ప్రధానంగా ఉన్న టీడీపీ, వైసీపీ రాష్ట్ర నేతలందరూ నంద్యాలలో తిష్ట వేయడంతో లాడ్జీలు కిటకిటలాడుతున్నాయి. కొత్త వారు వస్తే బస చేయడానికి జాగా దొరకడం కష్టంగా మారింది. గత సాధారణ ఎన్నికల తర్వాత ఎమ్మెల్సీ ఎన్నికలు మినహా ప్రజల తీర్పు ఇచ్చే ఎన్నిక నంద్యాలలోనే జరుగుతోంది. రాష్ట్రంలో అధికార టీడీపీ వైపే ప్రజల మొగ్గు ఉన్నదని వివిధ సర్వేలు వెల్లడించాయి. దీనికి లిట్మస్ టెస్టుగా నంద్యాల ఉప ఎన్నికను పరిశీలకులు భావిస్తున్నారు. అందువల్ల రాజకీయ పార్టీలు నంద్యాల ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. గెలుపే ధ్యేయంగా వ్యూహ ప్రతివ్యూహాలు పన్నుతున్నాయి.

తలపండిన నేతలు తిష్ఠ వేశారు

నంద్యాల ఉప పోరులో అధికార పార్టీ అభ్యర్థిగా భూమా బ్రహ్మానందరెడ్డి, ప్రతిపక్ష వైసీపీ అభ్యర్థిగా శిల్పామోహన్‌రెడ్డి బరిలో ఉన్నారు. కాంగ్రెస్ అబ్దుల్ ఖాదర్, ఆర్‌పీఎస్ భవనాశి పుల్లయ్యను తమ అభ్యర్థులుగా పోటీకి నిలబెట్టాయి. ప్రధానంగా అధికార, ప్రధాన ప్రతిపక్షం టీడీపీ, వైసీపీల మధ్య పోరు సాగుతోంది. ఈ పార్టీలు తమ అభ్యర్థులను గెలిపించుకొని ప్రజల్లో తమకే పట్టు ఉందని చాటి.. రాబోయే ఎన్నికల్లో ఇదే ఉత్సాహంతో వెళ్లేందుకు సై అంటున్నాయి. రాజకీయ వ్యూహాలను రచించి అమలు చేసేందుకు ఈ రెండు పార్టీలు రాష్ట్రంలో ఎన్నికల అనుభవం ఉన్న తలపండిన నాయకులను రంగంలోకి దింపాయి. దీంతో ఏ వీధిలో చూసినా రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన నేతలే కనిపిస్తున్నారు. ప్రధానంగా కడప, అనంతపురం జిల్లాల నుంచి వచ్చిన నాయకుల హడావిడి కనిపిస్తోంది.

ఎత్తులు వేయడం.. అమలు చేయడం

టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు కోసం డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి, రాష్ట్ర మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కాల్వ శ్రీనివాసులు, అమర్‌నాథ్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, అఖిలప్రియ, నారాయణ, జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లులతో పాటు జిల్లాలోని పలువురు నాయకులు ఇక్కడే తిష్ఠ వేశారు. వారంలో ఒకటి, రెండు రోజులు మినహా మిగిలిన రోజులన్నీ ఇక్కడే గడుపుతున్నారు. పార్టీ కార్యాలయం, సూరజ్ గ్రాండ్ హోటల్ కేంద్రంగా ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా ప్రజలను ఆకట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.ప్రతిపక్ష నేతలు కూడా రాష్ట్ర నాయకులను నంద్యాలకు రప్పించింది. వైసీపీ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి బొత్సా సత్యనారాయణ, అధికార ప్రతినిధి అంబటి రాంబాబు, అనంతపురం మాజీ ఎంపీ అనంత వెంకటరామిరెడ్డి, కడప జిల్లా కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, కడప, రాజంపేట ఎంపీలు అవినాష్‌రెడ్డి, మిథున్‌రెడ్డి, పీఏసీ చైర్మన్ బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, ఉరువకొండ ఎమ్మెల్యే విశ్వేశ్వరయ్య, జిల్లా అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి నంద్యాలలోనే తిష్ఠ వేశారు. ప్రతి వార్డుకు ఒక నాయకుడిని నియమించి ప్రచారం చేస్తున్నారు.

లాడ్జీలన్నీ కిటకిట

నంద్యాల పట్టణంలో దాదాపు చిన్న, పెద్ద లాడ్జీలు 15 దాకా ఉన్నాయి. అందులో కొన్ని ఏసీ లాడ్జీలు. టీడీపీ, వైసీపీ రాష్ట్ర నాయకులు, ప్రజాప్రతినిధులు నంద్యాలలో తిష్ట వేయడంతో లాడ్జీలన్నీ కిటకిటలాడుతున్నాయి. కొత్త వ్యక్తులు వస్తే బస చేయడానికి గదులు దొరకడం కష్టంగా మారింది.

ముగిసిన టీచర్ల బదిలీలు

- ఆది నుంచీ నిరసనలు, ఆందోళనలు
- జిల్లాల్లో 4,954 మంది బదిలీలు
- పదే పదే జీవోల సవరణలు
- ఉత్తర్వుల కోసం ఎదురు చూపు

కర్నూలు(ఎడ్యుకేషన్): ఉపాధ్యాయుల బదిలీల కౌన్సిలింగ్ నిరసనలు, ఆందోళనల మధ్య బుధవారం ముగిసింది. 13 రోజులు జరిగిన బదిలీ కౌన్సిలింగ్‌లో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్పౌజ్ కేటగిరీ ఉపాధ్యాయులు కోరుకున్న స్థానాలు దక్కించుకోగా నాన్ స్పౌజ్ ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోయారు. తమకు కూడా న్యాయం చేయాలని నాన్ స్పౌజ్ ఉపాధ్యాయులు ఆందోళనకు దిగారు. తమ భర్తలు, భార్యలు కూడా ప్రైవేటు ఉద్యోగాలు చేస్తున్నారని మారుమూల గ్రామాలకు బదిలీ కావడంతో ఉద్యోగాలను వదిలేసి వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీనియార్టీ జాబితా ఆలస్యంగా ఆన్‌లైన్‌లో డిస్‌ప్లే చేయడంతో ఉపాధ్యాయులు ఇబ్బంది పడ్డారు. వెబ్ కౌన్సిలింగ్‌లో కూడాసాంకేతిక సమస్యల వల్ల కొన్ని స్థానాలె కనిపించక పోవడంతో ఉపా ధ్యాయ సంఘాల నాయకులకు, అధికారుల మధ్య వాగ్వాదం జరిగింది. పలుమార్లు కౌన్సిలింగ్‌ను నిలిపివేశారు. దీంతో ఉపాధ్యాయులు మరుసటి రోజు కూడా హాజరు కావాల్సి వచ్చింది. తరచూ ఉపాధ్యాయ సంఘాల జోక్యంతో చివరికి కౌన్సిలింగ్ హాల్‌లోకి విద్యాశాఖ అధికారులు అనుమతించలేదు. పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సంధ్యారాణి దృష్టికి తరచూ ఫిర్యాదులు వెళ్తుండటంపై జిల్లా విద్యాశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కర్నూలులో బదిలీ కౌన్సిలింగ్ సాఫీగా జరిగేలా చూడాలని కడప ఆర్జేడీ ప్రతాప్‌రెడ్డిని ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు నాలుగైదు రోజులు ఆర్జేడీ కర్నూలులోనే ఉండి పర్యవేక్షించడంతో బదిలీ వెబ్ కౌన్సిలింగ్ గాడిలో పడిందనే చెప్పాలి. రెండు కౌన్సిలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఉపాధ్యాయులు కూర్చోవడానికి ఫర్నీచర్, లైటింగ్, తాగునీరు సైతం సమకూర్చడంతో ఉపాధ్యాయులు కుదుటపడ్డారు.నాలుగో కేటగిరీ కింద విద్యాశాఖ అధికారులు అనుకూలమైన వారికి ఎక్కువగా, మరికొందరికి తక్కువగా పాయింట్లు ఇచ్చినట్లు తెలుస్తోంది. కొన్ని మండలాల్లో ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయు లకు కేటగిరీ-4 కింద పాయింట్లు వేసి, ఎలిమెంటరీ స్కూళ్లలో పనిచేసే ఉపాధ్యాయులకు పాయింట్లు కేటాయించ లేదనే ఫిర్యాదులు జిల్లావిద్యాశాఖ అధికారులకు తలనొప్పిగా మారాయి. అయితే కడప ఆర్జేడీ ప్రతాప్‌రెడ్డి ముందుగా వచ్చిన ఫిర్యాదులన్నింటినీ కమిషనర్ స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంతో పరిస్థితి కొంత కుదట పడిందనే చెప్పాలి. అయితే జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలోజూనియర్ అసిస్టెంట్ నుంచి సూపరింటెండెంట్ల వరకు నిరంతరం శ్రమించడంతోనే ఉపాధ్యాయ బదిలీ ప్రక్రియ పూర్తి అయిందనే చెప్పాలి. ఉద్యోగులు, అధికారులు రాత్రిపగుళ్లు కౌన్సిలింగ్ కేంద్రంలోనే ఉండి బదిలీ ప్రక్రియను పూర్తిచేశారనే చెప్పాలి. ఈసారి ఉపాధ్యాయ బదిలీల్లో ఉపాధ్యాయ సంఘాల పాత్ర పెద్దగా కనిపించలేదు. కౌన్సిలింగ్ హాల్‌లోకి అనుమతించక పోవడంతో నాయలకులు బయటనే ఉండాల్సి వచ్చింది. కొన్ని సంఘాల నాయకులు ఒకటి రెండు రోజులు మాత్రమే కనిపించారు. బదిలీ ప్రక్రియ పారదర్శకంగా ఓపెన్‌గా ఉండటంతో సంఘాల నాయకుల చుట్టూ తిరిగే శ్రమ తగ్గింది. భవిష్యత్తులో జిల్లాలో ఏర్పడే ఖాళీల్లో మిగులు ఉపాధ్యాయులను నియమిస్తున్నట్లు కడప ఆర్జేడీ ప్రతాప్‌రెడ్డి తెలిపారు.అయితే మిగులు ఉపాధ్యాయుల జీతాల చెల్లింపులో ఎలాంటి అపోహలు ఉండవని తెలిపారు. నంద్యాల ఉప ఎన్నిక నేపథ్యంలో కోడ్ ఉన్నందు వల్ల రిలీవింగ్, జాయినింగ్ ఉత్తర్వులు ఇవ్వలేదు. మిగతా జిల్లాల్లో కొత్త పాఠశాలలో బదిలీ అయిన ఉపాధ్యాయులు చేరేందుకు ఉత్తర్వు లు జారీ అయ్యాయి.

> **కలెక్టర్ అనుమతి కోరాం**
>
> బదిలీ పొందిన ఉపాధ్యాయులకు జాయినింగ్ ఆర్డర్స్ ఇవ్వాలా, లేదా అనే విషయంపై కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపాం. ఇప్పటి వరకు కలెక్టర్ నుంచి అనుమతి రాలేదు. వచ్చిన తర్వాత కొత్త పాఠశాలలో చేరేందుకు ఉత్తర్వులు ఇస్తాం.
>
> \- తాహెరాసుల్తానా, డీఈవో

జిల్లాలో 4,954 మంది టీచర్ల బదిలీలు

జిల్లాలో మొత్తం ఉపాధ్యాయులు బదిలీల కోసం 8,427 మంది దరఖాస్తు చేసుకోగా ఇందులో 4,954 మంది బదిలీఅయ్యారు. ప్రాథమిక స్కూల్ ప్రధానోపాధ్యాయులు 169 మందికి గాను 65 మంది, గ్రేడ్-II ప్రధానోపాధ్యాయులు 118 మందికి గాను 69 మంది బదిలీ అయ్యారు. అలాగే స్కూల్ అసిస్టెంట్లు మొత్తం 4,354కు గాను 2,960 మంది బదిలీ అయ్యారు. అలాగే ఎస్జీటీలు మొత్తం 3,706 మంది దరఖాస్తు చేసుకున్నారు. 1,850 మంది బదిలీ ఆప్షన్లు ఇచ్చుకున్న వారిలో ఉన్నారు.

శిల్పాకు ఓటేస్తే 13 ఏళ్లు వెనక్కి

● ఆయనకు కౌంట్ డౌన్ ప్రారంభం
● నిప్పులు చెరిగిన మంత్రి అఖిలప్రియ



మాట్లాడుతున్న మంత్రి భూమా అఖిలప్రియ

నంద్యాల: 'గూండాయిజం, రౌడీయిజం చేసింది వారే.. ప్రజలకు అందుబాటులో ఉండే భూమా నాగిరెడ్డిని, ఆయన అనుచరులను జైలుకు పంపించింది వారే.. ఎస్సీలు, ముస్లింలపైన అక్రమ కేసులు పెట్టించింది వారే.. అలాంటివారు రాజకీయాల్లోకి కొత్తగా వచ్చిన మమ్మల్ని ఫ్యాక్షనిస్టులని అంటారా? ఇది వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం..' అని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ నిప్పులు చెరిగారు. బుధవారం నంద్యాలలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి నామినేషన్ సందర్భంగా టెక్కె మార్కెట్ యార్డు వద్ద వేలాది మందిని ఉద్దేశించి మంత్రి అఖిలప్రియ ప్రసంగించారు. అమ్మా, నాన్న చనిపోయాక భూమా కుటుంబంలో నుంచి ఇక ఎవరూ రారు.. లేరని ప్రత్యర్థులు అనుకున్నారని, అయితే భూమా కుటుంబమంటే ప్రజలేననడానికి నామినేషన్‌కు వచ్చిన ఈ జన సందోహమే నిదర్శనమని ఆమె ఉద్వేగభరితంగా అన్నారు. అమ్మనాన్న చనిపోయాక తాము ఎన్ని కష్టాలు పడుతున్నదీ, ఎంత మంది కక్షగట్టి ఎలా వేధిస్తున్నదీ ప్రజలందరూ చూస్తున్నారని ఆమె అన్నారు. భూమా నాగిరెడ్డి చనిపోతే సంప్రదాయం ప్రకారం ఆ స్థానంలో వైసీపీ పోటీ చేయకూడదని, అయితే ఎమ్మెల్యే పదవి కోసమే శిల్పా పోటీకిదిగారని విమర్శించారు. భూమానాగిరెడ్డిపై అక్రమంగా కేసులు పెట్టి, ప్రజలకు దూరం చేయాలని జైలుకు పంపించారని ఆరోపించారు. మొదటి నుంచి గూండాయిజం చేస్తున్న వారే కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన తమను ఫ్యాక్షనిస్టులని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నంద్యాల ఉప ఎన్నికలు వైసీపీకి, టీడీపీకి మధ్య కాదని, నీతికి- అవినీతికి, మంచికి- చెడుకు మధ్య పోటీ అని అన్నారు. టీడీపీకి ఓటు వేస్తే ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి కంటే ఇంకా భారీగా అభివృద్ధి జరుగుతుందన్నారు. శిల్పా మోహన్‌రెడ్డికి ఓటు వేస్తే ఈ ప్రాంతం 13 ఏళ్ళ వెనక్కి వెళ్ళడం ఖాయమని అన్నారు. శిల్పామోహన్‌రెడ్డికి కౌంట్‌డౌన్ ప్రారంభమైందని, టీడీపీ అభ్యర్థి నామినేషన్ వేసిన ఈ రోజు నుంచి శిల్పా ఇక ఎన్నిసార్లు ఆసుపత్రికి వెళ్ళాల్సి వస్తుందోనని ఎద్దేవా చేశారు. ఓటు కోసం వచ్చే వైసీపీ అభ్యర్థిని మా కోసం ఏం అభివృద్ధి చేశావని చొక్కాపట్టుకొని అడగాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు. .

ప్రజల పక్షాన ఉంటా: అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి

భూమా వీర శేఖర్‌రెడ్డి కుమారుడిగా పుట్టినా.. బాబాయి నాగిరెడ్డి వద్ద పెరిగానని, ధైర్యంగా ఉండటం, ప్రజలకు అండగా ఉండటం ఆయన వద్ద నేర్చుకున్నానని టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. భూమా నాగిరెడ్డి మరణించలేదని, ప్రజల గుండెల్ల శాశ్వతంగా ఉంటారని అనడానికి నామినేషన్‌కు వచ్చిన అభిమానులే నిదర్శనమని అన్నారు. బాబాయ్, పిన్నిల ఆశయాలను నెరవేర్చేందుకు కుటుంబానికి పెద్దదిక్కుగా, చెల్లెళ్లకు అండగా నిలబడతానని అన్నారు. తాను ఎవరికీ భయపడనని, భూమా నాగిరెడ్డి ఆశ యాలను నెరవేర్చడమేత తన కర్తవ్యం అని అన్నారు.

బాధ్యత ప్రజలదే: టీజీ వెంకటేష్, రాజ్యసభ సభ్యుడు

నంద్యాల ఉప ఎన్నికల్లో భూమా కుటుంబాన్ని గెలిపించాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాలన ఎలా ఉందో నంద్యాలలో భూమా బ్రహ్మానందరెడ్డి కూడా అలాంటి పాలనే అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు ఎస్వీ మోహన్‌రెడ్డి, బోండా ఉమామహేశ్వరరావు, రామకృష్ణారెడ్డి, ఏపీఆర్ఐసీ మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్సీ ఎన్ఎండీ ఫరూక్, నంది గ్రూప్ సంస్థల ఎండీ సజ్జల శ్రీధర్‌రెడ్డి, భూమా నాగమౌనిక, భూమా జగత్‌విఖ్యాతరెడ్డి, జిల్లా టీడీపీ అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఏపీఐడీసీ చైర్మన్ కేఈ ప్రభాకర్, పార్టీ పరిశీలకుడు గోవర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్సీ దొరబాబు పాల్గొన్నారు.

ఐదో రోజు ఐదు నామినేషన్లు

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికకు 5వ రోజు ఐదు నామినేషన్లు దాఖలయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్ తెలిపారు. టీడీపీ తరపున అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమా బ్రహ్మానందరెడ్డి నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. టీడీపీ తరపుననే డాక్టర్ ఎస్ఎండీ నౌమాన్, భూమా మౌనికరెడ్డి, అన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ తరపున షేక్ మహబూబ్‌బాషా, ఎంఐఎం పార్టీ తరపున పీవీ నారాయణరెడ్డిలు నామినేషన్లు వేసినట్లు ఆర్వో ప్రసన్న వెంకటేష్ తెలిపారు.

నంద్యాలకు నేడు జగన్ రాక

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికలో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శిల్పా మోహన్‌రెడ్డి తరుపున ప్రచారం నిర్వహించేందుకు వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం నంద్యాలకు వస్తున్నారు. స్థానిక ఎస్పీజీ హైస్కూల్ గ్రౌండ్‌లో బహిరంగ సభ నిర్వహణకు వైసీపీ నాయకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. జగన్ పర్యటనకు ముందు రోజే వైసీపీ అభ్యర్థి శిల్పామోహన్‌రెడ్డి తమ్ముడు శిల్పా చక్రపాణిరెడ్డి టీడీపీకి రాజీమానా చేసి వైసీపీలో చేరుతున్నట్లు ప్రకటించడంతో ప్రాధాన్యం సంతరించుకుంది.బహిరంగ సభకు భారీగా జన సమీకరణ చేసి సత్తా చాటాలనిస్థానిక వైసీపీ నాయకులు భావిస్తున్నారు.



టీడీపీ స్థానిక సంస్థల నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన శిల్పా చక్రపాణిరెడ్డి పార్టీలో తనకు ప్రాధాన్యత ఇవ్వడం లేదంటూ పార్టీకి రాజీనామా చేశారు. రెండు రోజులుగా శ్రీశైలం నియోజకవర్గంలోని తన అనుచరులతో మంతనాలు సాగించారు. కార్యకర్తల అభిష్టం మేరకే నడుచుకుంటానని చెబుతూ వచ్చిన శిల్పా చక్రపాణిరెడ్డి ఎట్టకేలకు టీడీపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించి లేఖను టీడీపీ కేంద్ర కార్యాలయానికి ఫ్యాక్స్ ద్వారా పంపారు.

నేడు వైసీపీలోకి శిల్పా చక్రపాణిరెడ్డి
జగన్ సమక్షంలో చేరిక

ఉప ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన సోదరుడు శిల్పా మోహన్ రెడ్డి తరుపున ప్రచారం నిర్వహించేందుకు వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం నంద్యాలకు వస్తున్నారు. స్థానిక ఎస్పీజీ హైస్కూల్ గ్రౌండ్‌లో బహిరంగ సభ నిర్వహణకు వైసీపీ నాయకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో నంద్యాలలో జరిగే బహిరంగ సభలోనే శిల్పా చక్రపాణిరెడ్డి వైసీపీకిలో చేరుతున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. తనతో పాటు శ్రీశైలం నియోజకవర్గానికి చెందిన తన ముఖ్య అనుచరులు, నంద్యాలకు చెందిన మరికొంత మంది నేతలను సైతం పార్టీలో జగన్ సమక్షంలో చేరుతున్నట్లు సమాచారం. శిల్పా మోహన్‌రెడ్డి తరుపున ఎన్నికల ప్రచార బహిరంగ సభ, ఇదే సభలో చక్రపాణిరెడ్డి, అనుచరుల చేరికను అట్టహాసంగా నిర్వహించేందుకు వైసీపీ నాయకులు భారీ ఏర్పాట్లు చేశారు. మరో పక్క బహిరంగ సభకు భారీగా జన సమీకరణ చేసి సత్తాచాటాలని స్థానిక వైసీపీ నాయకులు భావిస్తున్నారు.

'నా సోదరుడు నాతో పని చేస్తారు'



సమావేశంలో మాట్లాడుతున్న శిల్పా మోహన్‌రెడ్డి

నంద్యాల టౌన్: తన సోదరుడు ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి తనతో కలిసి పని చేస్తారని వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో బుధవారం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. నంద్యాలలో ఓటర్లను ఎంత ప్రలోభ పెట్టినా గెలుపు వైసీపీదేనని అన్నారు. పట్టణంలో మైనార్టీలకు ఎంతో సేవ చేశానని తెలిపారు. నంద్యాల అభివృద్ధి కోసం గతంలో సీఎంకు వినతిపత్రం అందించినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు నంద్యాలపై దొంగ ప్రేమ చూపుతున్నారన్నారు. సోదరుడు శిల్పా చక్రపాణిరెడ్డి వైసీపీ విజయం కోసం కృషి చేస్తారని స్పష్టం చేశారు. శిల్పా సోదరులు ఎక్కడ ఉంటే అక్కడ విజయం వరిస్తుందన్నారు. టీడీపీలో తనకు సరైన గుర్తింపు లేదన్నారు. తనను పార్టీ మారకుండా ఎన్నో ప్రలోభాలకు గురి చేశారని తెలిపారు. టీడీపీ ప్రలోభాల గురించి గురువారం జరిగే బహిరంగ సభలో ప్రకటిస్తానన్నారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

అబద్ధాలు చెప్పేందుకే..

- **భూమా సంతాప తీర్మానానికి అసెంబ్లీకి జగన్ రాలేదు**
- **సాంప్రదాయాన్ని విస్మరించిన జగన్‌కు మానవత్వం ఉందా..?**
- **నంద్యాలను రూ.1400 కోట్లతో అభివృద్ధి పనులు.. జిల్లాలో అదే ప్రగతి**
- **ఎమ్మెల్సీ శిల్పా ప్రాధాన్యత లేదనడం విడ్డూరంగా ఉంది**
- **భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపుతో శిల్పా సోదరులకు గుణపాఠం చెప్పాలి**
- **డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి**

ఆంధ్రజ్యోతి-కర్నూలు: వైసీపీ నేత జగన్ 13 సీబీఐ కేసులలో కోర్టు చుట్టూ తిరుగుతూ సీఎం చంద్రబాబుపై అబద్ధాలు ప్రచారం చేసేందుకు నంద్యాలకు వస్తున్నారని, ఆయన మాటలు నమ్మి మోసపోవద్దని డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి ప్రజలకు పిలుపు ఇచ్చారు. బుధవారం నంద్యాల టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లుతో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడైనా ఎమ్మెల్యే చనిపోతే ఆ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు పోటీలో ఉంటే ఏకగ్రీవం చేసే సాంప్రదాయాన్ని విస్మరించిన జగన్‌కు మానవత్వం ఉందా? అని నిలదీశారు. శత్రువు చనిపోయినా పరామర్శించడం మానవ ధర్మం. కానీ భూమా నాగిరెడ్డి సంతాప తీర్మానం అసెంబ్లీలో పెడితే దానిపై చర్చకు ప్రతిపక్ష నేతగా జగన్ హాజరు కాకపోవడం దురదృష్టకరమని అన్నారు. అవినీతి డబ్బుతో పుట్టిన సాక్షి పత్రికలో వచ్చే కథనాలు వల్లించే జగన్ ఇప్పుడు ప్రశాంత్‌కిషోర్ రాసి ఇచ్చే స్క్రిప్ట్ చదివేందుకు నంద్యాలకు వస్తున్నారని ఆరోపించారు. ఇక్కడ అభివృద్ధి కళ్లకు కనిపించినా కూడా పీకే రాసి ఇచ్చిన స్క్రిప్ట్ ప్రకారం అభివృద్ధి లేదని అబద్ధాలు చెబుతారని అన్నారు. అలాంటి వారి అబద్ధ ప్రచారం నమ్మి మోసపోవద్దని నంద్యాల ఓటర్లకు సూచించారు. జగన్ పాదయాత్ర చేస్తే ఆరోగ్యం బాగపడుతుందే తప్ప సీఎం కాలేరని ఎద్దేవా చేశారు. నంద్యాలలో రూ.820 కోట్లతో 13 వేల ఇళ్ల నిర్మాణాలు, రూ.100 కోట్లతో రహదారుల విస్తరణ, రూ.215 కోట్లతో తాగునీటి పైపులైన్, రూ.65 కోట్లతో పంచాయతీ రాజ్ గ్రామీణ రోడ్లు, రూ.19 కోట్లతో చామకాలువ, కుందూనది అభివృద్ధి పనులు, రూ.171 కోట్లతో డ్వాక్రా మహిళలకు పెట్టుబడి నిధి, చంద్రన్న బీమా, సంక్షేమ పథకాల అమలు.. ఇలా రూ.1400 కోట్లతో పనులు చేపట్టామని వివరించారు. జిల్లాలోని ఓర్వకల్లు దగ్గర పారిశ్రామిక హబ్‌కు 1600ఎకరాలు కేటాయించామన్నారు. ప్రత్యక్షంగా 25 వేలు, పరోక్షంగా 42 వేల మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. జైన్ ఇరిగేషన్ కంపెనీ రూ.600 కోట్లతో ప్రాజెక్టు చేపట్టి 300 మందికి ఉపాధి కల్పిస్తుందని తెలిపారు. ఇక్కడే మొక్కజొన్న ప్రాసెసింగ్ కోసం అంబుజా కంపెనీకి 100 ఎకరాలు ఇచ్చామన్నారు. ప్రపంచంలో అతిపెద్ద 1000 మెగా వాట్ల సోలార్ పవర్ యూనిట్‌ను ఏర్పాటు చేశామని, 5 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఓర్వకల్లు దగ్గర గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుకు 82 ఎకరాలు, ఉర్దూ విశ్వవిద్యాలయానికి 150 ఎకరాలు, ట్రిపుల్ ఐటీకి 150 ఎకరాలు కేటాయించినట్లు తెలిపారు.టీడీపీలో ప్రాధాన్యత లేదని, అందుకే పార్టీ వీడుతున్నానని శిల్పా చక్రపాణిరెడ్డి పేర్కొనడం విడ్డూరంగా ఉందని కేఈ విమర్శించారు. ఆయనను



మాట్లాడుతున్న కేఈ.కృష్ణమూర్తి

జిల్లా
పార్టీ అధ్య
క్షుడిని చేయడమే కాక రెండుసార్లు ఎమ్మెల్సీని చేసిన ఘనత టీపీడీదేనని అన్నారు. ఇంతకన్నా ప్రాధాన్యత ఇంకేం కావాలని ప్రశ్నించారు.

శ్రీశైలం టికెట్ అడుగుతున్నారని, ఆశకు ఒక హద్దు ఉంటుందని అన్నారు. భూమా బ్రహ్మానందరెడ్డికి 40 వేలకుపైగా మెజార్టీ ఖాయమని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శిల్పా చక్రపాణిరెడ్డి భ్రమరాంబ సాక్షిగా టీడీపీని వీడనని అన్నారని గుర్తు చేశారు. శిల్పా సోదరులు తోడు దొంగలని, ఇద్దరూ పార్టీకి తీరని మోసం చేశారని, ప్రజలు వారిని రాజకీయ సమాధి చేస్తారని వివరించారు. ఈ సమావేశంలో చిత్తూరు ఎమ్మెల్సీ దొరబాబు, టీడీపీ నాయకులు గోవర్దన్‌రెడ్డి, మాజీ మంత్రి మూలింటి మారెప్ప, మాజీ మంత్రి, ఎపీఎస్ఐడీసీ చైర్మన్ కేఈ ప్రభాకర్, టీడీపీ మంత్రాలయం, ఆలూరు నియోజకవర్గాల ఇన్‌చార్జిలు తిక్కారెడ్డి, వీరభద్రగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సిగ్గుతో చావాల్సిందేనా?

- ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల సమస్య
- శిథిలావస్థలో నిర్మాణాలు
- మరికొన్ని చోట్ల నీరులేక మూత..
- అవస్థలు పడుతున్న విద్యార్థులు

ఎమ్మిగనూరు/ఆదోని/పత్తికొండ: ప్రభుత్వ పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్ల సమస్య ఎన్నటికీ తీరేలా కనిపించడం లేదు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రతి ఏటా కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్లు లెక్కలు చెబుతున్నారు. ఆ డబ్బు ఎక్కడికి పోతోందో తెలియదు. ప్రతి ఏటా మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజన వంట గదులు, మంచినీరు, తరగతి గదుల సమస్యలు ప్రస్తావనకు వస్తూనే ఉంటాయి. అన్నీ నిర్మిస్తున్నామని అధికారులు ఆర్భాటంగా ప్రకటిస్తుంటారు. అక్కడితో ఆగకుండా కార్పొరేట్ స్థాయిలో విద్యాబోధనే లక్ష్యం అంటూ ఉంటారు. ముందు మంచినీరు, మరుగుదొడ్ల సంగతి చూడండి.. ఆనక కార్పొరేట్ స్థాయి గురించి చూడొచ్చని గ్రామాల్లో ప్రజలు ప్రభుత్వాన్ని ఎద్దేవా చేస్తున్నారు. అయిన ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా ఉండటం లేదు. ఫలితంగా ప్రతి ఏటా అవే సమస్యలు. ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లో నాలుగు జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్ల సంగతి చేస్తే చాలు.. వ్యవహారం అర్థమవుతుంది.

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రకృతి అవసరాలు తీర్చుకోవాలంటే సిగ్గుతో చావాల్సిందే. జిల్లాలోని చాలా పాఠశాలలు ఇలాగే ఉన్నాయి. వేలాది మంది పిల్లలు చదువుతున్నారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు లేకుంటే వాళ్ల గతి ఏమిటనే కనీస ఆలోచన విద్యాధికారులకు లేదనే విమర్శ ఉంది. ప్రతి ఏటా కోట్ల రూపాయలు పాఠశాలల మౌలిక అవసరాల కల్పనకు వెచ్చిస్తున్నట్లు చెబుతుంటారు. ఇదంతా నిజమే అయితే కనీసం మరుగుదొడ్ల సమస్య కూడా శాశ్వతంగా ఎందుకు పరిష్కారం కావడం లేదన్న విమర్శలు ఉన్నాయి.



గోనెగండ్లలో నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లు

పట్టణం: ఎమ్మిగనూరు

పాఠశాల : జెడ్పీ బాలికోన్నత పాఠశాల

విద్యార్థినులు : 1850

మూత్రశాలలు, మరుగుదొడ్లు: ఒకటి నిరుపయోగంగా ఉంది. మరొకటి రూ. 5లక్షలు వెచ్చించి నిర్మించిన ప్రారంభానికి నోచుకోలేదు. ఇక్కడ విద్యార్థినిలు మూత్ర విసర్జన కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 1850 విద్యార్థినులు మూత్ర విసర్జన చేసేందుకు ఒకటి, రెండు మూత్రశాలలు ఏ మాత్రం సరిపోవు. పాఠశాల అవరణలో నిర్మించిన ఒకటి నిరుపయోగంగా ఉండగా మరోటి ప్రారంభానికి నోచుకోలేదు.



బాలికోన్నత పాఠశాలలో ప్రారంభానికి నోచుకోని మూత్రశాల

గ్రామం : గోనెగండ్ల

పాఠశాల : జెడ్పీ ఉన్నత పాఠశాల, గోనెగండ్ల

విద్యార్థులు : 1380(బాలికలు 750మంది)

మూత్రశాలలు, మరుగుదొడ్లు: పాఠశాల అవరణలో ఒక మరుగుదొడ్డి ఉన్నా నీటి సౌకర్యం లేకపోవడంతో అదీ శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా ఉంది.



గోనెగండ్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో శిథిలావస్థలో..

గ్రామం : పెద్దకడుబూరు

పాఠశాల: జెడ్పీ ఉన్నత పాఠశాల, పెద్దకడుబూరు.

విద్యార్థులు: 646మంది (బాలికలు 138మంది)

మూత్రశాలలు, మరుగుదొడ్లు: పాఠశాల అవరణలో విద్యార్థుల కోసం రెండు మరుగుదొడ్లు, మూడు మూత్రశాలలు నిర్మించారు. నీరు లేక నిరుప యోగంగా ఉన్నాయి. కొన్నేళ్ల క్రితం మరుగుదొడ్లు నిర్మించారు. అయితే అవి శిథిలావస్థకు చేరి నిరుప యోగంగా మారాయి. వీటి స్థానంలో ఎస్ఎస్ఏ నిధులు రూ. 1.50లక్ష వెచ్చించి రెండు మరుగుదొడ్లు, మూడు మూత్రశాలలు రెండేళ్ల క్రితం ఏర్పాటు చేశారు. అయితే వాటికి నీటి సౌకర్యం లేకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి.



నిరుపయోగంగా ఉన్న మూత్రశాలలు

గ్రామం : కౌతాళం

పాఠశాల : జడ్పీ ఉన్నత పాఠశాల

విద్యార్థులు: 961మంది (బాలికలు 432మంది)

మూత్రశాలలు, మరుగుదొడ్లు: పాఠశాల ఆవరణలో ఏడు మరుగుదొడ్లు, రెండు మూత్రశాలలు నిర్మించారు. వాటిలో కొన్ని పనిచేయడం లేదు. ఈ పాఠశాలలో ఏడు మరుగుదొడ్లు, ఐదు మూత్ర శాలలు నిర్మించారు. అయితే రెండు మరుగుదొడ్లు, మూడు మూత్ర శాలలు మాత్రమే పనిచేస్తున్నాయి. దీనికి నీటి సౌకర్యం లేకపోవడమే కారణం. వీటిని విద్యార్థినిలు మాత్రమే ఉపయోగించుకుంటున్నారు. బాలురు పాఠశాల బయటకు వెళ్తున్నారు.



నిరుపయోగంగా మూత్ర శాలలు, మరుగుదొడ్లు

మరుగుకు పరుగు పెట్టాల్సిందే

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు మరుగుదొడ్డికి వెళ్లడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రతి పాఠశాలల్లో మరుగుదొడ్డి నిర్మించామని అధికారులు కాగితాలపై లెక్కలు చూపుతున్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే వాటిలో పనికి వచ్చేవి 50 శాతానికి మించి లేవు. లక్షల సంఖ్యలో ఉన్న విద్యార్థులు పైకి చెప్పుకోలేని బాధ అనుభవిస్తున్నారు. ప్రతి 30 మంది విద్యార్థులకు ఒకటి వంతున విద్యార్థుల సంఖ్య ఆధారంగా మరుగుదొడ్లు నిర్మించాలి వాటిలో నీటి వసతి కల్పించాలి. శుభ్రంగా ఉంచాలి. కానీ ఇందుకు పూర్తి విరుద్ధంగా మరుగుదొడ్ల పరిస్థితి ఉంది.

జిల్లా పాఠశాలల సమాచారం

పాఠశాల స్థాయి	సంఖ్య	విద్యార్థుల సంఖ్య
ప్రాథమిక	1947	1,75,393
ప్రాథమికోన్నత	482	75,506
ఉన్నత	543	1,88,251
మొత్తం	2,972	4,39,150

రూ.కోట్లు నిరుపయోగమే..

జిల్లాలో రూ.కోట్లు ఖర్చు చేసి మరుగుదొడ్లు నిర్మించినా నిరుపయోగంగా తయారయ్యాయి. 2015-16లో 73 మరుగుదొడ్లు మంజూరయ్యాయి. ఒకొక్క మరుగుదొడ్డిని రూ.1.76 లక్షల నిధులతో నిర్మాణం చేపట్టినట్లు తెలుస్తోంది. కానీ రూ.1.28 కోట్లతో నిర్మాణం చేపట్టనున్నారు. వీటికి డీఆర్‌డీఏ ద్వారా పాఠశాలకైతే రూ.2వేలు, హైస్కూల్‌కు అయితే రూ.4వేలు జీతం చెల్లించి వాటిని శుభ్రం పరిచేందుకు ఆయాను ఏర్పాటు చేయాల్సి ఉంది. వీరందరికి ఎస్ఎస్ఏ ద్వారా హెచ్ఎంకు నిధులు వస్తాయి. కోట్ల నిధులు వెచ్చించినా 50 శాతం వరకు కూడా వినియోగించుకోవడం లేదు. నీరు లేక కొన్నిటికి తాళాలు వేశారు.



ఈ చిత్రంలో కనిపిస్తున్న మరుగుదొడ్లు హాలహర్వి మండలంలోని కొక్కరచేడు గ్రామ ఉన్నత పాఠశాలకు చెందినవి. ఇవి పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇవి ఏమాత్రం ఉపయోగంలో లేవు. ఈ పాఠశాలలో 120 మంది విద్యార్థినులు చదువుతున్నారు. మలమూత్ర విసర్జనకు పొలాల గట్ల వెంట వెళ్లాల్సిందే.

శాఖల మధ్య సమన్వయ లోపం..:

జిల్లావ్యాప్తంగా పాఠశాలల నిర్వహణ.. అందులో మౌలిక వసతులను గుర్తించే బాధ్యత విద్యాశాఖ చేపడితే వాటిని పరిశుభ్రంగా ఉంచడానికి అవసరమైన నిధులను సర్వశిక్ష అభియాన్ విడుదల చేస్తుంది. పరిశుభ్రత పనులను పర్యవేక్షించే బాధ్యతను డీఆర్‌డీఏకు అప్పగిం చారు. మరుగుదొడ్లలో నీరు అందుబాటులో ఉందా.. లేదా అనే అంశాన్ని ఆర్‌డబ్ల్యూఎస్ పరిశీలించాల్సి ఉంది.



మరుగుదొడ్డి ఆలూరు మండలం హుళేబీడు ప్రభుత్వ పాఠశాలలో రూ.1.76 లక్షలతో కొత్తగా నిర్మించారు. 6 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థిను లు 90 మంది ఉన్నారు. మరుగుదొడ్డి నిర్మించినప్పటికీ నీటి సౌకర్యం కల్పించలేదు. దీంతో ఇది నిరుపయోగంగా మారింది.

నీటి కనెక్షన్ ఉన్నట్లు రికార్డుల్లోనే..

ఈ చిత్రంలో కనిపిస్తున్న మరుగుదొడ్డి ఆదోని పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్ ఉన్నత పాఠశాలో ఉంది. రెండేళ్ల క్రితం స్వచ్ఛభారత్ కింద దీన్ని నిర్మించారు. మరుగుదొడ్డి నిర్మించినా నీటి సౌకర్యం లేదు. 600 విద్యార్థినులు ఉన్నారు. 30 మందికి ఒకటి చొప్పున 20 మరుగు దొడ్లు నిర్మించాలి. కేవలం రెండు మాత్రమే నిర్మించారు. వాటిని కూడా శుభ్రం చేసే ఏర్పాటు లేదు.





పత్తికొండలో సుమారు 50సంవత్సరాల క్రితం ఏర్పాటైన బాలికోన్నత పాఠశాలలో ప్రస్తుతం తెలుగు, ఇంగ్లీష్ మీడియం తరగతులు నిర్వహిస్తున్నారు. సుమారు 800మంది విద్యార్థినిలుఉన్నారు. ఇందులో 30శాతం మంది వివిధ గ్రామాల నుంచి వచ్చే వారే. ఉదయం ఇంటి నుంచి బయలుదేరి తిరిగి సాయంత్రం ఇంటికి చేరే వరకు ఈ గ్రామీణ ప్రాంత విద్యార్థినిలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలలో అధికారులు రెండు మరుగుదొడ్లు మాత్రమే నిర్మించారు. వీటికి కూడా నీటి సౌకర్యం లేదు



మాట్లాడుతున్న మంత్రి భూమా అఖిలప్రియ



ర్యాలీలో పాల్గొన్న అభిమానులు, కార్యకర్తలు

అట్టహాసంగా

- టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానంద రెడ్డి నామినేషన్
- హాజరైన డిప్యూటీ సీఎం, మంత్రులు, నాయకులు
- జన సంద్రమైన నంద్యాల వీధులు

నంద్యాల: నంద్యాల అసెంబ్లీ నియోజకర్గ ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా భూమా బ్రహ్మానందరెడ్డి బుధవారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు, అశేషంగా జనం తరలి రావటంతో వీధులు పచ్చ రంగు పులుముకున్నాయి. పద్మావతినగర్‌లోని భూమా ఇంటి నుంచి నామినేషన్ ర్యాలీ ప్రారంభమైంది. ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కాల్వ శ్రీనివాసులు, వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పరిశ్రమలశాఖ మంత్రి ఎన్.అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎన్ఎండీ ఫరూక్, రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ దొరబాబు, ఏపీఆర్‌ఐసీ మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి, నంది గ్రూపు సంస్థల ఎండీ సజ్జల శ్రీధర్‌రెడ్డి, పార్టీ పరిశీలకులుగా వచ్చిన పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ముందుగా భూమా ఇంటికి చేరుకున్నారు.

ఆళ్లగడ్డలో భూమా దంపతులకు నివాళి

అంతకుముందు ఆళ్లగడ్డలో భూమా నాగిరెడ్డి, భూమా శోభానాగిరెడ్డి సమాధికి బ్రహ్మానందరెడ్డి, మంత్రి అఖిలప్రియ, నాగమౌనిక, జగత్‌విఖ్యాతరెడ్డి, కుటుంబ సభ్యులు నివాళులర్పించి నంద్యాలకు చేరుకున్నారు. కుటుంబ సభ్యులు, ఉపముఖ్యమంత్రి, మంత్రులు, నేతలు పోటెత్తిన జనానికి అభివాదం చేస్తూ ర్యాలీతో నామినేషన్‌కు వెళ్లారు

అట్టహాసంగా ర్యాలీ

కార్యకర్తలు, అభిమానులు డప్పు వాయిద్యాలతో కేరింతల మధ్య టీడీపీ జెండాలు, టోపీలు, తల పాగాలు, పసుపు వర్ణం చొక్కాలు ధరించి ర్యాలీకి తరలి వచ్చారు. పద్మావతినగర్‌లోని బ్రహ్మానందరెడ్డి ఇంటి నుంచి ప్రారంభమైన ర్యాలీ మున్సిపల్ కార్యాలయం, సంజీవనగర్, శ్రీనివాససెంటర్, రాజ్ థియేటర్ రోడ్డు మీదుగా టెక్కె మార్కెట్‌యార్డు వరకు సాగింది. మార్కెట్‌యార్డు సెంటర్‌లో వేలాది మంది జనాన్ని ఉద్దేశించి ముఖ్యనేతలు ప్రసంగించారు. ర్యాలీ మధ్యాహ్నం 3 గంటలలోపు ఆర్డీవో కార్యాలయం చేరుకుంది. బ్రహ్మానందరెడ్డి నామినేషన్ పత్రాల మరో సెట్‌ను ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి, ఎమ్మెల్సీ ఎన్ఎండీ ఫరూక్, ఏపీఆర్‌ఐసీ మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి, నంది గ్రూపు ఎండీ సజ్జల శ్రీధర్‌రెడ్డిలతో కలిసి ఎన్నికల అధికారి ప్రసన్నవెంకటేష్‌కు అందజేశారు.



భూమా నివాసం వద్ద అభిమానులతో బ్రహ్మానందరెడ్డి



జోరుగా.. హుషారుగా డ్రమ్స్ వాయిస్తున్న యువకులు



భూమా తనయుడు జగత్ విఖ్యాత్ రెడ్డి



అభిమాని కేరింతలు



భూమా దంపతుల సమాధివద్ద నివాళి

శుభ ఘడియల్లో..



నామినేషన్ వేసి వస్తూ..



మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్



మీ ఓటు అన్నకే.. : భూమా మౌనిక

'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానం ఎవరిది?



ఎస్.మహిపాల్ రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

జికె అండ్ కరెంట్ అఫైర్స్

1. 'మ్యాన్ బుకర్ ప్రైజ్-2017' ఎంపిక జాబితాలో నిలిచిన భారత రచయిత్రి అరుంధతిరాయ్ రచించిన పుస్తకం?
ఎ) ద షేప్ ఆఫ్ ద బీస్ట్
బి) ద చెక్‌బుక్ అండ్ ద క్రుయిజ్ మిస్సైల్
సి) ద మినిస్ట్రి ఆఫ్ అట్ మోస్ట్ హ్యాపీనెస్
డి) బ్రోకెన్ రిపబ్లిక్

2. ప్రధాని రేడియో ప్రసంగాలను పొందుపరుస్తూ ఇటీవల వెలువడిన 'మన్ కి బాత్ ఎ సోషల్ రెవల్యూషన్ ఆన్ రేడియో'ను రచించింది?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) ఎ.సూర్యప్రకాశ్
సి) కె.సి.మాథుర్ డి) రాజేష్ జైన్

3. మానవ అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం?
ఎ) ఆగస్టు 2 బి) జూలై 30
సి) జూలై 25 డి) ఆగస్టు 8

4. డిఆర్‌డిఒ రూపొందించిన తొలి స్వదేశీ మానవరహిత యుద్ధ ట్యాంక్?



ఎ) వైజయంతి
బి) మిథుల
సి) మంత్ర
డి) ఫారత్

5. డిఆర్‌డిఒకు సంబంధించి సరైనది?
ఎ) డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్
బి) స్థాపన - 1958 సి) డైరెక్టర్ - క్రిస్టోఫర్
డి) పైవన్నీ

6. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో పురుషుల విభాగంలో అత్యుత్తమంగా 8వ ర్యాంక్ ఎవరిది?
ఎ) సాయిప్రణీత్ బి) పారుపల్లి కశ్యప్
సి) కిదాంబి శ్రీకాంత్ డి) అజయ్ జయరాం

7. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన మహిళల ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమంగా 5వ ర్యాంక్ పొందినది?
ఎ) సైనా నెహ్వాల్ బి) సయాలి గోఖలే
సి) పి.వి.సింధు డి) గుత్తా జ్వాలా

8. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో వందేమాతరం తప్పనిసరిగా ఆలపించాలని ఇటీవల ఏ హైకోర్టు తీర్పునిచ్చింది?
ఎ) మద్రాస్ హైకోర్టు బి) అలహాబాద్ హైకోర్టు
సి) కేరళ హైకోర్టు డి) ముంబై హైకోర్టు

9. ఆసియా నోబెల్‌గా పరిగణించే రామన్ మెగసెసె అవార్డుకు సంబంధించిన సరైనది?
ఎ) 1958 నుంచి ప్రదానం బి) విభాగాలు - 6
సి) తొలి భారత గ్రహీత - ఆచార్య వినోబా భావే (1958) డి) పైవన్నీ

10. అండర్ 19 ఆసియా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు 2018లో ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఇండోనేషియా బి) ఇండియా
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

11. ఇటీవల మరణించిన ఎన్.ధరంసింగ్ ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
ఎ) పంజాబ్ బి) హర్యానా సి) కర్ణాటక డి) మహారాష్ట్ర

12. దేశంలోనే తొలిసారిగా 'ఆన్ గో' అనే మొబైల్ ఆధారిత టికెట్ వ్యవస్థను ప్రవేశపెట్టిన మెట్రో రైలు?
ఎ) కోల్‌కతా మెట్రో బి) ఢిల్లీ మెట్రో
సి) బెంగళూరు మెట్రో డి) ముంబై మెట్రో

13. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజి ఇటీవల 'India Quake' అనే మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. సిస్మోలసిజి అంటే?
ఎ) భూకంపాల అధ్యయన శాస్త్రం
బి) మృత్తిక అధ్యయన శాస్త్రం
సి) వాతావరణ అధ్యయన శాస్త్రం
డి) జనాభా అధ్యయన శాస్త్రం

14. ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం?
ఎ) జూలై 29 బి) జూలై 30
సి) జూలై 28 డి) ఆగస్టు 7

15. ఆసియాభివృద్ధి బ్యాంక్ గవర్నర్స్ బోర్డుకు భారత తరపున ఇటీవల ఎవరు నామినేట్ అయ్యారు?
ఎ) శక్తికాంత్ దాస్
బి) సుభాష్ చంద్రగార్గ్
సి) అమితాబ్ కాంత్
డి) అరవింద్ సుబ్రమణియం

16. ఆసియాభివృద్ధి బ్యాంక్‌కు సంబంధించి సరైనది?
ఎ) స్థాపన - 1966
బి) ప్రధాన కార్యాలయం - మనీలా (ఫిలిప్పీన్స్)
సి) సభ్య దేశాలు - 67
డి) పైవన్నీ

17. కార్గిల్ విజయానికి గుర్తుగా జూలై 26న విజయ్‌దివస్‌గా నిర్వహిస్తారు. అయితే కార్గిల్ విజయం కోసం సైన్యం చేపట్టిన కార్యక్రమం?
ఎ) ఆపరేషన్ పరాక్రమ్ బి) ఆపరేషన్ విజయ్
సి) ఆపరేషన్ రాహత్
డి) ఆపరేషన్ సంకటమోచన్

18. బెంగాల్ ప్రభుత్వం అందించే 'మహానాయక్ సమ్మాన్-2017' అవార్డు గ్రహీత?
ఎ) శరద్ పవార్ బి) విరాట్ కోహ్లి
సి) శకుంతల బారువ డి) లతా మంగేష్కర్

19. 'ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్-2021'కి ఆతిథ్యం ఇవ్వనున్న దేశం?
ఎ) క్యూబా బి) ఇండియా సి) మంగోలియా డి) టర్కీ

20. దేశంలోనే తొలిసారిగా ప్రైవేటు రంగ సంస్థ రిలయన్స్ నిర్మించిన గస్తీ నౌకలు?
ఎ) భారతి, కోకిల బి) శచి, శృతి
సి) భారతి, సింధు డి) సింధు, సాగరిక

21. 'CANDI' అనే పేరుతో బెంగళూరు కేంద్రంగా తొలి డిజిటల్ బ్యాంకింగ్ శాఖను ప్రారంభించింది?
ఎ) బ్యాంక్ ఆఫ్ ఇండియా బి) కర్ణాటక బ్యాంక్
సి) కెనరా బ్యాంక్ డి) ఇండియన్ బ్యాంక్

22. కాంబోడియాలోని ఆంగ్‌కోర్‌వాట్ వంటి సాంస్కృతిక కేంద్రాల పరిరక్షణకు చేసిన కృషికి 2017లో 'రామన్ మెగసెసె' అవార్డు పొందింది?
ఎ) గిత్సె షణ్ముగం(శ్రీలంక)
బి) టోనిటొ(సింగపూర్)
సి) లిలియ లె డిమ(ఫిలిప్పీన్స్)
డి) యొషియాకి ఇషిజావ(జపాన్)

23. యాక్సిస్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్‌గా తిరిగి నియామకమైనవారు?



ఎ) పి.ఎస్.జయకుమార్
బి) దీనబందు మహాపాత్ర
సి) జైకుమార్ నర్గ్
డి) శిఖాశర్మ

24. తీర ప్రాంత ప్రజలు, వర్గాలకు అన్ని రకాల సమాచారం, సలహాలు అందించడానికి కేంద్రం ప్రారంభించిన సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టు?
ఎ) సేతు సముద్రం బి) సాగరవాసి
సి) సాగరిక డి) సాగర సహాయ్

25. సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ట్రాక్‌ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) మహారాష్ట్ర
సి) ఆంధ్రప్రదేశ్ డి) త్రిపుర

26. ఇటీవల మండే స్వభావం గల ఐస్(మిథేన్ హైడ్రేట్) నుంచి విజయవంతంగా సహజ వాయువును వేరు చేసిన దేశం?
ఎ) జపాన్ బి) కెనడా సి) రష్యా డి) చైనా

27. పనామా పత్రాల లీకేజీ నేపథ్యంలో పదవి కోల్పోయిన పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఏ పార్టీకి చెందినవాడు?
ఎ) పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ
బి) తెహ్రిక్-ఎ-ఇన్సాఫ్
సి) పాకిస్థాన్ ముస్లిం లీగ్
డి) అవామి నేషనల్ పార్టీ

28. 2017 జూలై 27న ట్రాన్స్ జెండర్లు మిలటరీలో పనిచేయడానికి అనర్హులుగా ప్రకటించిన దేశం?
ఎ) ఫ్రాన్స్ బి) నైజీరియా
సి) అమెరికా డి) బొలీవియా

29. దేశ అత్యున్నత న్యాయమూర్తులను ఏ ఇతర సంస్థలతో సంప్రదించకుండానే నియమించే అధికారం అధ్యక్షుడికి అప్పగిస్తూ రాజ్యాంగాన్ని సవరించిన దేశం?
ఎ) బొలీవియా బి) జింబాబ్వే
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

30. ప్రపంచ బ్యాంక్, ప్రపంచ ద్రవ్యనిధి సంస్థల నుంచి పూర్తిగా విముక్తి పొందినట్లు ప్రకటించిన దేశం?
ఎ) కొలంబియా బి) సోమాలియా
సి) సిరియా డి) బొలీవియా

31. 2017 జూలై 27న 'సిమోర్గ్' అనే ఉపగ్రహ ఆధారిత రాకెట్‌ను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన దేశం?
ఎ) ఉత్తర కొరియా బి) ఇరాన్
సి) పాలస్తీన డి) ఇజ్రాయెల్

32. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2017 ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8 వరకు ఏ వ్యాధుల కోసం ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది?
ఎ) తట్టు, రూబెల్లా బి) తట్టు, హెపటైటిస్
సి) రుబెల్లా, పోలియో డి) తట్టు, టెటానస్

33. హంగేరియన్ ఫార్ములా వన్ గ్రాండ్‌ప్రి-2017 విజేత?
ఎ) లూయిస్ హామిల్టన్ బి) రైకోనిన్
సి) సెబాస్టియన్ వెటెల్ డి) బొట్టాస్

34. ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనను ఇటీవల ప్రారంభించిన దేశం?
ఎ) ఇండియా బి) చైనా సి) స్విట్జర్లాండ్ డి) జర్మనీ

35. ఇటీవల చైనాలోని ఫుజియల్ ప్రావిన్స్‌లో విధ్వంసం సృష్టించిన టైఫూన్?
ఎ) హైటాంగ్ బి) నొమురా
సి) తుయుయు డి) ఇయాంగ్

36. 'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానంలో ఎవరిది?



ఎ) బిల్‌గేట్స్(మైక్రోసాఫ్ట్)
బి) జెఫ్ బెజోస్ (అమెజాన్)
సి) వారన్ బఫెట్ (వాల్‌మార్ట్)
డి) అజీం ప్రేమ్‌జీ(విప్రో)

37. ఆహార పదార్థాలు, పానియాల్లో ద్రవ నైట్రోజన్ కలపడంపై నిషేధం విధించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) హర్యానా
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

38. ప్రపంచంలోనే 100 శాతం 'గ్రీన్ రైల్వే'గా ఇటీవల గుర్తింపు పొందినది?
ఎ) చెన్నై మెట్రో రైల్వే
బి) బెంగళూరు మెట్రో రైల్వే
సి) కోల్‌కత మెట్రో రైల్వే డి) ఢిల్లీ మెట్రో రైల్వే

39. 2017 జూలై 27, 28 తేదీల్లో బ్రిక్స్ దేశాల జాతీయ భద్రత సలహాదారుల సమావేశాన్ని నిర్వహించిన నగరం?
ఎ) సోచి(రష్యా) బి) ఫోర్టలెజా(బ్రెజిల్)
సి) బీజింగ్(చైనా) డి) డర్బన్(దక్షిణాఫ్రికా)

40. 'హంబంటోటా' పోర్టులో 70 శాతం వాటాను ఏ దేశానికి విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయించింది?
ఎ) ఫిలిప్పీన్ బి) ఇండియా సి) జపాన్ డి) చైనా

సమాధానాలు

1) సి	7) సి	13) ఎ	20) బి	27) సి	34) సి
2) డి	8) ఎ	14) డి	21) సి	28) సి	35) ఎ
3) బి	9) డి	15) బి	22) డి	29) బి	36) బి
4) సి	10) ఎ	16) డి	23) డి	30) డి	37) బి
5) డి	11) సి	17) బి	24) బి	31) బి	38) డి
6) సి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) సి
		19) బి	26) డి	33) సి	40) డి

ఉద్యోగాలు

ఇండియన్ నేవీ



కేరళ ఎజిమలాలోని ఇండియన్ నేవీ- ఎగ్జిక్యూటివ్& టెక్నికల్ బ్రాంచ్‌ల్లో షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్స్, నేవల్ ఆర్మమెంట్ ఇన్‌స్పెక్టరేట్ కేడర్‌లో పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకోసం ఇంజనీర్స్ నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులకు సంబంధించిన కోర్సు 2018 జూన్ నుంచి ప్రారంభమవుతుంది.

ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ హైడ్రోగ్రఫీ
టెక్నికల్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ నేవల్ ఆర్కిటెక్చర్
వయసు: అభ్యర్థులు 1993 జూలై 2 నుంచి 1999 జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి.
అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఇంటిగ్రేటెడ్ కోర్సులు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. చివరి ఏడాది చదువుతున్నవారు కూడా అర్హులే
ఎంపిక: అకడమిక్ మెరిట్, సర్వీస్ సెలెక్షన్ బోర్డ్(ఎస్‌ఎస్‌బి) ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ కేంద్రాలు: బెంగళూరు/ భోపాల్/ కోయంబత్తూరు, విశాఖపట్నం
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 5 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in

జిటిబిహెచ్

న్యూఢిల్లీలోని గురు తేజ్ బహదూర్ హాస్పిటల్ (జిటిబిహెచ్)- **జూనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 176(జనరల్ వర్గానికి 90, ఎస్సీలకు 26, ఎస్టీలకు 13, ఒబిసిలకు 47 పోస్టులను కేటాయించారు)
అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఢిల్లీ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి. దరఖాస్తు తేదీకి రెండేళ్ల ముందు ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు అనర్హులు.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
ఎంపికైన అభ్యర్థుల లిస్టు విడుదల: ఆగస్టు 19న
దరఖాస్తు ఫీజు: రూ.500
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 8
చిరునామా: Medical Director, GTB Hospital, Delhi
వెబ్‌సైట్: http://www.delhi.gov.in

రాజ్యసభ సెక్రటేరియెట్


రాజ్యసభ సెక్రటేరియెట్ - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.


మొత్తం ఖాళీలు: 115
పోస్టులు - ఖాళీలు: పార్లమెంటరీ ఇంటర్‌ప్రిటర్ (ఇంగ్లీష్ / తెలుగు 1, ఒడియా 1), అసిస్టెంట్ లెజిస్లేటివ్ / కమిటీ / ప్రోటోకాల్/ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ 20, స్టెనోగ్రాఫర్ (ఇంగ్లీష్) 11, సెక్యూరిటీ అసిస్టెంట్(గ్రేడ్ 2) 21, సెక్రటేరియెట్ అసిస్టెంట్ (ఇంగ్లీష్ 30, హిందీ 7, ఉర్దు 2), ట్రాన్స్‌లేటర్ 19, ప్రూఫ్ రీడర్ 3)
అర్హత: డిగ్రీ/ సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నిమిషానికి 40 ఇంగ్లీష్/ హిందీ పదాల టైపింగ్.
వయసు: పోస్టును అనుసరించి దరఖాస్తు నాటికి 18 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
ప్రొబెషన్: రెండేళ్లు
ఎంపిక: ప్రిలిమినరీ & మెయిన్ ఎగ్జామ్స్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ద్వారా
ప్రిలిమినరీ ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 18
వెబ్‌సైట్: www.rajyasabha.nic.in

What is the ratio between the speed..

QUANTITATIVE APTITUDE

Direction (1-5) Study the following line graph carefully and answer the given question.
The first line graph shows the total distance travelled by 5 different trains on Monday, while the second graph shows the corresponding time taken to cover that distance.





1. If the average speed of Train L on Monday and Tuesday is 75 km/hr, while the time of travelling is same on both the days, then find the total distance travelled by Train L on Tuesday.
(1) 290 km (2) 240 km (3) 280 km (4) 250 km
(5) None of these
2. What is the ratio between the speed of Train M and Train O on Monday ?
(1) 4 : 5 (2) 3 : 4 (3) 2 : 3 (4) 3 : 5
(5) None of these
3. The speed of the slowest Train is approximately what percent of the speed of fastest Train on Monday?
(1) 48% (2) 54% (3) 60% (4) 64%
(5) None of these
4. If the speed of Train M is decreased by 25% on Tuesday and of Train L increases by 20% on Tuesday, then speed of Train M on Tuesday is approximately what percentage of speed of Train L on Tuesday ?
(1) 62% (2) 64% (3) 68% (4) 66%
(5) None of these
5. If the distance travelled by Train O is increased by $11\frac{1}{9}$% km on Tuesday, while the time of travelling of Train O on Tuesday is 4 hrs, then find the speed of Train O on Tuesday.
(1) 72 km/hr (2) 90 km/hr
(3) 112.5 km/hr (4) 100 km/hr
(5) None of these
6. Sohan bought a Mobile and a Laptop for ₹ 78,000. He sold the Mobile at a gain of 25% and the Laptop at a loss of 15% and thereby gaining 5% on the whole transaction, then find the cost price of Mobile.
(1) ₹ 39,000 (2) ₹ 34,000 (3) ₹ 30,000
(4) ₹ 38,000 (5) None of these
7. A and B started a business with the investments in the ratio of 5 : 3 respectively. After 6 months from the start of the business, C joined them and the respective ratio between the investments of B and C is 2 : 3. If the annual profit earned by them is ₹ 12,300, what is the difference between B's share and C's share in the profit ?
(1) ₹ 900 (2) ₹ 800 (3) ₹ 600 (4) ₹ 400 (5) ₹ 700
8. A group of 30 men, working 4 hours a day can do a piece of work in 10 days. Find the number of days in which another group of 45 men working 8 hrs a day can do twice the work. Assume that 2 men of the first group do as much work in 2 hours as 4 men of the second group do in 1 hr.
(1) $6\frac{1}{3}$ days (2) $6\frac{2}{3}$ days (3) $5\frac{5}{6}$ days
(4) $3\frac{1}{6}$ days (5) None of these
9. Javed borrowed some money at the rate of 7% per annum for the first three years, 9% per annum for the next six years and 10% per annum for the period beyond nine years. If the total interest paid by him at the end of fifteen years is ₹ 4050, how much money did he borrow?(if simple interest be reckoned)
(1) ₹ 2800 (2) ₹ 3600 (3) ₹ 3000 (4) ₹ 3500
(5) None of these
10. The average marks of 100 students were found to be 40. Later on it was discovered that a score of 53 was misread as 83. Find the correct average corresponding to the correct score.
(1) 38.7 (2) 39 (3) 39.7 (4) 41
(5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

Direction (11-15) : In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.


Give Answer If
(1) $a > b$ (2) $a \ge b$
(3) $a < b$ (4) $a \le b$
(5) $a = b$ or the relationship can't be established

11. I. $a(a+7) = 30$ II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
12. I. $6a^2 - 32a + 42 = 0$
II. $6b^2 + 25b + 21 = 0$
13. I. $5a^{15}(a^{-12}) = 640$ II. $\frac{1}{24}b^{12} = \frac{1}{192}b^{15}$
14. I. $20a^2 - 108a + 144 = 0$
II. $25b^2 - 90b + 72 = 0$
15. I. $9a^2 + 81a + 162 = 0$
II. $7b^2 - 7b - 84 = 0$

Hints & Solutions

(1-5) :

1. (3) speed of Train L on Monday
$= \frac{245}{3.5} = 70$ km/hr
∴ speed of Train L on Tuesday
$= 2 \times 75 - 70 = 80$ km/hr
∴ Required distance travelled by Train L on tuesday
$= 80 \times 3.5 = 280$ km
2. (1) Required ratio
$= \frac{180}{2.5} : \frac{405}{4.5} = 72 : 90 = 4 : 5$
3. (2) Speed of Train L $= \frac{245}{3.5}$
= 70 km/hr
Speed of Train M $= \frac{180}{2.5}$
= 72 km/hr
Speed of Train N $= \frac{285}{5}$
= 57 km/hr
Speed of Train O $= \frac{405}{4.5}$
= 90 km/hr
Speed of Train P $= \frac{315}{3}$
= 105 km/hr
Required % $= \left(\frac{57}{105} \times 100\right)$%
= 54.28% ≈ 54%
4. (2) Speed of Train M on Monday
= 72 km/hr
Speed of Train M on Tuesday
$= 72 \times \frac{75}{100} = 54$ km/hr
Speed of Train L on Monday
= 70 km/hr
Speed of Train L on Tuesday
$= 70 \times \frac{120}{100} = 84$ km/hr
Required% $= \left(\frac{54}{89} \times 100\right)$%
= 64.28% ≈ 64%
5. (3) Distance travelled by Train O on Tuesday
$= 405 \times \frac{1000}{9 \times 100} = 450$ km
Required Speed
$= \frac{450}{4} = 112.5$ km/hr
6. (1) By Alligation method



Required ratio = 1 : 1
C.P of mobile $= \frac{78000}{2} \times 1$
= ₹ 39,000
7. (1) A : B = 5 : 3 = 10 : 6
B : C = 2 : 3 = 6 : 9
A : B : C = 10 : 6 : 9
Ratio of profit
$= 10 \times 12 : 6 \times 12 : 9 \times 6$
= 20 : 12 : 9
Required difference $= \frac{12300}{41} \times 3$
= ₹ 900
8. (2) Let in first group a man can do x unit in 1 hr and in second group a man can do y unit in 1 hr.
ATQ,
$x \times x \times 2 = 4 \times y \times 1$
$\Rightarrow x = y$
$2 \times 30 \times 4 \times 10 = 45 \times 8 \times d$
(Here d = days)
$d = \frac{2 \times 30 \times 4 \times 10}{45 \times 8}$
$= 6\frac{2}{3}$ day
9. (3) Let the borrowed sum be ₹ x
ATQ, $\frac{x \times 7 \times 3}{100} + \frac{5 \times 9 \times 6}{100} + \frac{5 \times 10 \times 6}{100}$
= 4050
$\Rightarrow 0.21x + 0.54x + 0.60x = 4050$
$\Rightarrow x = \frac{4050}{1.35} =$ ₹ 3,000
10. (3) Average marks of 100 students = 40
Total marks = 40 × 100 = 4000
Required correct average
$= \frac{4000 - (83 - 53)}{100} = \frac{3970}{100} = 39.7$

(11-15):

11. (3) I. $a(a+7) = 30$
$\Rightarrow a^2 + 7a - 30 = 0$
$\Rightarrow a^2 + 10a - 3a - 30 = 0$
$\Rightarrow a(a+10) - 3(a+10) = 0$
$\Rightarrow (a-3)(a+10) = 0$
$\Rightarrow a = 3, -10$
II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
$\Rightarrow b = \frac{20}{6} = \frac{10}{3}$
Clearly, $a < b$
12. (1) I. $6a^2 - 32a + 42 = 0$
$\Rightarrow 6a^2 - 18a - 14a + 42 = 0$
$\Rightarrow 6a(a-3) - 14(a-3) = 0$
$\Rightarrow (6a-14)(a-3) = 0$
$\Rightarrow a = \frac{14}{6}, 3$
II. $6b^2 + 25b + 21 = 0$
$\Rightarrow 6b^2 + 18b + 7b + 21 = 0$
$\Rightarrow 6b(b+3) + 7(b+3) = 0$
$\Rightarrow (6b+7)(b+3) = 0$
$\Rightarrow b = \frac{-7}{6}, -3$ clearly $a > b$
13. (4) I. $5a^{15}(a^{-12}) = 640$
$\Rightarrow a^{15} \times a^{-12} = \frac{640}{5}$
$\Rightarrow a^3 = 128 \Rightarrow a = 4\sqrt{2}$
II. $\frac{1}{24}b^{12} = \frac{1}{142}b^{15}$
$\Rightarrow \frac{b^{15}}{b^{12}} = \frac{192}{24} \Rightarrow b^3 = 8$
$\Rightarrow b = +2\sqrt{2}, -2\sqrt{2}$
Clearly, $a > b$
14. (2) I. $20a^2 - 108a + 144 = 0$
$\Rightarrow 5a^2 - 27a + 36 = 0$
$\Rightarrow 5a^2 - 15a - 12a + 36 = 0$
$\Rightarrow 5a(a-3) - 12(a-3) = 0$
$\Rightarrow (5a-12)(a-3) = 0$
$\Rightarrow a = \frac{12}{5}, 3$
II. $25b^2 - 90b + 72 = 0$
$\Rightarrow 25b^2 - 60b - 30b + 72 = 0$
$\Rightarrow 5b(5b-12) - 6(5b-12) = 0$
$\Rightarrow (5b-6)(5b-12) = 0$
$\Rightarrow b = \frac{6}{5}, \frac{12}{5}$
Clearly = $a \ge b$
15. (4) I. $9a^2 + 81a + 162 = 0$
$\Rightarrow 9a^2 + 54a + 27a + 162 = 0$
$\Rightarrow 9a(a+6) + 27(a+6) = 0$
$\Rightarrow (9a+27)(a+6) = 0$
$\Rightarrow a = -\frac{27}{9}, -6 = -3, -6$
II. $7b^2 - 7b - 84 = 0$
$\Rightarrow b^2 - b - 12 = 0$
$\Rightarrow b^2 - 4b + 3b - 12 = 0$
$\Rightarrow b(b-4) + 3(b-4) = 0$
$\Rightarrow (b+3)(b-4) = 0$
$\Rightarrow b = -3, 4$
Clearly, $a \le b$

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: పీజీ డిప్లొమా(క్లౌడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ)
కాల వ్యవధి: 24 వారాలు
కోర్సుల ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
కోర్సు: జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా
విభాగం: బిగ్ డేటా అనలిటిక్స్
కాల వ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగాలు: ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1/ ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్/ జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్
కాల వ్యవధి: 12 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

కాకతీయ విశ్వవిద్యాలయం

వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్యా కేంద్రం- **డిగ్రీ కోర్సుల్లో** ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: బిఏ/ బికాం(జనరల్/ కంప్యూటర్స్)
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు డైరెక్ట్ అడ్మిషన్ ఉంటుంది. ఎటువంటి విద్యార్హత లేని అభ్యర్థులు యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుంది.
వయసు: 18 ఏళ్లు నిండి ఉండాలి
యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష: సెప్టెంబరు 10
దరఖాస్తు ఫీజు: రూ.200
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి దగ్గరలోని స్టడీ సెంటర్‌లో సమర్పించాలి.
దరఖాస్తు చేరడానికి ఆఖరు తేదీ: సెప్టెంబరు 1
వెబ్‌సైట్: www.sdlceku.co.in

ఐఐఎఫ్‌టి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టి)- ఎంబిఏ (ఇంటర్నేషనల్ బిజినెస్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
క్యాంపస్‌లు: న్యూఢిల్లీ, కోల్‌కతా, కాకినాడ (ఆంధ్రప్రదేశ్)
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో మూడేళ్ల డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ఆఖరు ఏడాది చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, రైటింగ్ స్కిల్ అసెస్‌మెంట్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. విదేశీ అభ్యర్థులకు జిమ్యాట్ స్కోరు, ఇంటర్వ్యూ ద్వారా ప్రవేశం కల్పిస్తారు.
రాత పరీక్ష: నవంబరు 26న
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
విదేశీ విద్యార్థులు జిమ్యాట్ స్కోరు సబ్మిట్ చేసేందుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 15
వెబ్‌సైట్: www.iift.edu

ఉద్యోగాలు

ఎన్ఐఇపిఐడి

నెల్లూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చ్యువల్ డిజెబిలిటీస్(ఎన్ఐఇపిఐడి)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ ప్రొఫెసర్స్(మెడికల్ పిఎంఆర్/ స్పెషల్ ఎడ్యుకేషన్), ప్రోస్థటిస్ట్& ఆర్థోటిస్ట్, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, అకౌంటెంట్, ఓరియంటేషన్& మొబైల్ ఇన్‌స్ట్రక్టర్
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.niepid.nic.in

జగన్ పర్యటనను జయప్రదం చేయండి: గంగుల

ఆళ్లగడ్డ: నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి గురువారం నంద్యాలకు వస్తున్నారని, ఆయన పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి, బిజేంద్రారెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని వారి స్వగృహంలో బుధవారం ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికలో వైసీపీ విజయం ఖాయమని అన్నారు. నియోజకవర్గంలోని వైసీపీ ముఖ్య నాయకులు జగన్ పర్యటనలో పాల్గొనాలని కోరారు.

పెద్దమ్మ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



ఆళ్లగడ్డ: మండలంలోని నల్లగట్ల గ్రామంలో పెద్దమ్మ గుడి నిర్మాణానికి గ్రామానికి చెందిన జగన్నాథరెడ్డి, రాజేశ్వరి దంపతులు వేద పండితులతో బుధవారం శంకుస్థాపన చేయించారు. ఆలయ నిర్మాణానికి గ్రామంలో గుడి నిర్మాణానికి అయ్యే ఖర్చును భరిస్తామని అన్నారు. సొంత ఖర్చులతో ఆలయాన్ని నిర్మిస్తామని, గ్రామస్థులు ముందుకు వచ్చి తమ వంతు సహకారాన్ని అందించాలని దంపతులు కోరారు. ఈ గుడిని ఈనెల 11వ తేదిన ఉదయం 6 గంటలకు ప్రారంభించి మరుసటి రోజు 6 గంటల లోపు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పెద్దమ్మ గుడిని 24 గంటల్లోపు నిర్మించాలన్నది పూర్వీకుల ఆశయమని చెప్పారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు తెలిపారు. విగ్రహ ప్రతిష్ఠ అక్టోబర్‌లో చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

వారి సేవలే గెలిపిస్తాయి: మంత్రి

ఆళ్లగడ్డ: తమ అమ్మనాన్నలు భూమా నాగిరెడ్డి, శోభానాగిరెడ్డి, పెద్దనాన్న వీర శేఖరరెడ్డి నంద్యాల, ఆళ్లగడ్డ నియోజకవర్గాల్లో చేసిన సేవలే బ్రహ్మానందరెడ్డిని గెలిపిస్తాయని పర్యాటక మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థిగా భూమా బ్రహ్మానందరెడ్డి బుధవారం నంద్యాలలో నామినేషన్ వేసేందుకు వెళ్లే ముందు వీర శేఖరరెడ్డి, దివంగత బాలిరెడ్డి, భూమానాగిరెడ్డి, శోభానాగిరెడ్డి ఘాట్లకు వెళ్లి నివాళి అర్పించారు. మంత్రి అఖిలప్రియ మాట్లాడుతూ భూమా కుటుంబం ప్రజాసేవకే అంకితమైందని అన్నారు. ఉప ఎన్నికలో నంద్యాల నియోజకవర్గ ప్రజలు తమ అమ్మనాన్నలు చేసిన సేవలను గుర్తుంచుకొని భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ఆమె కోరారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ భూమా నాగిరెడ్డి దంపతులు, భూమా వీర శేఖరరెడ్డి చేసిన సేవలకు గుర్తింపుగా తనను గెలిపించాలని నంద్యాల ఓటర్లను కోరారు. నంద్యాల ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ మార్కెట్ యార్డు చైర్మన్ బీవీ రామిరెడ్డి, భూమా విఖ్యాత రెడ్డి, భూమా మౌనిక, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి అఖిలప్రియ

చిన్నారులకు టై, బెల్టు పంపిణీ

శిరివెళ్ల: గోవిందపల్లె ఐఈఆర్టీ కేంద్రం పరిధిలోని ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు సర్వశిక్షాఅభియాన్ నుంచి మంజూరైన టై, బెల్ట్‌లను మండల విద్యాధికారి మహబూబ్‌బాషా బుధవారం పంపిణీ చేశారు. కేంద్రంలోని 15 మంది చిన్నారులకు టై, బెల్ట్‌లు అందజేశారు. ప్రత్యేక అవసరాలుగల చిన్నారులను గుర్తించి క్రమం తప్పకుండా ఐఈఆర్టీ కేంద్రాలకు వచ్చేలా చూడాలని ఎంఈవో ఆదేశించారు. కార్యక్రమంలో ఐఈఆర్టీ కార్యకర్త శివపార్వతి పాల్గొన్నారు.



పంపిణీ చేస్తున్న ఎంఈవో మహబూబ్‌బాషా

గ్రామ సేవకుడి మృతి

ఉయ్యాలవాడ: మండలంలోని సుద్దమల్ల గ్రామంలో గ్రామ సేవకుడు తలారి నాయుడు (75) మంగళవారం మృతి చెందారు. ఈయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బుధవారం వీఆర్వో దాదాసాహెబ్ మృతుడు కుటుంబానికి సంతాపం తెలిపారు. దహన సంస్కారల కోసం పెద్దకుమారుడు గుర్రప్పకు ప్రభుత్వం నుంచి రూ.15 వేలు ఆర్థిక సాయం అందించారు. నాయుడికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

నాణ్యమైన విద్యనందించండి: ఎంఈవో

రుద్రవరం: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎంఈవో హుసేన్ సాహెబ్ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం మండలంలోని నరసాపురం, రెడ్డిపల్లె, తువ్వపల్లె గ్రామాల్లో పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో పాఠ్యాంశాలపై విద్యార్థులను ప్రశ్నించారు. విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గఫూర్‌బాషా, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈవో

'రూ.60 లక్షలతో కాలువ మరమ్మతులు'

రుద్రవరం: తెలుగుగంగ ప్రధాన కాలువకు రూ.60 లక్షలతో మరమ్మతులు చేయిస్తున్నట్లు టీజీపీ అధికారి విజయ్‌కుమార్ తెలిపారు. మండలంలోని రుద్రవరం సమీపంలో బుధవారం ఆయన పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రూ.60 లక్షలతో తెలుగుగంగ ప్రధాన కాలువలో కొన్ని మరమ్మతులు, కొన్ని కొత్త పనులు చేయిస్తున్నామని తెలిపారు. రిజర్వాయర్ సమీపంలో సైడ్‌వాల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. 21వ బ్లాక్ సమీపంలో ర్యాంపు నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. మరికొన్ని చోట్ల ప్రధాన కాలువకు ఇరువైపులా గోడలకు ప్లాసింగ్ చేయిస్తున్నామని ఆయన తెలిపారు.



పనులను పరిశీలిస్తున్న అధికారి విజయ్‌కుమార్

మన పట్టణంలో..

సినిమాలు

ప్రతాప్:	గౌతమ్‌నంద
భవాని:	ఫిదా
శ్రీరామ మినీ:	వైశాఖం
ఏవీ:	దువ్వాడ జగన్నాథం
రామలక్ష్మి:	బహుబలి-2

మార్కెట్ ధరలు

కూరగాయలు	కిలో(రూ.లలో)
టమోట	60
వంకాయలు	30
బంగాళాదుంప	25
మట్టికాయలు	40
బీన్స్	50
కాకరకాయలు	40
క్యాలిఫ్లవర్	30
బెండకాయలు	35
క్యారెట్	30
క్యాబేజీ	40
ముల్లంగి	30
బీరకాయలు	40
దొండకాయలు	30
బీట్రూట్	40
పచ్చిమిర్చి	60
ఉల్లిగడ్డలు	15
చిక్కుడు కాయలు	40
అల్లం	80

వర్షం కోసం ఈశ్వరుడికి క్షీరాభిషేకం

చాగలమర్రి: మండల కేంద్రంలోని రామలింగేశ్వర ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా బుధవారం వరుణ దేవుడి కరుణ కోసం వేద పండితులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈశ్వరుడికి 108 కలశాలతో క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం చేశారు. వరుణ దేవుడు కరుణించి సమృద్ధిగా పంటలు పండాలని కోరుతూ శివ పార్వతులకు పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

'మొక్కజొన్న సాగులో సస్యరక్షణ తప్పనిసరి'

రుద్రవరం: మొక్కజొన్న పంట సాగులో సస్యరక్షణ తప్పనిసరి అని ఏవో ప్రసాదరావు అన్నారు. బుధవారం మండలంలోని చిన్నకంబలూరు గ్రామంలో రైతులు సాగు చేసిన మొక్కజొన్న, వరి పంటను పరిశీలించారు. మొక్కజొన్నకు పచ్చపురుగు ఆశించిందని రైతులు తెలపగా, పంట రక్షణకు తీసుకోవాల్సి జాగ్రత్తలు వివరించారు. రైతులు వ్యవసాయాధికారులు సూచనలు తప్పకుండా పాటించాలని సూచించారు.

పాఠశాలలకు కోడిగుడ్ల పంపిణీ

ఆళ్లగడ్డ: మండలంలోని పాఠశాలలకు ప్రభుత్వం సరఫరా చేసిన పసుపు రంగులో ఉన్న కోడిగుడ్లను ఎంఈవో శోభా వివేకవతి బుధవారం పంపిణీ చేశారు. మండలంలోని 66 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, ఎయిడెడ్ పాఠశాలలకు 16,533 గుడ్లను అందించినట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు సోమ, బుధ, శుక్రవారాల్లో వీటిని ఇచ్చేలా చూడాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.



కోడిగుడ్లు అందజేస్తున్న ఎంఈవో శోభా వివేకవతి

మండల అభివృద్ధికి కృషి: ఎంపీడీవో

ఆళ్లగడ్డ: మండల అభివృద్ధి కృషి చేస్తామని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో రాముడు అన్నారు. ఎంఈవో శోభా వివేకవతి తదితరులు ఆయనను స్వాగతించారు. ఇటీవల ప్రభుత్వం ఈవోఆర్డీలకు పదోన్నతి కల్పించటంతో ఆయన ఆళ్లగడ్డ ఎంపీడీవోగా బదిలీ పై వచ్చారు. ఎంఈవో ఎంపీడీవోకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎంఈవోను విద్యా విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్య, మండల అభివృద్ధికి సహకరించాలని ఆయన ఎంఈవోను కోరారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ మధూసూదనరెడ్డి, జడ్పీటీసీ చాంద్ బాషా, సాక్షరభారత్ కోఆర్డినేటర్ రామకృష్ణ, కోటకందుకూరు ఎంపీటీసీ బాషా తదితరులు పాల్గొన్నారు.

పూడికతీత పనుల పరిశీలన

చాగలమర్రి: మండలంలోని మల్లేవేముల గ్రామ సమీపంలోగల కేసీ కాలువ పూడికతీత పనులను స్థానిక ఉపాధిహామీ ఏపీవో రామసుబ్బయ్య బుధవారం పరిశీలించారు. మస్టర్లను ఆయన పరిశీలించారు. ఉపాధి హామీ లక్ష్యాలను కూలీలు సాధించాలని సూచించారు. శెట్టివీడు గ్రామ సమీపంలో జరుగున్న పంట కాలువ పనులను పరిశీలించారు. చింతలచెరువు, చాగలమర్రి, ముత్యాలపాడు గ్రామాల్లో పంట సంజీవని పనులు చురుకుగా సాగుతున్నాయని తెలిపారు. 128 పంట సంజీవని పనులు వివిధ దశల్లో ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో ఎఫ్ఏ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తవ్వపల్లెలో వైద్య శిబిరం

రుద్రవరం: మండలంలోని తువ్వపల్లె గ్రామంలో బుధవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో వైద్యాధికారి రామకృష్ణారెడ్డి రోగులకు వైద్య పరీక్షలు చేశారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా ఉండకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్టు హైమావతి, ఏఎన్‌ఎం హైమావతి, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు శ్రేయస్కరం

- పుట్టిన గంటలోపే బిడ్డలకు ముర్రుపాలు
- తల్లిపాల వారోత్సవాలో అంగన్‌వాడీ సిబ్బంది

ఆళ్లగడ్డ: తల్లిపాలు బిడ్డలకు శ్రేష్ఠమని అంగన్‌వాడీ కార్యకర్తలు అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నగర పంచాయతీ పరిధిలోని పడకండ్లలోని 5 కేంద్రాలలో గర్భిణులకు సీమంతం చేశారు. అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు ఇస్తే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని వారు అన్నారు. గర్భిణులకు పౌష్టికాహారం తీసుకుంటే పిల్లలు ఆరోగ్యవంతులుగా పుడతారన్నారు. క్రమం తప్పకుండా వైద్య సిబ్బంది వేసే టీకాలను వేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ లక్ష్మీకాంతమ్మ, నర్సు సరోజమ్మ, అంగన్ వాడీ కార్యకర్తలు తిరుపతమ్మ, నాగేంద్రమ్మ, సాలమ్మ, సుజాత, ఉమా, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

19వ అంగన్‌వాడీ కేంద్రంలో..

పట్టణంలోని 5, 19వ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు, పిల్లలకు అన్నప్రాసన, గర్భిణులకు సీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు గుల్జార్, సుశీలమ్మ, ఏఎన్‌ఎం పద్మావతి, ఆశా వర్కర్లు ఆదిలక్ష్మి, అనంతమ్మ, ఆయాలు పాల్గొన్నారు.

దొర్నిపాడులో..

పుట్టిన పిల్లలకు గంట లోపు ముర్రుపాలు తాపించాలని అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మీదేవి, సరోజినిబాయి సూచించారు. దొర్నిపాడు గ్రామంలోని 1, 4 అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, ఏఎన్‌ఎం స్వప్న, ఆశా వర్కర్ అరుణ, గర్భిణులు పాల్గొన్నారు.

చాగలమర్రిలో..

మండల కేంద్రంలోని చెంచు కాలనీలో చెంచు గర్భిణులకు సామూహిక సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలను బుధవారం అంగన్‌వాడీ వర్కర్లు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కాంట్రాక్టు టీచర్ మీనా, మహిళలు పాల్గొన్నారు.


ఆళ్లగడ్డ పట్టణంలో అన్నప్రాసన


చాగలమర్రిలో సామూహిక సీమంతం


పడకండ్లలో పాల్గొన్న అంగన్‌వాడీ సిబ్బంది


దొర్నిపాడులో ర్యాలీ

పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలి

- ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల జిల్లా ఉపాధ్యక్షుడు అమీర్‌బాషా

ఆళ్లగడ్డ: జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్యకు భారతరత్న అవార్డు ఇవ్వాలని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అమీర్‌బాషా కేంద్రాన్ని కోరారు. పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా పట్టణంలోని అరుణోదయ ప్రాథమికోన్నత పాఠశాలలో వేడుకలను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పింగళి వెంకయ్య జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని భావిభారత పౌరులు దేశాభివృద్ధికి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సాదిక్, ఇమామ్ హుసేన్, ఉసేన్‌బాషా, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.


జెండాను చూపిస్తున్న అమీర్‌బాషా

దాతల సహకారంతో సైకిళ్ల పంపిణీ

ఉయ్యాలవాడ: మండల కేంద్రంలోని బీసీఎస్సార్ ఎయిడెడ్ పాఠశాలలో చదువుతున్న 20 మంది ఆరో తరగతి విద్యార్థులకు దాతల సహాయంతో సైకిళ్లు పంపిణీ చేసినట్లు పాఠశాల కరస్పాండెంట్ బుడ్డా విశ్వనాథరెడ్డి బుధవారం తెలిపారు. దాత నాగేశ్వరరావుతో కలిసి విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల పూర్వవిద్యార్థులైన హరిశంకర్, పుల్లాలయ్య, రమణబాబు, హరిప్రసాదురెడ్డి తమ సొంత డబ్బులతో సైకిళ్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. సైకిళ్లు విరాళంగా ఇచ్చిన పూర్వ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుధాకర్‌రెడ్డి, కొండారెడ్డి, పుల్లారెడ్డి, అబ్దుల్ షకీర్, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

'మానసిక దివ్యాంగులకు ఫిజియోథెరపీ'

శిరివెళ్ల: మండలంలోని మానసిక దివ్యాంగులకు స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఫిజియోథెరపిస్టు ప్రతాప్ బుధవారం ఫిజియోథెరపీ నిర్వహించారు. ప్రత్యేక అవసరాలుగల చిన్నారులకు ప్రతి బుధవారం ఫిజియోథెరపీ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ నిర్వహించటం ద్వారా పిల్లల్లో మార్పులు చోటు చేసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కేంద్రాన్ని మండల విద్యాధికారి మహబూబ్‌బాషా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రులు ఇంటి వద్ద చిన్నారులకు క్రమం తప్పకుండా శిక్షణ ఇస్తే వారిలో మరిన్ని మార్పులు చోటు చేసుకుంటాయని ఎంఈవో సూచించారు. కార్యక్రమంలో ఐఈఆర్టీ కార్యకర్త విజయభారతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


ఫిజియోథెరపీ చేస్తున్న వైద్యుడు ప్రతాప్

'ఆంగ్లభాషపై పట్టు సాధించాలి'

ఆళ్లగడ్డ: విద్యార్థులు ఆంగ్లభాషపై పట్టు సాధించాలని రవీంద్రభారతి పాఠశాల ప్రిన్సిపాల్ స్వరూపారాణి సూచించారు.పట్టణంలోని రవీంద్రభారతి పాఠశాలలో బుధవారం ఇంగ్లీషు క్లబ్ కార్యక్రమం నిర్వహించారు. చిన్నప్పటి నుంచే విద్యార్థులకు ఆంగ్ల భాష ప్రావీణ్యం అవసరమని అన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులతో ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల జోనల్ ఇన్‌చార్జి పవన్‌కిషోర్, డీన్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

రుద్రవరం: మండలంలోని ఎల్లావత్తుల ఉన్నత పాఠశాల, ఎల్లావత్తుల ఉన్నత పాఠశాల, మెయిన్ పాఠశాల, స్పెషల్ పాఠశాలల్లో పని చేస్తున్న 11 మంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లారు. బుధవారం ఎల్లావత్తుల గ్రామస్థులు బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను ఘన సన్మానించారు. ఈ సందర్భంగా మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. రమేష్‌బాబు మద్దూరు, మద్దయ్య కొండ జూటురు, నరసింహయ్య, నాగేషుడు, ఉదయ్‌ప్రేమ్‌కుమార్, బాస్కర్, లక్ష్మీకాంత్‌నాయక్, రాజశేఖర్, ప్రకాష్, శోభన్‌రావులు బదిలీ అయ్యారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ చలమయ్య, సర్పంచ్ భూలక్ష్మి, గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు 90 శాతం పూర్తి: ఏవో

ఉయ్యాలవాడ: ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంటలకు 90 శాతం పంట నమోదు చేశామని వ్యవసాయాధికారి సుధాకర్‌రెడ్డి బుధవారం తెలిపారు. మండలంలో ఖరీఫ్ సాగు విస్తీర్ణం 2,234 హెక్టార్లు కాగా 530 హెక్టార్లలో రైతులు పంటలు సాగు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 421 హెక్టార్ల పంటలను నమోదు చేశామని ఆయన తెలిపారు. పెద్దయమ్మనూరులో బుధవారం ఎంపీఈవో ఇంద్రావతి క్రాప్ బుకింగ్ చేశారు. ఆగస్టు చివరి నాటికి వంద శాతం పంటలను నమోదు చేస్తామని ఆయన అన్నారు.


క్రాప్ బుకింగ్ చేస్తున్న ఎంపీఈవో

'గ్యాస్ సబ్సిడీ ఎత్తివేస్తే పేదలపై భారం'

చాగలమర్రి: గ్యాస్ సబ్సిడీని ఎత్తివేస్తే పేదలపై భారం పడుతుందని బీసీ సంఘం అధ్యక్షుడు మండల లక్ష్మీనారాయణగౌడ్ అన్నారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం దారుణమని ఆ సంఘం కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నెలనెల గ్యాస్ ధర పెంచుతూ సబ్సిడీ ఎత్తి వేయటం అన్యాయమని మండిపడ్డారు. రూ.1000కే గ్యాస్ కనెక్షన్ ఇచ్చి, పొదుపు సంఘాలకు ఉచితంగా గ్యాస్ పంపిణీ చేసి ఇప్పుడు ఇలాంటి నిర్ణయం తీసుకోవడం ఏంటని ప్రశ్నించారు. ఈ నిర్ణయాన్ని కేంద్ర ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో బీసీ సంఘ నాయకులు కృష్ణయ్య, రామతీర్థం, పీరయ్య, లక్ష్మయ్య, బాబు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

'బాలామృతాన్ని సక్రమంగా అందించాలి'

చాగలమర్రి: మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలామృతాన్ని సక్రమంగా అందజేయాలని ఏసీడీపీవో సావిత్రిదేవి ఆదేశించారు. ఆర్సీఎం పాఠశాలలో బుధవారం అంగన్‌వాడీ వర్కర్ల సమావేశం నిర్వహించారు. సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకలోపం ఉన్న పిల్లలను గుర్తించాలని ఆమె సూచించారు. కార్యకర్తలు విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎమ్మార్ వ్యాక్సిన్‌ను పిల్లలందరికీ వేయించేలా సమావేశంలో సూపర్‌వైజర్ దస్తగిరమ్మ, ఆయా గ్రామాల అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏసీడీపీవో సావిత్రిదేవి

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల నుంచి మెయిల్స్, సందేశాలు అందుకుంటారు. పొదుపు పథకాలు, పెట్టుబడులకు ప్రణాళికలు రూపొందిస్తారు. విద్యార్థులకు శుభప్రదం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. గతించిన వ్యక్తులను స్మరించుకుంటారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. వేడుకల్లో పాల్గొంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు ఫలిస్తాయి. కొత్త స్నేహాలు, పరిచయాలు ఆనందం కలిగిస్తాయి.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పరిశ్రమలు, వ్యవసాయరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆస్పత్రులు, హోటల్, ఔషధ రంగా వారు లాభాలు ఆర్జిస్తారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం లభిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. చిన్నారుల విద్యా విషయాలపై దృష్టి సారిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. సాంకేతిక కోర్సుల్లో చేరే వారికి అనుకూల సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): నిత్యావసరాలు, నిర్మాణం, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సహకరం. కుటుంబ వ్యవహారాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఇల్లు సందడిగా ఉంటుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. పెట్టుబడులకు సంబంధించి కీలక సమాచారం సేకరిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, ఉద్యోగాల్లో ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. అదనపు సౌకర్యాలు అందుకుంటారు. ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లకు అవకాశం ఉంది. శ్రమకు తగిన ప్రతిఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): లక్ష్య సాధన కోసం కొత్త పథకాలు రూపొందిస్తారు. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఉన్నత విద్యా విషయాల్లో ఒక నిర్ణయానికి వస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం అవరసరమైన నిధులు సర్దుబాటవుతాయి. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో వేడుకల్లో ఉల్లాసంగా గడుపుతారు. పెట్టుబడులు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వైద్యం, హోటల్, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

కార్పొరేషన్ అదనపు కమిషనర్‌గా రమణారెడ్డి



కర్నూలు(కార్పొరేషన్): మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్‌గా జి.రమణారెడ్డి బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. అమరావతిలోని పురపరిపాలన శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తూ పదోన్నతిపై అదనపు కమిషనర్‌గా నియమితులైనట్లు ఆయన తెలిపారు. 1995లో గ్రూప్-2 బి ద్వారా ఎంపికైన ప్రింటింగ్ అండ్ స్టేషనరీ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించిన రమణారెడ్డి 2000 సంవత్సరం పురపరిపాలన (సీడీఎంఏ) శాఖలో చేరారు. సీనియర్ అసిస్టెంట్‌గా, సూపరింటెండెంట్‌గా అదనపు డైరెక్టర్ పదోన్నతులపై పని చేస్తూ కర్నూలు మున్సిపల్ అదనపు కమిషనర్‌గా నియమితులయ్యారు. ఇక నుంచి తన సేవలు కర్నూలు నగరాభివృద్ధికి, ప్రజల సౌకర్యాల కల్పనకు వినియోగిస్తామని ఆయన తెలిపారు.

6న రక్షాబంధన్‌పై నృత్య రూపక పోటీలు

కర్నూలు(కల్చరల్): నగరంలోని ఎస్వీ సుబ్బారెడ్డి ఫౌండేషన్ సంస్థ నిర్వహిస్తున్న జాతీయ స్థాయి సాంస్కృతిక మేళాలో భాగంగా ఈనెల 6న రక్షాబంధన్ ప్రాముఖ్యతను తెలియజేసే నృత్య రూపక పోటీలు ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాస్ తెలిపారు. అన్నాచెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల మధ్య ఉన్న ప్రేమానురాగాలను తెలియజేసే విధంగా రక్షాబంధన్ సంప్రదాయాలను తెలియజేసే విధంగా ఈ నృత్య రూపక పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జూనియర్స్, సబ్ జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో ఏర్పాటు చేసిన ఈ పోటీల్లో ఆయా విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామని వారు పేర్కొన్నారు. ఔత్సాహిక కళాకారులు పోటీలకు నేరుగా హాజరుకావచ్చని, లేదా ముందుగా తమ పేర్లను స్థానిక శ్రీరామా థియేటర్ పక్కన ఉన్న నైస్ కంప్యూటర్స్ కార్యాలయంలో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. వివరాలకు 9396861308 నెంబరును సంప్రదించాలన్నారు.

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల పరీక్ష ఫీజు చెల్లింపు

కర్నూలు(ఎడ్యుకేషన్): 2017 సంవత్సరం సెప్టెంబర్‌లో జరగబోయే ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు ప్రొఫెషనల్ అడ్వాన్స్‌మెంట్ టెస్ట్, సింపుల్ ఓరియంటేషన్ టెస్ట్, ఆటోమ్యాటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ పరీక్షలకు పరీక్ష ఫీజులు చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి తాహేరాసుల్తానా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. www.bseap.org వెబ్‌సైట్‌లో దరఖాస్తు ఫారాలు లభిస్తాయమన్నారు. పరీక్ష ఫీజు రూ.200 చెల్లించాలన్నారు. ఈనెల 5వ తేదీలోపల పరీక్ష ఫీజును చలనా ద్వారా మాత్రమే కట్టాలన్నారు. ఉపాధ్యాయులు అప్‌లోడ్ చేసిన దరఖాస్తు ఫారాలు ఒరిజినల్ చలానాతో ఈనెల 10వ తేదీలోగా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు. అనంతరం వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవని డీఈవో తెలిపారు.

కార్పొరేట్ కళాశాలలకు ఎంపికైన

విద్యార్థుల సర్టిఫికెట్ల పరిశీలన



విద్యార్థుల సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న అధికారులు

కర్నూలు(ఎడ్యుకేషన్): స్థానిక రాజ్‌విహార్ సెంటర్‌లోని అంబేద్కర్ భవనంలో బుధవారం కార్పొరేట్ ఉచిత విద్యకు ఎంపికైన విద్యార్థుల సర్టిఫికెట్లను సాంఘిక సంక్షేమశాఖ ఉప సంచాలకుడు ప్రసాద్‌రావు పరిశీలించారు. సాంఘిక సంక్షేమశాఖ ద్వారా ఇంటర్, కార్పొరేట్ ఉచిత విద్య రెండో విడత ద్వారా 86 మంది ఎంపికయ్యారు. ఇందులో 17 మంది విద్యార్థులు మాత్రమే ధ్రువపత్రాల పరిశీలనకు హాజరయ్యారు. మొదటి రోజు గైర్హాజరైన వారు గురువారం సాంఘిక సంక్షేమశాఖ కార్యాలయానికి వచ్చి ధ్రువపత్రాలను పరిశీలించుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి ప్రకాశ్‌రావు, ఏఎస్‌డబ్ల్యూవో రవీంద్రనాథ్ రెడ్డి, సూపరింటెండెంట్ మల్లికార్జున పాల్గొన్నారు.

ఆదోని వ్యవసాయ మార్కెట్ ధరలు

సరుకు	వచ్చినది(కింటాళ్లు)	కనిష్ఠ ధర	గరిష్ఠ ధర
పత్తి	555	3211	5573
వేరుశనగ	5	4129	4129
ఆముదం	1	3511	3511

పెయిడ్ ఆర్టికల్స్‌ను గమనించండి : కలెక్టర్



ఎంఎంసీ కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

కర్నూలు(కలెక్టరేట్): నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో పోటీ చేస్తున్న అభ్యర్థుల పెయిడ్ న్యూస్ క్లిప్పింగులను గుర్తించాలని కలెక్టర్ సత్యనారాయణ ఎంఎంసీ కమిటీ సభ్యులకు సూచించారు. బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మీడియా సర్టిఫికెట్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. కమిటీ సభ్యులు, జాయింట్ కలెక్టర్-2 రామస్వామి, సమాచార ఉప సంచాలకుడు సుకుమార్, కేంద్ర ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి శివహరినాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు సంబంధించి ఏవైనా రోజువారి దినపత్రికల్లో ప్రచురితమైన వార్తలను గమనించి సంబంధిత క్లిప్పింగులను రిటర్నింగ్ అధికారికి పంపాలని కమిటీ సభ్యులకు సూచించారు. అలాగే అడ్వర్‌టైజ్‌మెంట్లకు సంబంధించి వివరాలను కూడా ఎన్నికల వ్యయ కమిటీకి పంపాలని ఆయన ఆదేశించారు.

రేపు సామూహిక వరలక్ష్మి వ్రతాలు

శ్రీశైలం: శ్రీశైలదేవస్థానం శ్రావణ మాసోత్సవాలను పురస్కరించుకుని రెండో శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మి వ్రత పూజలు నిర్వహిస్తోంది. భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల ఉభయదేవాలయ ప్రాంగణంలోని కల్యాణ మండపం, అలంకార మండపాల్లో ముత్తైదువ మహిళాభక్తులచే సామూహిక వరలక్ష్మి వ్రతాలను అర్చక, వేద పండితులు సంప్రదాయబద్ధంగా జరిస్తారు. ఈ వ్రతాచరణ సేవల్లో పాల్గొనే ముత్తైదువ భక్తులు గురువారం సాయంత్రం 5గంటల్లోగా శ్రీశైలప్రభ విభాగ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని అధికారులు ప్రకటించారు. సామూహిక వరలక్ష్మి వ్రతపూజల్లో పాల్గొనే మహిళలకు దేవస్థానం అమ్మవారి శేష వస్త్రాలుగా రవికె, పూజలు, గాజులు, ప్రసాదంతోపాటు శ్రీశైలప్రభ మాససంచిక, కైలాసకంకణాలను ఉచితంగా అందజేస్తుంది. వ్రత పూజల అనంతరం స్వామిఅమ్మవార్ల దర్శనానికి అనుమతించి తదుపరి దేవస్థాన అన్నదాన మందిరంలో భోజన సదుపాయం కల్పిస్తుంది. భక్తుల్లో సనాతన ధర్మంపై అవగాహన పెంపొందించడంలో భాగంగా దేవస్థానం ఏటా శ్రావణ మాసంలో భక్తులకు సామూహిక వరలక్ష్మి వ్రతాచరణ కార్యక్రమాన్ని చేపడుతుండడం విశేషం. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఈవో భరత్‌గుప్తా కోరారు.

అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

శ్రీశైలం: శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల నిత్యాన్నదాన పథకానికి బుధవారం గుంటూరుకు చెందిన కె.శ్రీనివాసరావు రూ.లక్ష విరాళం సమర్పించారు. ఈ మేరకు సదరు భక్తుడు స్వామి అమ్మవార్ల సేవానంతరం విరాళం మొత్తాన్ని డొనేషన్ కార్యాలయ అధికారి మధుసూదన్‌రెడ్డికి అందజేశారు.



విరాళం అందజేస్తున్న భక్తులు

జిల్లా పర్యాటక మండలి సభ్యుడిగా పత్తి ఓబులయ్య

కర్నూలు(కల్చరల్): జిల్లా పర్యాటక మండలి సభ్యుడిగా కర్నూలుకు చెందిన సీనియర్ రంగ స్థల నటుడు, దర్శకుడు పత్తి ఓబులయ్యను నియమించారు. ఈమేరకు బుధవారం లేఖ అందినట్లు ఓబులయ్య పేర్కొన్నారు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి గాను మండలి అనేక సూచనలు చేయండతోపాటు, దశల వారీగా పర్యాటకులను ఆకట్టుకునే కార్యక్రమాలు చేపడుతోంది. మండలికి అధ్యక్షుడిగా జిల్లా కలెక్టర్, కన్వీనర్‌గా జిల్లా పర్యాటక శాఖ అధికారి బాధ్యత వహిస్తుండగా, సభ్యులుగా వివిధ రంగాలకు చెందిన వారిని ఎంపిక చేశారు. పత్తి ఓబులయ్యతో పాటు ఆదోనికి చెందిన విట్టా రమేష్, నంద్యాలకు చెందిన రఘువీర్, కర్నూలుకు చెందిన కె.కృష్ణన్న సభ్యులుగా ఎంపికయ్యారు.

కర్నూలు సినిమాగైడ్

ఆనంద్ సినీ కాంప్లెక్స్: గౌతమ్‌నంద, ఫిదా, ముబారకన్, మున్నా మైకెల్, బాహుబలి-2, డీజే దువ్వాడ జగన్నాథం, **శ్రీరామ:** దండుపాలెం 2 **రాజ్:** గౌతమ్‌నంద, **వెంకటేష్ కాంప్లెక్స్:** శమంతకమణి, నిన్నుకోరి, పటేల్ సర్, **భరత్ కాంప్లెక్స్:** ముబారకన్, మున్నామైకల్, వాసుకి **విక్టరీ:** వైరస్

ఫన్ టైమ్

దారి కనుక్కోండి



ఔనా!

బంగారం నిల్వలు ఎక్కువగా ఉన్న దేశాల్లో భారతదేశ స్థానం 11.



చెప్పగలరా?

సూదిలో ఉన్నా కానీ దూదిలో లేను
చరణంలో ఉన్నా కానీ మరణంలో లేను
నరంలో ఉన్నా కానీ వరంలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?



ప్రతి వంద మందిలో..


ప్రపంచంలో ప్రతి విషయమూ వింతే. మనుషుల రంగు నుంచి తినే తిండి దాకా అన్నింటి గురించి అందరికీ ఆసక్తే. ప్రపంచంలో ఎన్ని ప్రాంతాల్లో విద్యుత్ వెలుగులు ఉన్నాయి? ఎంతమంది కాలేజీ విద్యను అభ్యసిస్తున్నారు? కంప్యూటర్లు ఎంతమంది కలిగి ఉన్నారు?

ప్రపంచాన్ని ఓ గ్రామంగా ఊహించుకుంటే..
అందులో ఉన్నది ఓ వంద మంది అయితే..



మేని ఛాయ (స్కిన్ కలర్)

తెలుపు - 30
తెలుపు రంగు కాకుండా - 70




జాతీయత

ఆసియన్లు - 61
యూరోపియన్లు - 12
ఆఫ్రికన్లు - 13
ఉత్తర/ దక్షిణ అమెరికన్లు - 13
ఆస్ట్రేలియా, పసిఫిక్ ఐలాండ్స్ వాసులు - 1



కంప్యూటర్

సిస్టమ్ కలిగి ఉన్నవాళ్లు - 7
లేని వాళ్లు - 93



విద్య

కాలేజీ విద్య అభ్యసిస్తున్న వారు - 1
హైస్కూలింగ్‌తో ఫుల్‌స్టాప్ పెట్టినవాళ్లు - 99



హెచ్ఐవీ

(హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్)
సోకిన వాళ్లు - 1
హెచ్ఐవీ లేనివాళ్లు - 99



ఆహారం

స్థూలకాయం(ఓవర్ వెయిట్) - 15
ఎప్పుడూ సంపూర్ణంగా తినేంత ఆహారం ఉన్నోళ్లు - 30
తినడానికి కొరత ఉండేవాళ్లు, కొన్ని సమయాల్లో అసలు ఆహారం దొరకనివాళ్లు - 50
పోషకాహారం లోపంతో ఉన్న వాళ్లు - 20
ఆకలితో అలమటించి మరణించే వారు - 1



స్వేచ్ఛ

స్వాతంత్ర్యంగా ఉన్నోళ్లు - 52
స్వేచ్ఛగా మాట్లాడలేని వాళ్లు - 48
(చిత్రవధ, జైలు శిక్ష, మరణ శిక్ష వంటి కారణాలతో వీళ్లు సరిగా మాట్లాడలేరు)


అక్షరాస్యత

అక్షరాస్యులు - 86
నిరక్షరాస్యులు - 14




విద్యుత్

విద్యుత్ ఉన్న ప్రాంతాలు - 76
కరెంటు లేని ప్రాంతాలు - 24




లైంగికత



మహిళలు - 52
పురుషులు - 48

నవ్వుల్ నవ్వుల్



వీరేందర్ : నేను ఏడాదికోసారి కచ్చితంగా రక్తదానం చేస్తాను రా!

మిస్టర్ మేధావి : దానికి అంత గొప్పగా చెప్పుకుంటున్నావా? నేనైతే ప్రతిరోజూ చేస్తాను ఏమనుకున్నావో!

వీరేందర్ : అలా ఎలా చేస్తావు రా?

మిస్టర్ మేధావి : నేను చేసేది దోమలకు రా!

వీరేందర్ : !!!!!!!!!!

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. గంభాభూ ▸ ....
2. లఆశ్యం ▸ ....
3. మాదంప్ర ▸ ....

మీకుతెలుసా?

రోజూ మనదేశంలో తిరిగే రైళ్ల సంఖ్య దాదాపుగా 12,000




జవాబులు

చెప్పగలరా? : సూచన జంతర్ మంతర్ : 1. భూభాగం 2. ఆలస్యం 3. ప్రమాదం

రంగులు వేయండి



బొమ్మ గీయండి



పదాలు కనుక్కోండి

M	B	C	R	I	B	V	S	K	U	F	R	D
V	O	U	P	E	G	E	Z	K	L	U	A	K
E	N	T	Z	M	L	A	L	W	R	T	N	O
J	E	E	R	V	W	T	A	I	T	F	J	N
A	S	L	C	E	G	R	T	N	M	O	G	M
M	I	G	R	V	C	Y	A	A	W	S	Q	I
K	E	Y	P	I	K	N	P	X	R	N	R	Z
E	L	G	G	I	G	L	U	E	Z	U	Q	A
R	A	A	J	E	K	J	P	O	I	G	Q	U
U	B	J	R	U	N	A	Y	O	B	G	E	Q
C	O	P	A	C	I	F	I	E	R	R	L	A
H	R	L	I	D	G	M	Y	F	W	E	M	W
Y	B	A	B	O	T	T	L	E	J	E	D	G

BABY	CUTE	PREGNANT
BOTTLE	DIAPERS	PACIFIER
BOUNCER	GIGGLE	RATTLE
BOY	GIRL	SMILE
CRAWL	LABOR	SNUGGLE
CRIB	ONESIE	SOFT

మళ్లీ విద్యుత్ అంతరాయం

- పెద్దాసుపత్రిలో తీరని వెత
- ప్యానల్ బోర్డులో ఎలుక..
- షార్ట్ సర్క్యూట్‌తో విద్యుత్ కోత



బూత్ బంగ్లాలో ఓటీ వద్ద సెల్‌ఫోన్ వెలుతురులో చికిత్స చేస్తున్న వైద్యులు



ఆర్థో విభాగంలో తిరగని ఫ్యాన్లు

కర్నూలు(హాస్పిటల్): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో విద్యుత్ అంతరాయం సమస్య తీరలేదు. గత నెల 21 నుంచి ఈ సమస్య ఆసుపత్రిని వెన్నాడుతోంది. బుధవారం కూడా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగింది. ఉదయం రేడియాలజీ విభాగం వద్దనున్న ప్యానల్ బోర్డులోకి దూరిన ఎలుక షార్ట్ సర్క్యూట్‌తో మృతి చెందింది. దీని వల్ల ఏఎంసీ, క్యాజువాలిటీ, ఎం1, ఎం2, ఎం3, ఎం6, ఓపీ కేంద్రాలు, బ్లడ్ బ్యాంక్‌లో విద్యుత్ అంతరాయం కల్గింది. 15 నిమిషాలు కరెంట్ పోవడంతో రోగులు ఇబ్బంది పడ్డారు.

బూత్ బంగ్లాలో..

పవర్‌స్టేషన్‌కు సరఫరా అయ్యే విద్యుత్‌లో హెచ్‌డీ ఫీజు పోవడంతో ఆసుపత్రిలో కరెంటు కష్టాలు తప్పలేదు. ఉదయం దాదాపు 11 గంటల సమయంలో కరెంట్ సరఫరా నిలిచి పోయింది. బూత్ బంగ్లాలో ఓటీలో శస్త్రచికిత్సలకు కొంత ఇబ్బందిపడ్డారు. వైద్యులు, పీజీ వైద్య విద్యార్థులు సెల్‌ఫోన్‌ల సహాయంతో చికిత్సలు అందించారు. దాదాపు అరగంట సేపు విద్యుత్ అంతరాయం వల్ల బూత్‌బంగ్లా ఉక్కపోతతో అల్లాడిపోయారు.

హామీల అమలేవీ..?

గత నెల 21, 23 తేదీల్లో విద్యుత్ అంతరాయంపై కలెక్టర్ సత్యనారాయణ, డీఎంఈ సుబ్బారావు తనిఖీ చేశారు. అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డారు. అధికారులకు షోకాసు నోటీసులు ఇచ్చారు. అండర్ గ్రౌండ్ వైరింగ్ వేస్తామని, విద్యుత్ సమస్యలు రాకుండా పాతబడిన కరెంటు వైర్లు, జంపర్లు మారుస్తామని మంత్రి, కలెక్టర్, డీఎంఈ హామీ ఇచ్చారు. అయినా ఫలితం కనిపించడం లేదు. తక్షణమే కరెంట్ సమస్యలను పరిష్కరించాలని రోగులు కోరుతున్నారు.

ఉక్కపోతతో ఇబ్బంది పడ్డా

ఉదయం బూత్ బంగ్లాలో అరగంట సేపు కరెంట్ పోయింది. ఉక్కపోతతో ఒళ్లంతా చెమటలు పడ్డాయి. కరెంట్ పోకుండా అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలి.

- కేశవరెడ్డి, రోగి, గుడిపాడు గ్రామం

రాఘవరాయా..!



స్నానాల ఘాట్ వద్ద నిలిచిన మురుగు నీరు



నిలిచిన నీటిలో స్నానాలు చేస్తున్న భక్తులు



అరుబయటే బట్టలు మార్చుకుంటున్న మహిళలు

- మంత్రాలయంలో భక్తుల కష్టాలు
- 6 నుంచి స్వామివారి 346వ ఆరాధనోత్సవాలు
- భక్తులకు తప్పని మురుగునీటి పుణ్యస్నానాలు
- ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏవీ?

మంత్రాలయం: మంత్రాలయంలో భక్తులు తీరని కష్టాలు పడుతున్నారు. తుంగభద్ర నది అడుగంటిపోవడంతో వేలాది మంది భక్తులకు పుణ్య స్నానాలు కరువయ్యాయి. నదిలో అక్కడక్కడ నిలువ ఉన్న నీటి గుంటల్లో స్నానం చేయడంవ వల్ల పుణ్యం రాకపోయినా రోగాలు గ్యారెంటీగా వస్తాయని భక్తులే అంటున్నారు. మఠం, లాడ్జీల నుంచి మురుగునీరంతా తుంగభద్ర నదిలో కలుస్తోంది. నీటి ప్రవాహం లేకపోగా మురుగు కలుస్తున్నందు వల్ల నది పరిస్థితి దుర్భరంగా తయారైంది. ఈ నేపథ్యంలో 6వ తేదీ నుంచి 12 వరకు మఠంలో రాఘవేంద్రస్వామి 346 సప్త ఆరాధనోత్సవాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి వచ్చే వేలాది మంది భక్తులకు క్షేత్రంలో కనీస ఏర్పాట్లు లేవు.

అడుగంటిన తుంగభద్ర నది

భక్తులు పుణ్యస్నానాలు చేయడానికి తుంగభద్ర నదిలో నీరు లేదు. ఈ ఏడాది వర్షాలు ఆశాజనకంగా లేకపోవడంతో తుంగభద్ర నది అడుగంటిపోయింది. నదిలో దాదాపు కిలోమీటరు వెళ్తే గాని స్నానం చేయడానికి కలుషిత నీరైనా దొరకడం లేదు. వృద్ధులు, చిన్నారులు నదిలో అంత దూరం నడిచి వెళ్లి స్నానాలు చేయడం కష్టమే. స్నానాల ఘాట్ వద్ద మురుగునీరు నిలిచిపోవడంతో ఆ ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతోంది. ఆ ప్రాంతానికి వెళితే భక్తులు తప్పనిసరిగా ముక్కులు మూసుకోవాల్సిందే. స్నానాల ఘాట్ వద్ద షవర్ బాత్‌లు ఏర్పాటు చేసినా వాటిలో ఎప్పుడు నీరు వచ్చేదీ చెప్పలేం. మఠానికి కోట్లాది రూపాయలు వస్తున్నా సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమైయ్యారని భక్తులు విమర్శిస్తున్నారు.

మహిళలకు తప్పని కష్టాలు

తుంగభద్ర నదిలో స్నానం చేశాక మహిళా భక్తులు బట్టలు మార్చుకునేందుకు తాత్కాలిక షెడ్లను కూడా ఇప్పటి వరకు మఠం అధికారులు ఏర్పాటు చేయలేదు. ఆరాధనోత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు వస్తారు. ఇలాంటి ఏర్పాలు కూడా చేయకపోతే ఎలా అని భక్తులు విమర్శిస్తున్నారు.

పరిసరాల ఆపరిశుభ్రత :

మఠం పరిసరాల్లో ఆపరిశుభ్రత నెలకొనింది. నదితీరంలో, అన్నపూర్ణ భోజనశాల వద్ద ఆపరిశుభ్రత నెలకొనడంతో ఆ ప్రాంతమంతా దుర్గంధం వెదజల్లుతోంది. నదితీరంలో దుకాణాల వెనుక భాగంలో ఉన్న వాహనాలు నిలిపే స్థలంలో పందులు విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి.

వ్యాపారాలు నిలిచిపోయాయి



నదిలో నీరు లేకపోవడం వల్ల ఇటువైపు భక్తులు రావడం లేదు. దీంతో వ్యాపారాలు పూర్తిగా నిలిచిపోయాయి. ఇప్పటికే దుకాణాలు ఖాళీ చేసి వెళ్లిపోతున్నారు. నదిలో నీరు ఉంటేనే మాకు వ్యాపారం.

- వెంకటేష్, వ్యాపారి

మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

మంత్రాలయంలో భక్తుల కోసం మెరుగైన సౌకర్యాలు కల్పించాలి. నదిలో నీరు లేకపోవడంతో దాదాపుగా కిలోమీటరు మేర నడిచి వెళ్లాల్సి వచ్చింది. అక్కడా నీరు వాసన వస్తున్నాయి.

- మంజునాథ, గుల్బర్గా భక్తుడు



'బ్రాహ్మణ భారతి పథకానికి దరఖాస్తు చేసుకోవాలి'

ఆదోని(అగ్రికల్చర్): బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా అమలవుతున్న భారతి పథకానికి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని నియోజకవర్గ ఏబీసీ బ్రాహ్మణ కో ఆర్డినేటర్ గరుడాద్రి దత్తాత్రేయశర్మ బుధవారం తెలిపారు. బ్రాహ్మణ పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఈ నెలాఖరి వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే వెసలుబాటు కల్పించిందని తెలిపారు. క్రెడిట్ సొసైటీ ద్వారా దరఖాస్తులు, రసీదులను కో ఆర్డినేటర్ ద్వారా డబ్బులు చెల్లించి రసీదు పొందాలని ఆయన తెలిపారు.

తొలగని ట్రాఫిక్ ఇబ్బందులు

ప్రధాన రహదారుల మధ్య బారికేడ్లు

అడ్డంగా ఆటోల పార్కింగ్

కనిపించని ట్రాఫిక్ పోలీసులు


రోషన్‌లాడ్జి కూడలిలో ఏర్పాటు చేసిన బారికేడ్లు

ఆదోని టౌన్: పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు పెరిగిపోయాయి. వాహనాల్లోనే కాదు.. ప్రధాన రహదారులలో నడుచుకుంటూ వెళ్లడం కూడా గగనంగా మారింది. ప్రధాన రోడ్లలో చీటికి మాటికి ఏర్పడుతున్న ట్రాఫిక్ జామ్‌తో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి ప్రతి రోజూ 200 దాక ఆటోలు పట్టణంలో రాకపోకలు సాగిస్తుండడంతో ట్రాఫిక్ ఇబ్బందులు మరింతగా పెరిగిపోయాయి. ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు పోలీసులు రోషన్‌లాడ్జి, శ్రీనివాసభవన్ ప్రాంతాల్లోని కూడళ్లలో బారికేడ్లను ఏర్పాటు చేయడంతో ప్రజల ఇబ్బందులు మరింతగా పెరిగిపోయాయి. వీబీఎస్ సర్కిల్ నుంచి పాతబస్టాండ్ వరకు ఎక్కడా మలుపు తిరిగే అవకాశం లేకుండా ఏర్పాటు చేసిన బారికేడ్లతో చుట్టూ తిరిగి రావడానికి ప్రజలు బేజారు పడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రధాన రహదారిపై ఆటోలు అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తున్నా నివారించడానికి ట్రాఫిక్ పోలీసులు ఎక్కడా కనిపించరు. ప్రజలకు ఇబ్బందిగా ఉన్న బారికేడ్లను తొలగించి గ్రామాల నుంచి పట్టణానికి రాకపోకలు సాగిస్తున్న ఆటోలను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామీణ ఆటోలను పట్టణ పొలిమేరలోనే నిలిపివేస్తామని గతంలో పోలీస్ అధికారులు చెప్పిన మాటలు ఆచరణకు నోచుకోలేదు. పట్టణంలో ఎంఎం రోడ్డు, పీఎన్ రోడ్లలో వన్‌వేలను కట్టుదిట్టంగా అమలు చేస్తూ ప్రధాన రోడ్లలో ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.


ప్రధాన రహదారి పక్కన నిలిపిన ఆటోలు

ట్రాఫిక్ పోలీసుల సంఖ్య పెంచాలి

సుమారు 2లక్షల జనాభా ఉన్న పట్టణంలో జనాభాకు తగ్గ ట్రాఫిక్ పోలీసులు లేరు. చాలాకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ట్రాఫిక్ పోలీసుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉంది. ట్రాఫిక్ నియంత్రణకు హోంగార్డులను, కళాశాలలకు చెందిన ఎన్‌సీసీ విద్యార్థులను వినియోగించుకోవడం ఎంతో అవసరం.



- అప్పుర్‌బాషా, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

వన్‌వేల అమలు చేయాలి



పట్టణంలో రద్దీగా ఉండే ఎంఎం రోడ్డు, పీఎన్ రోడ్లలో గతంలో వన్‌వేల అమలుతో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉండేది. ప్రస్తుతం వన్‌వేల అమలుపై పోలీసులు దృష్టి సారించక పోవడంపై రహదారులలో ప్రజలు నిత్యం ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తోంది. వన్‌వేల అమలు అడపాదడపా కాకుండా ప్రతి రోజు అమలు చేస్తే సమస్యలు తొలగిపోయే అవకాశం ఉంది.

- విజయకృష్ణ, బీజేపీ నగర ప్రధాన కార్యదర్శి

రెండు రోజులుగా నిలిచిన

మధ్యాహ్న భోజన పథకం


ఇంటి నుంచి తెచ్చుకున్న క్యారియర్‌లో భోజనం చేస్తున్న విద్యార్థులు

హాలహర్వి: మండలంలోని గూళ్యం ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం లేక విద్యార్థులు ఆకలితో విలవిల్లాడిపోయారు. గత రెండు రోజులుగా బియ్యం లేవని వంట ఏజెన్సీలు వంట చేయడమే మానేశారు. దీంతో పాఠశాలకు చెందిన 620మంది విద్యార్థులు కొంత మంది మధ్యాహ్న భోజనం లేక మరికొంత మంది ఇంటి నుంచి తెచ్చుకొని భోజనం చేసుకోవాల్సిన దుస్థితి నెలకొంది. కాని స్థానిక విద్యాధికారులు మాత్రం దృష్టి సారించలేదు. ఈ విషయాన్ని సంబంధిత ప్రధానోపాధ్యాయుడు కబీర్‌ను వివరణ కోరగా రేషన్ బియ్యం రాలేకపోవడం వల్లే మధ్యాహ్న భోజనం ఏజెన్సీలు చేయడం లేదని, ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తీసుకెళ్లామని చెప్పారు. గురువారం నుంచి మధ్యాహ్న భోజనం నిర్వహణ జరిగేలా చూస్తామని చెప్పారు.

'బీజేపీలోనే మైనార్టీలకు ప్రాధాన్యం'

ఆదోని టౌన్: బీజేపీలోనే మైనార్టీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారని బీజేపీ యువ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కునిగిరి నీలకంఠ అన్నారు. బుధవారం బీజేపీ కార్యాలయం లోటస్‌పాండ్‌లో పార్టీ నగర అధ్యక్షుడు కునిగిరి నాగరాజు ఆధ్వర్యంలో బీజేపీ మైనార్టీ మోర్చా కార్యవర్గం ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నయిరోషిని యోజన, నయిమంజిల్ యోజన, సీఖో ఔర్ కమావో పథకాలను మైనార్టీల సంక్షేమం కోసమే ప్రకటించారన్నారు. మైనార్టీ మోర్చా నగర అధ్యక్షుడిగా ఎంపికైన షేక్ హుసేన్ మాట్లాడుతూ దేశంలో మైనార్టీల కోసం ఇంత వరకు ఏ రాజకీయ పార్టీ కూడా పూర్తి స్థాయిలో కృషి చేయలేదన్నారు. మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా ఫ్రాన్సిస్, ఉపాధ్యక్షుడిగా షేక్‌దివాన్‌షరీఫ్, కార్యదర్శులుగా షేక్ మహమ్మద్‌గౌస్, షేక్ షబ్బీర్, షేక్ మహమ్మద్ ఇస్మాయిల్, ఆలంబాషా, సోను, జిలాన్‌బాషా, నబీరసూల్, మస్కిన్‌లు ఎంపికకాగా బీజేపీ నాయకులు వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి విజయకృష్ణ, కార్యదర్శి జిందేసాయి, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి వినీతాగుప్తా పాల్గొన్నారు.

బీసీ సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా దస్తగిరి నాయుడు


ఆర్. కృష్ణయ్య నుంచి నియామక పత్రాన్ని అందుకుంటున్న దస్తగిరి నాయుడు

ఆదోని(అగ్రికల్చర్): ఆదోని పట్టణానికి చెందిన దస్తగిరి నాయుడికి ఆంధ్రప్రదేశ్ బీసీ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గంలో చోటు లభించింది. బుధవారం హైదరాబాద్ బీసీ భవన్‌లో జరిగిన సమావేశంలో జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య పట్టణానికి చెందిన దస్తగిరి నాయుడుని రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా దస్తగిరి నాయుడు మాట్లాడుతూ బీసీల రాజ్యాధికారం కోసం పోరాడుతామని అన్నా రు. 5, 6, 7వ తేదీలలో చలో ఢిల్లీ కార్యక్రమానికి బీసీలంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు. తనను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించిన జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు ధనుంజయాచారికి కృతజ్ఞతలు తెలిపారు.

సినిమాగైడ్

ఆదోని

సత్యం	: ఫిదా
శివం	: దండుపాళ్యం
రాజ్	: వైశాకం
రాజశ్రీ	: మున్నామైఖెల్(హిందీ)
ద్వారకా	: ఫిదా
ద్వారకాశ్రీ	: మరకతమణి
మినీ ద్వారకా	: డీజే దువ్వాడ జగన్నాథం
సాయిబాబా	: నిన్నుకోరి
ప్రభాకర్	: బాహుబలి-2

ఆదోని రైతు బజార్‌లో కూరగాయల ధరలు (కిలో)

టమోటా రూ.46, వంకాయలు రూ.38, బెండకాయ రూ.26, పచ్చిమిరప రూ.38, కాకరకాయ రూ.24, బీరకాయలు రూ.26, క్యాలిఫ్లవర్ రూ.34, క్యాబేజీ రూ.16, క్యారెట్ రూ.60, దొండకాయ రూ.34, ఆలుగడ్డలు రూ.16, ఉల్లిగడ్డలు రూ.20, చౌళేకాయలు రూ.25, దోసకాయ రూ.24, సొరకాయ రూ.10, బీట్‌రూట్ రూ.34, బీన్స్ రూ.45, చిక్కుడుకాయలు రూ.34, ముల్లంగి రూ.24, నేతబీరకాయ రూ.16, దొండ మిరపకాయ రూ.56, అనపకాయ రూ.50, అల్లం రూ.28, గన్నిగడ్డ రూ.24లు పలికాయి.

వర్షం కోసం శ్రీశైలానికి పాదయాత్ర


పాదయాత్రగా బయలుదేరుతున్న గ్రామస్తులు

ఆస్పరి: మండలంలోని ములుగుందం గ్రామానికి చెందిన వంద మంది శివభక్తులు బుధవారం శ్రీశైలానికి వర్షం కోసం పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామంలోని దస్తగిరయ్యస్వామి, ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిపించారు. వంద మంది భక్తాదులు శ్రీశైలానికి వారం రోజుల వ్యవధిలో వెళ్లి తిరిగి గ్రామానికి చేరుకుంటారు. శ్రీశైలం నుంచి తెచ్చిన పాతాళగంగ నీటితో గ్రామంలోని ఆలయాలలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిపిస్తారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై నిర్లక్ష్యం తగదు: సీపీఎం


ఎంఈ విశ్వనాథ్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

ఆదోని(అగ్రికల్చర్): పట్టణంలోని ఆయా కాలనీలలో నెలకొన్న పారిశుధ్యంపై పురపాలక శాఖ నిర్లక్ష్యం తగదని సీపీఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, నాయకులు ఈరన్న, పీఎస్ గోపాల్ అన్నారు. బుధవారం పురపాలక శాఖ కార్యాలయంలో ఎంఈ విశ్వనాథ్‌ను కలిసి శంకర్‌నగర్‌లో నెలకొన్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణానికి శంకర్‌నగర్ శివారు ప్రాంతం కావడంతో రోడ్లు, డ్రైనేజీలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వందల కుటుంబాలు ఉన్నాయని, వారు సమస్యలతో సతమతమవుతున్నట్లు ఎంఈ దృష్టికి తీసుకొచ్చారు. ఎన్నో సార్లు ప్రజాదర్బార్‌లో విన్నవించినట్లు తెలిపారు. ఇప్పటికైనా కాలనీ సమస్యలను పరిష్కరించి డ్రైనేజీలు, పారిశుధ్య పనులను చేపట్టి వంకకు రక్షణ గోడ నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో కాలనీవాసులు పంపన్న, మల్లయ్య, నారాయణ, మురళి, మహిళలు పాల్గొన్నారు.

'విద్యారంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే'


మాట్లాడుతున్న ఎంటీఎఫ్ నాయకుడు నాగరాజు

ఆదోని(అగ్రికల్చర్): విద్యారంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందని మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్, పట్టణ కన్వీనర్ నాగరాజు అన్నారు. బుధవారం నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో ఎంటీఎఫ్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియాన్ని వ్యతిరేకిస్తూ ఫ్యాప్టో నాయకులు ధర్నాలు చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రస్తుతం గ్లోబలైజేషన్ కాలంలో మాతృభాషను నిర్లక్ష్యం చేయకుండానే ఆంగ్ల మాధ్యమానికి ప్రాధాన్యం గుర్తించి భవిష్యత్తులో విద్యార్థుల ఉపాధి అవకాశాలను పెంపొందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో ఎంటీఎఫ్ నాయకులు ముజాహిద్దీన్, కోటన్న, అనిల్‌కుమార్, జయశ్రీ, చంద్రమౌళి, నాగరాజు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలి: ఏవో

హాలహర్వి: ఖరీఫ్‌లో అనుకూలమైన వర్షాలు కురవక పోవడం వల్ల రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవాలని వ్యవసాయాధికారి షేక్షావలి అన్నారు. బుధవారం ఆయన చింతకుంట గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రైతులు పత్తి, మిరప పంటలు వేసి నష్టపోకుండా సజ్జ, జొన్న, కొర్ర వంటి పంటలను సాగు చేసుకొని అధిక నష్టాలపాలు కాకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బసప్ప, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఉమాకాంత్‌స్వామి పాల్గొన్నారు.

ఉప్పొంగుతున్న జలం

ఆలూరు: మండలంలోని మరకట్టు గ్రామంలో శ్మశానం దగ్గర సర్పంచ్ గంగమ్మ ఎంపీ నిధులతో బోరు వేయించింది. వర్షాలు లేక భూగర్భజలాలు ఎండిపోయి నీరు సక్రమంగా రాకపోవడంతో నిరాశకు గురయ్యారు. ఇక నీరు రాదని భావించారు గ్రామస్థులు. బుధవారం సాయంత్రం బోరు ఉన్న ప్రాంతంలో భూగర్భంలో నుంచి నీళ్లు బయటికి వస్తుండడంతో గ్రామస్థులు ఆనందంతో అక్కడికి చేరుకున్నారు. ఒట్టిపోయిన భూమిలో జలం ఇంకుతుందని, ఇక గ్రామంలో బోర్లకు అనుకూలంగా మారితే పంటలను పండించుకునేందుకు ఇబ్బంది ఉండదని గ్రామస్థుడు ఎల్లప్ప ఆనందం వ్యక్తం చేశారు.


బోరుబావి నుంచి బయటికి ఉప్పొంగుతున్న నీరు

'నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిదే విజయం'

చిప్పగిరి: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిదే విజయమని రాష్ట్ర అపెక్స్ కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్, ఆలూరు మాజీ టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం మల్లికార్జునచౌదరి, రాష్ట్ర ఉపాధి హామీ కమిటీ సభ్యుడు మీనాక్షినాయుడు అన్నారు. బుధవారం మండలంలోని ఏరూరు గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకుడు అమరప్ప కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ చేపట్టిన అభివృద్ధితోనే అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తుగ్గలి జడ్పీటీసీ సభ్యురాలు వరలక్ష్మినాగేంద్ర, ఆలూరు బ్రాంచ్ కెనాల్ డీసీ ప్రెసిడెంట్ వీఎల్ చౌదరి, ఆస్పరి జడ్పీటీసీ బొజ్జమ్మ, ఆలూరు జడ్పీటీసీ రాంభీంనాయుడు, చిప్పగిరి వైస్ ఎంపీపీ వెంకటేశులు, ఆస్పరి మాజీ ఎంపీపీ వెంకటేష్, సీనియర్ టీడీపీ నాయకులు, సర్పంచ్‌లు, మసాల గోపి, మాజీ ఎంపీపీ కోనంగి జయలక్ష్మి పాల్గొన్నారు.

'అభివృద్ధే చంద్రబాబు ధ్యేయం'

ఆలూరు రూరల్: గ్రామాల అభివృద్ధే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని రాష్ట్ర అపెక్స్ కమిటీ డైరెక్టర్ కుమార్‌గౌడ్ అన్నారు. బుధవారం మొళగవల్లి గ్రామంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ కటారికొండ సుబ్బారెడ్డి తమ్ముడు ప్రసాద్ కుమార్తె వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం మల్లికార్జునచౌదరి, రాష్ట్ర నాయకుడు మసాలగోపి, ఆస్పరి, తుగ్గలి జడ్పీటీసీ సభ్యులు కప్పట్రాళ్ల బొజ్జమ్మ, కె.వరలక్ష్మి, జనసేన పార్టీ తాలుకా నాయకుడు పీర్‌సాబ్, టీడీపీ సీనియర్ నాయకుడు దేవేంద్రప్ప, డైరెక్టర్ అనిల్, టీడీపీ నాయకులు వెంకటేశ్వర్లు, ప్రసాద్, వైసీపీ మండల కన్వీనర్ చిన్న ఈరన్న, హెబ్బటం విష్ణువర్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేష్ఠం: సీడీపీవో

ఆలూరు రూరల్: తల్లిపాలే పిల్లలకు శ్రేష్ఠమని సీడీపీవో కోటేశ్వరమ్మ అన్నారు. బుధవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు తాపించడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు వారం రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ దేవిజయమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

'కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు పేదలకు వ్యతిరేకం'

ఆదోని(అగ్రికల్చర్): కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు పేద, మధ్య తరగతి కుటుంబాలకు వ్యతిరేకంగా ఉన్నాయని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శాంత కుమార్ అన్నారు. బుధవారం బీఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాయితీ గ్యాస్ సిలిండర్లపై నెలనెల సిలిండర్ రేట్లను పెంచుకోమని కంపెనీలకు వత్తాసు పలకడం భావ్యం కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం పేదలకు ఇస్తున్న రాయితీ 50 శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఇస్తున్న రాయితీ ఏమాత్రం సరిపోవడం లేదని ఆయన అన్నారు.


బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు శాంతకుమార్

ఎల్లెల్సీ నీటిని నిల్వ చేయండి

గ్రామాల్లో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలి

డంప్ యార్డుల నిర్మాణాలు వేగవంతం చేస్తున్నాం

జిల్లా పరిషత్ సీఈవో ఈశ్వర్

ఆలూరు: తుంగభద్ర డ్యాం నుంచి దిగువ కాలువలో సరఫరా అయ్యే నీటిని ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు సీపీడబ్ల్యూఎస్ స్కీంలు, ట్యాంక్‌లలో నింపుకోవాలని జిల్లా పరిషత్ సీఈవో ఈశ్వర్, ఆర్‌డబ్ల్యూఎస్ సూపరింటెండెంట్ ఇంజినీర్ హరిబాబు సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్, ఈవోఆర్డీలతో సమావేశం నిర్వహించారు. బాపురం రిజర్వాయర్‌ను పూర్తి స్థాయిలో నింపాలన్నారు. జిల్లాలోని 889 పంచాయతీల్లో డంపింగ్ యార్డులు నిర్మాణాలు చేపట్టేందుకు ప్రణాళిక చేస్తున్నామన్నారు. ఇప్పటికే 642 గ్రామాల్లో స్థలాలు దొరికాయని, త్వరలోనే నిర్మాణాలను ప్రారంభిస్తామన్నారు. 122 గ్రామాల్లో పనులు జరుగుతున్నాయని అన్నారు. గ్రామాల్లో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. 96 గ్రామాల్లో పూర్తి స్థాయిలో మరుగుదొడ్లు నిర్మించామన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకునే వారు ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చాకే పనులు ప్రారంభించాలని సూచించారు. రూఅర్బన్ పథకానికి కూడా సర్వే పూర్తయిందని తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్‌లో కాంట్రాక్ట్ వర్కర్లకు వేతనాలు అందించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు సర్పంచ్‌లు, అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సూర్యనారాయణప్రసాద్, ఆలూరు, హాలహర్వి, హొళగుంద ఎంపీడీవోలు విజయభాస్కర్, అక్బర్‌సాహెబ్, మేరి, ఈవోఆర్డీలు మంజుల, రవికిశోర్, మోహన్‌కుమార్, డీఈ మోహిద్దీన్, జేఈలు వేదస్వరూప, బాలచంద్ర, రామ్‌లీలా, సూపరింటెండెంట్ స్వర్ణలత పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీసీఈవో ఈశ్వర్

'తాగునీటి సమస్య రాకుండా చర్యలు'


బాపురం జలాశయ నీటి పంపింగ్‌ను పరిశీలిస్తున్న జడ్పీసీఈవో, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు

హాలహర్వి: జిల్లాలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తాగునీటి సమస్య తలెత్తకుండా జలాశయాలను నింపుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జడ్పీ సీఈవో ఈశ్వర్ అన్నారు. బుధవారం ఆయన చింతకుంట, బాపురం ఎల్లెల్సీ కాల్వ నీటిని పరిశీలించారు. తాగునీటి జలాశయాల్లో ముందస్తు జాగ్రత్తలతో అతిపెద్ద మోటార్ల సహకారంతో అధిక నీటిని నిల్వ చేసుకోవడానికి సాధ్యమైందన్నారు. ప్రస్తుతానికి కర్నూలు నగరవాసుల తాగునీటి కోసం టీబీపీ బోర్డు అధికారులను 2 టీఎంసీలను విడుదల చేయాలని కోరామన్నారు. అందుకు కర్ణాటక ప్రభుత్వం, బోర్డు అధికారులు ఎల్లెల్సీ ద్వారానే జిల్లా నగర వాసుల తాగునీటి సమస్య తీర్చుకోవాల్సిందిగా చెప్పడంతో ఈ నెల 10వ తేదీ అదనంగా 2 టీఎంసీల నీటిని విడుదల చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ హరిబాబు, ఈఈ రామస్వామి, డీఈ మోహిద్దీన్, ఏఈ బాలచందర్, రామ్‌లీలా, ఎంపీడీవో అక్బర్‌బాషా, ఈవోఆర్డీ రవికిశోర్ పాల్గొన్నారు.

'అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించాలి'

ఆలూరు: అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించాలని ఆలూరు సీఐ గౌస్ సూచించారు. బుధవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో క్రైమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సమస్యాత్మక గ్రామాల్లో సంబంధిత మండల ఎస్‌ఐలు నెలకు రెండుసార్లు రాత్రిబస చేయాలన్నారు. ఫ్యాక్షన్, మట్కా, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాల వల్ల జరిగే నష్టాలను వివరించాలన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సులు నిర్వహించి హెల్మెట్ వాడకంపై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. నిబంధనలు పాటించని ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. సమావేశంలో ఆలూరు, హాలహర్వి, చిప్పగిరి, హొళగుంద, ఆస్పరి ఎస్‌ఐలు ధనుంజయ్, మారుతి, మస్తాన్‌వలి, కృష్ణమూర్తి, వెంకటరమణ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీఐ అబ్దుల్‌గౌస్

మట్కా బీటర్లపై దాడులు

రూ.15,100 నగదు స్వాధీనం

ఆదోని: పట్టణంలోని మట్కార్‌గేరి వీధిలో బుధవారం టూటౌన్ సీఐ ఆధ్వర్యంలో ఎస్‌ఐ రంగ, సిబ్బందితో మట్కా బీటర్లపై దాడులు నిర్వహించారు. దాడుల్లో మట్కార్‌గేరికి చెందిన బీఎండీ గౌస్ దగ్గర నుంచి రూ.10,040లతో పాటు మట్కా చిటీలు, స్వాగత్ హోటల్ సమీపంలో నాగమ్మ అనే మహిళ మట్కా నిర్వహిస్తుండగా దాడులు చేసి పట్టుకున్నారు. ఆమె వద్ద నుంచి రూ.5,060లతో పాటు చీటీలను స్వాధీనం చేసుకొని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ రంగ తెలిపారు. వీరిద్దరిని కోర్టులో హాజరు పరచగా రిమాండ్‌కు ఆదేశించారన్నారు.

ఎమ్మార్సీకి చేరిన యూనిఫాంలు

ఆలూరు: ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులకు 2017-18 సంవత్సరంకుగాను యూనిఫాంలు బుధవారం ఆలూరు ఎమ్మార్సీ కేంద్రానికి చేరాయి. మండలంలోని 41 పాఠశాలలకు 5,471 జతల దుస్తులు మంజూరయ్యాయి. వీటిని అన్ని పాఠశాలలకు సరఫరా చేసేందుకు అధికారులు సిద్ధం చేస్తున్నారు.

ప్రారంభమైన దశమి ఉత్సవాలు

ఆస్పరి: మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో బుధవారం చింతలాముని, నల్లారెడ్డి స్వాముల దశమి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి ఆలయ కమిటీ చైర్మన్ పార్వతి ఇంటి నుంచి పుష్పాలు, ఆభరణాలను మేళతాళాలతో తీసుకొచ్చి చింతలా మునిస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న స్వామి వారి అశ్వాన్ని అలంకరించి ఊరేగింపు నిర్వహించారు.

'బ్రాహ్మణ భారతి పథకానికి దరఖాస్తు చేసుకోవాలి'

ఆదోని(అగ్రికల్చర్): బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా అమలవుతున్న భారతి పథకానికి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని నియోజకవర్గ ఏబీసీ బ్రాహ్మణ కో ఆర్డినేటర్ గరుడాద్రి దత్తాత్రేయశర్మ బుధవారం తెలిపారు. బ్రాహ్మణ పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఈ నెలాఖరి వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే వెసలుబాటు కల్పించిందని తెలిపారు. క్రెడిట్ సొసైటీ ద్వారా దరఖాస్తులు, రసీదులను కో ఆర్డినేటర్ ద్వారా డబ్బులు చెల్లించి రసీదు పొందాలని ఆయన తెలిపారు.

తొలగని ట్రాఫిక్ ఇబ్బందులు

ప్రధాన రహదారుల మధ్య బారికేడ్లు
అడ్డంగా ఆటోల పార్కింగ్
కనిపించని ట్రాఫిక్ పోలీసులు


రోషన్‌లాడ్జి కూడలిలో ఏర్పాటు చేసిన బారికేడ్లు

ఆదోని టౌన్: పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు పెరిగిపోయాయి. వాహనాల్లోనే కాదు.. ప్రధాన రహదారులలో నడుచుకుంటూ వెళ్లడం కూడా గగనంగా మారింది. ప్రధాన రోడ్లలో చీటికి మాటికి ఏర్పడుతున్న ట్రాఫిక్ జామ్‌తో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి ప్రతి రోజూ 200 దాక ఆటోలు పట్టణంలో రాకపోకలు సాగిస్తుండడంతో ట్రాఫిక్ ఇబ్బందులు మరింతగా పెరిగిపోయాయి. ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు పోలీసులు రోషన్‌లాడ్జి, శ్రీనివాసభవన్ ప్రాంతాల్లోని కూడళ్లలో బారికేడ్లను ఏర్పాటు చేయడంతో ప్రజల ఇబ్బందులు మరింతగా పెరిగిపోయాయి. వీబీఎస్ సర్కిల్ నుంచి పాతబస్టాండ్ వరకు ఎక్కడా మలుపు తిరిగే అవకాశం లేకుండా ఏర్పాటు చేసిన బారికేడ్లతో చుట్టూ తిరిగి రావడానికి ప్రజలు బేజారు పడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రధాన రహదారిపై ఆటోలు అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తున్నా నివారించడానికి ట్రాఫిక్ పోలీసులు ఎక్కడా కనిపించరు. ప్రజలకు ఇబ్బందిగా ఉన్న బారికేడ్లను తొలగించి గ్రామాల నుంచి పట్టణానికి రాకపోకలు సాగిస్తున్న ఆటోలను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామీణ ఆటోలను పట్టణ పొలిమేరలోనే నిలిపివేస్తామని గతంలో పోలీస్ అధికారులు చెప్పిన మాటలు ఆచరణకు నోచుకోలేదు. పట్టణంలో ఎంఎం రోడ్డు, పీఎన్ రోడ్లలో వన్‌వేలను కట్టుదిడ్డంగా అమలు చేస్తూ ప్రధాన రోడ్లలో ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.


ప్రధాన రహదారి పక్కన నిలిపిన ఆటోలు

ట్రాఫిక్ పోలీసుల సంఖ్య పెంచాలి



సుమారు 2లక్షల జనాభా ఉన్న పట్టణంలో జనాభాకు తగ్గ ట్రాఫిక్ పోలీసులు లేరు. చాలాకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ట్రాఫిక్ పోలీసుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉంది. ట్రాఫిక్ నియంత్రణకు హోంగార్డులను, కళాశాలలకు చెందిన ఎన్‌సీసీ విద్యార్థులను వినియోగించుకోవడం ఎంతో అవసరం.

- అప్సర్‌బాషా, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

వన్‌వేల అమలు చేయాలి



పట్టణంలో రద్దీగా ఉండే ఎంఎం రోడ్డు, పీఎన్ రోడ్లలో గతంలో వన్‌వేల అమలుతో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉండేది. ప్రస్తుతం వన్‌వేల అమలుపై పోలీసులు దృష్టి సారించక పోవడంపై రహదారులలో ప్రజలు నిత్యం ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తోంది. వన్‌వేల అమలు అడపాదడపా కాకుండా ప్రతి రోజు అమలు చేస్తే సమస్యలు తొలగిపోయే అవకాశం ఉంది.

- విజయకృష్ణ, బీజేపీ నగర ప్రధాన కార్యదర్శి

రెండు రోజులుగా నిలిచిన
మధ్యాహ్న భోజన పథకం


ఇంటి నుంచి తెచ్చుకున్న క్యారియర్‌లో భోజనం చేస్తున్న విద్యార్థులు

హాలహర్వి: మండలంలోని గూళ్యం ఉన్న త పాఠశాలలో మధ్యాహ్న భోజనం లేక విద్యార్థులు ఆకలితో విలవిల్లాడిపోయారు. గత రెండు రోజులుగా బియ్యం లేవని వంట ఏజెన్సీలు వంట చేయడమే మానేశారు. దీంతో పాఠశాలకు చెందిన 620మంది విద్యార్థులు కొంత మంది మధ్యాహ్న భోజనం లేక మరికొంత మంది ఇంటి నుంచి తెచ్చుకొని భోజనం చేసుకోవాల్సిన దుస్థితి నెలకొంది. కాని స్థానిక విద్యాధికారులు మాత్రం దృష్టి సారించలేదు. ఈ విషయాన్ని సంబంధిత ప్రధానోపాధ్యాయుడు కబీర్‌ను వివరణ కోరగా రేషన్ బియ్యం రాలేకపోవడం వల్లే మధ్యాహ్న భోజనం ఏజెన్సీలు చేయడం లేదని, ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తీసుకెళ్లామని చెప్పారు. గురువారం నుంచి మధ్యాహ్న భోజనం నిర్వహణ జరిగేలా చూస్తామని చెప్పారు.

'బీజేపీలోనే మైనార్టీలకు ప్రాధాన్యం'

ఆదోని టౌన్: బీజేపీలోనే మైనార్టీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారని బీజేపీ యువ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కునిగిరి నీలకంఠ అన్నారు. బుధవారం బీజేపీ కార్యాలయం లోటస్‌పాండ్‌లో పార్టీ నగర అధ్యక్షుడు కునిగిరి నాగరాజు ఆధ్వర్యంలో బీజేపీ మైనార్టీ మోర్చా కార్యవర్గం ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నయిరోషిని యోజన, నయిమంజిల్ యోజన, సీఖో ఔర్ కమావో పథకాలను మైనార్టీల సంక్షేమం కోసమే ప్రకటించారన్నారు. మైనార్టీ మోర్చా నగర అధ్యక్షుడిగా ఎంపికైన షేక్ హుసేన్ మాట్లాడుతూ దేశంలో మైనార్టీల కోసం ఇంత వరకు ఏ రాజకీయ పార్టీ కూడా పూర్తి స్థాయిలో కృషి చేయలేదన్నారు. మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా ఫ్రాన్సిస్, ఉపాధ్యక్షుడిగా షేక్‌దీవాన్‌షరీఫ్, కార్యదర్శులుగా షేక్ మహమ్మద్‌గౌస్, షేక్ షబ్బీర్, షేక్ మహమ్మద్ ఇస్మాయిల్, ఆలంబాషా, సోను, జిలాన్‌బాషా, నబీరసూల్, మస్కిన్‌లు ఎంపికకాగా బీజేపీ నాయకులు వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి విజయకృష్ణ, కార్యదర్శి జిందేసాయి, మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి వినీతాగుప్తా పాల్గొన్నారు.

బీసీ సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా దస్తగిరి నాయుడు


ఆర్. కృష్ణయ్య నుంచి నియామక పత్రాన్ని అందుకుంటున్న దస్తగిరి నాయుడు

ఆదోని(అగ్రికల్చర్): ఆదోని పట్టణానికి చెందిన దస్తగిరి నాయుడుకి ఆంధ్రప్రదేశ్ బీసీ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గంలో చోటు లభించింది. బుధవారం హైదరాబాద్ బీసీ భవన్‌లో జరిగిన సమావేశంలో జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య పట్టణానికి చెందిన దస్తగిరి నాయుడుని రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా దస్తగిరి నాయుడు మాట్లాడుతూ బీసీల రాజ్యాధికారం కోసం పోరాడుతామని అన్నా రు. 5, 6, 7వ తేదీలలో చలో ఢిల్లీ కార్యక్రమానికి బీసీలంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు. తనను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించిన జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు ధనుంజయాచారికి కృతజ్ఞతలు తెలిపారు.

వర్షం కోసం శ్రీశైలానికి పాదయాత్ర


పాదయాత్రగా బయలుదేరుతున్న గ్రామస్థులు

ఆస్పరి: మండలంలోని ములుగుందం గ్రామానికి చెందిన వంద మంది శివభక్తులు బుధవారం శ్రీశైలానికి వర్షం కోసం పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామంలోని దస్తగిరయ్యస్వామి, ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిపించారు. వంద మంది భక్తాదులు శ్రీశైలానికి వారం రోజుల వ్యవధిలో వెళ్లి తిరిగి గ్రామానికి చేరుకుంటారు. శ్రీశైలం నుంచి తెచ్చిన పాతాలగంగ నీటితో గ్రామంలోని ఆలయాలలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిపిస్తారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై నిర్లక్ష్యం తగదు: సీపీఎం


ఎంఈ విశ్వనాథ్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

ఆదోని(అగ్రికల్చర్): పట్టణంలోని ఆయా కాలనీలలో నెలకొన్న పారిశుధ్యంపై పురపాలక శాఖ నిర్లక్ష్యం తగదని సీపీఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, నాయకులు ఈరన్న, పీఎస్ గోపాల్ అన్నారు. బుధవారం పురపాలక శాఖ కార్యాలయంలో ఎంఈ విశ్వనాథ్‌ను కలిసి శంకర్‌నగర్‌లో నెలకొన్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణానికి శంకర్‌నగర్ శివారు ప్రాంతం కావడంతో రోడ్లు, డ్రైనేజీలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వందల కుటుంబాలు ఉన్నాయని, వారు సమస్యలతో సతమతమవుతున్నట్లు ఎంఈ దృష్టికి తీసుకొచ్చారు. ఎన్నో సార్లు ప్రజాదర్బార్‌లో విన్నవించినట్లు తెలిపారు. ఇప్పటికైనా కాలనీ సమస్యలను పరిష్కరించి డ్రైనేజీలు, పారిశుధ్య పనులను చేపట్టి వంకకు రక్షణ గోడ నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో కాలనీవాసులు పంపన్న, మల్లయ్య, నారాయణ, మురళి, మహిళలు పాల్గొన్నారు.

'విద్యారంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే'



మాట్లాడుతున్న ఎంటీఎఫ్ నాయకుడు నాగరాజు

ఆదోని(అగ్రికల్చర్): విద్యారంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైనే ఉందని మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్, పట్టణ కన్వీనర్ నాగరాజు అన్నారు. బుధవారం నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో ఎంటీఎఫ్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియాన్ని వ్యతిరేకిస్తూ ఫ్యాప్టో నాయకులు ధర్నాలు చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రస్తుతం గ్లోబలైజేషన్ కాలంలో మాతృభాషను నిర్లక్ష్యం చేయకుండానే ఆంగ్ల మాధ్యమానికి ప్రాధాన్యం గుర్తించి భవిష్యత్తులో విద్యార్థుల ఉపాధి అవకాశాలను పెంపొందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో ఎంటీఎఫ్ నాయకులు ముజాహిద్దీన్, కోటన్న, అనిల్‌కుమార్, జయశ్రీ, చంద్రమౌళి, నాగరాజు పాల్గొన్నారు.

సినిమా గైడ్

ఆదోని

సత్యం	ఫిదా
శివం	దండుపాళ్యం
రాజ్	వైశాకం
రాజశ్రీ	మున్నామైఖల్(హిందీ)
ద్వారకా	ఫిదా
ద్వారకాశ్రీ	మరతకమణి
మినీ ద్వారకా	డీజే దువ్వాడ జగన్నాథం
సాయిబాబా	నిన్నుకోరి
ప్రభాకర్	బాహుబలి-2

ఆదోని రైతు బజార్‌లో కూరగాయల ధరలు (కిలో)

టమోటా రూ.46, వంకాయలు రూ.38, బెండకాయ రూ.26, పచ్చిమిరప రూ.38, కాకరకాయ రూ.24, బీరకాయలు రూ.26, క్లాలిఫ్లవర్ రూ.34, క్యాబేజీ రూ.16, క్యారెట్ రూ.60, దొండకాయ రూ.34, ఆలుగడ్డలు రూ.16, ఉల్లిగడ్డలు రూ.20, చౌళేకాయలు రూ.25, దోసకాయ రూ.24, సోరకాయ రూ.10, బీట్‌రూట్ రూ.34, బీన్స్ రూ.45, చిక్కుడుకాయలు రూ.34, ముల్లంగి రూ.24, నేతబీరకాయ రూ.16, దొండ మిరపకాయ రూ.56, అనపకాయ రూ.50, అల్లం రూ.28, గన్నిగడ్డ రూ.24లు పలికాయి.

'చదరంపెంటకు రోడ్డు వేయాలి'

కొత్తపల్లి: మండలంలోని నల్లమల అరణ్యంలో వున్న చదరంపెంట చెంచుగూడేనికి బీటీరోడ్డు వేయాలని గూడేంవాసులు కోరుతున్నారు. గూడేనికి ఆర్డీటీ అనే స్వచ్ఛంద సంస్థ ఇటీవలనే గృహాలు నిర్మించి ఇచ్చినప్పటికీ గూడేం చేరుకునేందుకు ప్రభుత్వం రహదారి ఏర్పాటు చేయలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా.. అధికారులు స్పందించి చదరంపెంట గూడేనికి రహదారి సదుపాయాన్ని కల్పించాలని స్థానిక చెంచులు కోరుతున్నారు.

సరఫరా కాని రేషన్ సరుకులు

శ్రీశైలంప్రాజెక్టు: రేషన్ కష్టాలు ప్రజలకు నెల నెల వెంటాడుతూనే ఉన్నాయి. గత రెండు రోజులుగా మండలంలో రేషన్ సరుకులు పంపిణి కాలేదు. ప్రతి నెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ సరుకులు పంపిణి చేస్తారు. శ్రీశైలం మండలంలో 11రేషన్ దుకాణాలు ఉన్నాయి. ఆయా వార్డుల పరిధిలో మొత్తం సుమారు 7వేల కార్డులు ఉన్నాయి. వీరందరి ప్రతి నెల ఒకటవ తేది నుంచి రేషన్ బియ్యం పంపిణి చేస్తారు అయితే ఈ నెల ఒకటవ తేది నుంచి రెండు రోజులుగా ఈ-పోస్ సర్వర్ పనిచేయకపోవడంతో కార్డుదారులకు రేషన్ బియ్యం సరఫరా చేయలేకపోతున్నారు. కార్డుదారులు రేషన్ దుకాణాల వద్దకు వచ్చి ఈ-పాస్ మిషన్ పనిచేయకపోవడంతో నిరాశతో వెనుతిరిగి వెళుతున్నారు. మండలంలో మూడు శాతం కూడా నమోదు కాలేదు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పంధించి ఈ-పాస్ మిషన్ సర్వర్ పనిచేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు కార్డుదారులు కోరుతున్నారు.

నిలకడగానే శ్రీశైలం డ్యాం నీటిమట్టం



శ్రీశైలంప్రాజెక్టు: శ్రీశైలం డ్యాం నీటిమట్టం నిలకడగా ఉంది. ఈ మేరకు బుధవారం సాయంత్రం 6గంటల సమయానికి 777.90అడుగులుగా జలాశయ నీటినిల్వలు 19.5903టీఎంసీలుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతలు గరిష్టంగా 33డిగ్రీలు, కనిష్టంగా 23డిగ్రీలుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతల ప్రభావంతో జలాశయంలో 30క్యూసెక్కుల నీరు అవిరైంది.

కొక్కిరించి కాదు.. కొక్కెరంచ



కొత్తపల్లి: అధికారుల పొరపాటో.. నిర్లక్ష్యమో తెలియదు కాని మండలంలోని ఓ గ్రామం పేరు అచ్చుతప్పుగా దర్శనమిస్తోంది. మండలంలోని కొక్కెరంచ గ్రామానికి వెళ్లే రహదారిని సూచిస్తూ.. లింగాపురం కూడలి వద్ద ఆర్అండ్బీ అధికారులు సూచిక బోర్డును ఏర్పాటు చేశారు. అయితే బోర్డులో కొక్కెరంచ బదులు కొక్కిరించి అని రాయడంతో ఇతర ప్రాంతాల నుంచి కొక్కెరంచకు వెళ్లే వారు అయోమయానికి గురవుతున్నారు. ఆర్అండ్బీ అధికారులు స్పందించి కొక్కిరించిని.. కొక్కెరంచగా మార్చాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ విద్యావిధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి'

డోన్(రూరల్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యావిధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రాము పిలుపునిచ్చారు. బుధవారం డోన్ పట్టణంలోని లక్ష్మి ఫంక్షన్ హాలులో ఎస్ఎఫ్ఐ ప్లీనరీ సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివశంకర్, నాగరాజు, ఆనంద్, అక్బర్, ప్రసాద్, చిన్న, సురేంద్ర, రవి, శివ పాల్గొన్నారు.



మల్లన్నసేవలో

కడప జిల్లా దివ్యదర్శనం భక్తులు

శ్రీశైలం: శ్రీశైలక్షేత్రాన్ని కడప జిల్లా సిద్ధవటం మండలానికి చెందిన భక్తులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా సదరు భక్తులు భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకున్నారు. స్వామిఅమ్మవార్ల సేవార్థం వచ్చిన దివ్యదర్శన భక్తబృందానికి ఆలయాధికారులు కృష్ణదేవరాయ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఉబయదేవాలయాల్లో స్వామిఅమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు సంప్రదాయబద్ధంగా ఆశీర్వచనం వల్లించగా అధికారులు స్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలు, కుంకుమ, విభూతి, కైలాస కంకణాలు అందజేసి సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద హిందువులకు దివ్యదర్శన పథకం కింద పలు ప్రముఖ పుణ్యక్షేత్రాల సందర్శనకు వీలుగా తీర్థయాత్రకు అవకాశం కల్పిస్తోంది. ఈ క్రమంలో కడప జిల్లా సిద్ధవటం మండలానికి చెందిన భక్తబృందం బుధవారం ప్రత్యేక బస్సుల్లో శ్రీశైలం వచ్చి భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకుంది.

తహసీల్దార్ భవన నిర్మాణానికి స్థల పరిశీలన

పాములపాడు: పాములపాడులో తహసీల్దార్ నూతన భవన నిర్మాణానికి స్థలాన్ని కర్నూలు ఆర్డీవో హుసేన్‌సాహేబ్ పరిశీలించారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి బయోమెట్రిక్ హాజరును తనిఖీ చేశారు. అనంతరం బీసీ కాలనీలో నూతన భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని ఆయన పరిశీలించారు. గతంలో నిధులు మంజూరై ఎందుకు వెనక్కి వెళ్లాయని తహసీల్దార్ నాగేంద్రరావును అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం తహసీల్దార్ భవన నిర్మాణానికి రూ.60లక్షల నిధులు మంజూరైనట్లు వివరించారు. ఖాళీగా ఉన్న స్త్రీశక్తి భవనాన్ని కార్యాలయ విధులకు వినియోగించుకోవాలని ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఇదిలావుండగా పాములపాడులోని సర్వేనంబర్ 385/13ఏ, 385/13బీ నంబర్లలో మాజీ సైనికులకు కేటాయించిన భూముల్లో ఇతరులు అనుభవంలో ఉన్నారని వాటిని మాజీ సైనికుల ఫిర్యాదు మేరకు భూములను పరిశీలించారు. ఈయన వెంట ఆర్ఐ ధనుంజయ, సిబ్బంది ఉన్నారు.


భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో

'పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్లు వేయించండి'

ఆత్మకూరు: తట్టు, రుబెల్లా వ్యాధుల నిర్మూలన కోసం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఎంఆర్ వ్యాక్సిన్లను పిల్లలకు తప్పక వేయించాలని వైద్యాధికారి నిర్మలాదేవి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఇస్లాంపేటలో ఎంఆర్ వ్యాక్సిన్లను వేయించాలన్న ఉద్దేశంతో ఛాయ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 9 నెలల నుంచి 15ఏళ్లలోపు పిల్లలకు మీజిల్స్(తట్టు), రుబెల్లా వ్యాధులు వచ్చే ప్రమాదం వుందని అన్నారు. వీటిని నివారించేందుకు పిల్లలకు ముందస్తుగా వ్యాక్సిన్లను వేయిస్తున్నట్లు తెలిపారు. ఒక వ్యాక్సిన్‌తో రెండు రకాల వ్యాధులను రాకుండా ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న ఎంఆర్ వ్యాక్సిన్లను వేయించాలని సూచించారు. ప్రత్యేకించి మీజిల్స్ అంటువ్యాధి అని దగ్గడం, తుమ్మడం ద్వారా వ్యాపిస్తుందని అన్నారు. న్యూమోనియా, అతిసార వంటి ప్రాణాంతక రోగాలు పిల్లలకు కలిగేనా మిజిల్స్ చేస్తోందని చెప్పారు. ఎక్కువ జ్వరం కూడిన ఎర్రటి దద్దులు, దగ్గు, ముక్కు కారడం, కళ్లు ఎర్రబటడం వంటి లక్షణాలు ఉంటాయని చెప్పారు. అదేవిధంగా రుబెల్లా వ్యాధి మహిళల గర్భం దాల్చిన తొలిదశలో సంభవించే ప్రమాదం వుందని అన్నారు. రుబెల్లా సోకిన గర్భిణులకు గర్భస్రావం, మృతశిశువు జన్మించడం వంటి సంఘటనలు జరిగే ప్రమాదం వుందని పేర్కొన్నారు. వీటిని నివారించేందుకు మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ల వేయిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ వాక్సిన్ల పంపిణీ కోఆర్డినేటర్ లెనిన్‌బాబు, టీడీపీ యువనాయకులు మోమిన్ నూరుల్లా, నూర్‌బేగ్, షఫి, జాకీర్, హబివుల్లా, ఉపాధ్యాయులు హుసేన్‌సాహేబ్, తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న వైద్యాధికారి నిర్మలాదేవి



శ్రీశైలంలో నేటిపూజలు

●**స్వామివారి ఆలయం:** గురువారం ఉదయం 3.00గంటలకు మంగళవాయిద్యాలు, 3.15గంటలకు సుప్రభాతసేవ, 3.30గంటలకు గోపూజ, కాలపూజ, 4గంటలకు మహామంగళహారతి, 4.30గంటల నుంచి స్వామివారి దర్శనాలు ఉంటాయి.

●**అమ్మవారి ఆలయం:** ఉదయం 4.40గంటలకు మహామంగళహారతి 5గంటల నుంచి అమ్మవారి దర్శనాలు జరుగుతాయి. రాత్రి 7గంటలకు ఆలయ ప్రాంగణంలో వెండి పల్లకీసేవ నిర్వహిస్తారు.

శ్రీశైలసమాచారం...

రద్దీ: శ్రీశైలక్షేత్రంలో మంగళవారం రద్దీ తగ్గింది. సుమారు 10వేల మందికిపైగా భక్తులు స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నట్లు అంచనా.

క్యూలైన్లు: ఉచిత, శీఘ్ర దర్శన క్యూలైన్లలో భక్తులు సాధారణ సంఖ్యలో వేచిఉన్నారు. దర్శనానికి సమయం 1గంటకుపైగా పడుతుంది.

వసతి: దేవస్థాన వసతి సముదాయాల్లో 80శాతం గదులు ఖాళీగా ఉన్నాయి..

-శ్రీశైలం

'వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందించాలి'

కొత్తపల్లి: వ్యవసాయానికి విద్యుత్ అధికారులు నిరంతరం విద్యుత్ సరఫరా అందించాలని మండలంలోని ఎర్రమఠం గ్రామానికి చెందిన రైతులు జనార్ధన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, బిచ్చాలు కోరారు. బుధవారం వారు మాట్లాడుతూ గత పదిరోజుల క్రితం ఉదయం 10గంటల నుంచి 2గంటల వరకు 3ఫేస్ విద్యుత్ సరఫరా చేసేవారని ప్రస్తుతం కేవలం రెండుగంటలు మాత్రమే సరఫరా చేయడం వల్ల పంటలు ఎండిపోతున్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అయితే రైతులకు 24గంటలు విద్యుత్ అందిస్తున్నామని చెబుతున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు ఆగిపోతుందో అర్థం కానిపరిస్థితులు నెలకొన్నాయని వారు వాపోయారు. ఇలా ఇష్టానుసారంగా విద్యుత్ సరఫరా చేస్తే రైతుల ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయ ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

'నిరుద్యోగ భృతి వయోపరిమితిని పెంచాలి'

పాములపాడు: నిరుద్యోగభృతి వయోపరిమితిని రాష్ట్ర ప్రభుత్వం 35 నుంచి 45 సంవత్సరాలకు పెంచాలని సేవాభారతి యూత్ రూరల్ డెవలప్‌మెంట్ అధ్యక్షుడు షర్ఫుద్దీన్‌అలి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. 21 నుంచి 35ఏళ్లలోపు వారికి నిరుద్యోగ భృతిని వర్తింపజేసేందుకు ప్రభుత్వం అధ్యాయనం చేస్తోందని సడలించి 45ఏళ్ల వారికి వర్తింపజేయాలని సూచించారు. ప్రభుత్వం అర్హులైన నిరుద్యోగులందరికి నిరుద్యోగ భృతి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



రోడ్డు పక్కనే పింఛన్ల పంపిణీ ప్రక్రియ

పింఛన్ కష్టాలు తీరేదెన్నడు?

ఆత్మకూరు: ఆత్మకూరులో పింఛన్ కష్టాలు తీరడం లేదు. పింఛన్ల పంపిణీలో సౌకర్యాలు కల్పించడం లేదని పింఛన్‌దారులు ఆరోపిస్తున్నారు. ఆత్మకూరు మండలవ్యాప్తంగా 6916 మంది పింఛన్‌దారులు ప్రతినెల పింఛన్ పొందుతున్నారు. వీరిలో ఒక్క ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోనే 2949 మందికి ఉన్నారు. ఇందులో 1001 మంది వృద్ధులు, 1331 వితంతులు, 860 మంది వికలాంగులు, 134 మంది అభయహస్తం ద్వారా పింఛన్ తీసుకుంటున్నారు. అయితే ప్రతినెల పింఛన్ పంపిణీ ప్రక్రియకు సంబంధించి సరైన వసతి సదుపాయం లేకపోవడంతో మున్సిపాలిటీ కార్యాలయం బయట రోడ్డు పక్కనే ఉన్న ఓ చెట్టు కింద పింఛన్ల పంపిణీ చేస్తున్నారు. దీంతో వృద్ధులు, వికలాంగులు, వితంతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసలే బయోమెట్రిక్ విధానం ద్వారా పింఛన్ చెల్లింపు చేపట్టడం వల్ల ప్రక్రియ ఆలస్యంగా జరుగుతోంది. పింఛన్ కోసం వచ్చే వారు గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి దాపురించింది. అయితే రోడ్డు పక్కనే పింఛన్లు ఇస్తుండటంతో నీడ వసతి, కుర్చునేందుకు కుర్చీలు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస సదుపాయాలు కూడా లేకపోవడంతో పింఛన్‌దారులు సతమతమవుతున్నారు. ఇప్పటికైనా.. సంబంధిత మున్సిపాలిటీ అధికారులు, పాలకమండలి శ్రద్ధ వహించి సంక్షేమ పింఛన్ల పంపిణీలో కనీస సదుపాయాల కల్పించాలని పింఛన్‌దారులు కోరుతున్నారు.

- **రోడ్డు పక్కనే పింఛన్ల పంపిణీ ప్రక్రియ**
- **అవస్థలు పడుతున్న వృద్ధులు, వికలాంగులు**
- **పట్టించుకోని మున్సిపాలిటీ అధికారులు**

సదుపాయాలు కల్పించాలి



పింఛన్ల పంపిణీలో అధికారులు కనీస సదుపాయాలను కల్పించాలి. రోడ్ల పక్కనే పింఛన్ల పంపిణీ చేపట్టకుండా వసతితో కూడిన భవనంతో పాటు తాగునీరు, మరుగుదొడ్లను అందుబాటులో ఉంచాలి. ప్రస్తుతం ఇవేమి అధికారులు పట్టించుకోకపోవడంతో వృద్ధులు, వికలాంగులు అనేక అగచాట్లు ఎదుర్కొంటున్నారు.

- వేణుగోపాల్, వికలాంగుల సంఘం నాయకులు, ఆత్మకూరు

సదుపాయాల కల్పనపై దృష్టి సారిస్తాం

సంక్షేమ పింఛన్లు పొందుతున్న లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ ప్రక్రియ వద్ద సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం అనుకూలమైన భవనం లేకపోవడం వల్ల ప్రత్యామ్నాయంగా టెంట్లు ఏర్పాటు చేయించేలా శ్రద్ధ వహిస్తాము. అలాగే తాగునీటిని అందుబాటులో వుంచేలా దృష్టి సారిస్తాం.

- రమేష్‌బాబు, మున్సిపల్ కమిషనర్



చెట్టు కిందే నిరీక్షిస్తున్న పింఛన్‌దారులు

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

● ఐసీడీఎస్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ శారద



మాట్లాడుతున్న ఐసీడీఎస్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ శారద

ఆత్మకూరు: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని ఐసీడీఎస్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ శారద పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఆరునెలల బిడ్డకు అమ్మపాలు అందించడం వల్ల తల్లిబిడ్డలిద్దరికీ ప్రయోజనం చేకూరుతోందని అన్నారు. శిశువు పుట్టిన గంటలోపే తల్లిరొమ్ము నుంచి ముర్రుపాలు తప్పసరిగా ఇవ్వాలని పేర్కొన్నారు. శిశువుకు ముర్రుపాలు ఇవ్వడం వల్ల రొమ్ము, గర్భసంచి, అండాశయం మొదలగు క్యాన్సర్లను రాకుండా చేస్తాయని వెల్లడించారు. ప్రసవ సమయంలో స్థిరత్వం కోల్పోయిన గర్భసంచి పూర్వస్థితికి రావడం వల్ల అధిక రక్తస్రావం తగ్గడం, శిశువులకు తల్లిపాలతోనే పెంచినట్లయితే హార్మోన్ల ప్రభావం వల్ల ఆరు నెలల వరకు అండం విడుదల కానందువల్ల గర్భధారణ జరగదని అన్నారు. ఇదిలావుంటే తల్లిపాల ప్రాముఖ్యత గురించి అంగన్‌వాడీ సిబ్బంది క్షేత్రస్థాయిలో గర్భిణులకు, బాలింతలకు, కిశోరబాలికలకు అవగాహన కల్పించాల్సిన అవసరం వుందని అన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఐసీడీఎస్ సీడీపీవో లావణ్య, ఏసీడీపీవో రవణమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమతి, ఉపాధ్యాయునీలు కాంతామందిరమ్మ, పా ర్వతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు నాగేశ్వరి, రమాదేవి, విజయకుమారి ఉన్నారు.

వెలుగోడు: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజలి అన్నారు. బుధవారం పట్టణంలోని విజయదుర్గా చెంచుకాలనీలో గిరిజన ప్రాథమిక పాఠశాలలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించడంతో బిడ్డ ఆరోగ్యకరంగా ప్రయోజనం చేకూరనుందని అన్నారు. డబ్బాపాలు వద్దని తల్లిపాలే ముద్దని వివరించారు. కార్యక్రమంలో విజయదుర్గా చెంచు మహిళా సంఘం అధ్యక్షురాలు హుసేనమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, అంగన్‌వాడీ వర్కర్ అనితాబాయి, వైద్య సిబ్బంది దుర్గమ్మ పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న ఏపీఎం



పండ్లతోటలు సాగు చేయాలి

ఆత్మకూరురూరల్: రైతులు పండ్లతోటలను సాగు చేయాలని ఏపీఎం పుల్లయ్య సూచించారు. బుధవారం మండలంలోని కరివేన, ఇందిరేశ్వరం, కృష్ణాపురం గ్రామాల్లో రైతులకు మంజూరైన మొక్కలను నాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 131 ఎకరాల్లో పండ్లతోట పెంపకం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పండ్లతోటల పెం పకంలో భాగంగా మామిడి, కొబ్బరి, నిమ్మ మొక్కలను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉద్యానశాఖ ఏపీఎం ప్రభావతి, సీసీలు కృష్ణారెడ్డి, కేశవరావులు ఉన్నారు.

త్వరితగతిన వంతెన

పనులు పూర్తి చేయాలి



వంతెన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

పాములపాడు: పాములపాడు - చెలిమిల్ల మార్గమధ్యలో శ్రీశైలం కుడిగట్టు ప్రధాన కాల్వపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సీపీఎం నాయకులు రామేశ్వరరావు, వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం వారు వంతెన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బిల్లుల పెండింగ్‌తోనే వంతెన నిర్మాణ పనులు నిలిచిపోయాయని ఆరోపించారు. అధికారులు వంతెన పనులకు బిల్లులు త్వరితగతిన మంజూరు చేసి సకాలంలో పనులు పూర్తి చేయించాలని కోరారు.

'రాయితీపై పథకాలను వినియోగించుకోండి'

పాములపాడు: ఉద్యానశాఖలోని సూక్ష్మనీటి సేద్య పథకంలో భాగంగా రాయితీపై అందిస్తున్న డ్రిప్, స్ప్రింకర్ల పైపులను రైతులు సద్వినియోగించుకోవాలని సూక్ష్మనీటి ప్రాంతీయ అధికారి పార్వతి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వేంపెంట గ్రామంలో సిగ్నేట్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు సూక్ష్మనీటి సేద్యంపై అవగాహన కల్పించారు. అనంతరం రైతుల నుంచి వివరాలను సేకరించి అక్కడే ఆన్‌లైన్ చేశారు. కార్యక్రమంలో సిగ్నేట్ కంపెనీ ప్రతినిధులు అలిబాషా, మాబాషాలు పాల్గొన్నారు.

'హిందూ ధర్మ పరిరక్షణలో భాగస్వాములు కండి'

వెలుగోడు: హిందూధర్మ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని సమరసతాసేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ బళ్లాని సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని మాధవరం గ్రామంలో సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ ధర్మపరిరక్షణ హిందువులందరి బాధ్యత అని పేర్కొన్నారు. సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపట్టి ధర్మ ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మాధవరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కన్వీనర్‌గా ఆదినారాయణరెడ్డి, కోకన్వీనర్‌గా భూపాల్‌చౌదరి, మరికొందరిని సభ్యులుగా ఎన్నుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు విజయచంద్రదీప్, జోష్నా, శ్రీలత, నాగలక్ష్మి తదితరులు ఉన్నారు.

మహిళా సారా విక్రేతల అరెస్టు

బేతంచెర్ల: పట్టణంలోని సంజీవనగర్ ప్రాంతంలో నాటుసారా విక్రయిస్తున్న లక్ష్మీ, మద్దమ్మ, అనంతమ్మలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 30 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ కంబగిరి రాముడు బుధవారం తెలిపారు. సంజీవనగర్ ప్రాంతంలో సారా విక్రయాలు అధికంగా ఉండడంతో తమ సిబ్బందితో దాడులు నిర్వహించి ముగ్గురు మహిళా సారా విక్రేతలను అరెస్టు చేసి డోన్ కోర్టులో హాజరుపరిచినట్లు సీఐ తెలిపారు.

శిథిలావస్థలో ఎస్సార్బీసీ కాల్వలు

● పట్టించుకోని అధికారులు ● దిగువ ప్రాంతాలకు చేరని సాగునీరు




లైనింగ్‌లు దెబ్బతిన్న ఎస్సార్బీసీ మైనర్ కాలువ, అధ్వానంగా ఎస్సార్బీసీ రహదారి

సంజామల: మండలంలో ఎస్సార్బీసీ కాల్వలు శిథిలావస్థకు చేరుకున్నాయి. మేజర్, మైనర్ కాలువల లైనింగ్, బ్యాంకింగ్‌లు అధ్వానంగా ఉన్నా పట్టించుకొనే వారు కరువయ్యారు. ఎస్సార్బీసీల ఏర్పాటు నుంచి చాలా బ్లాక్‌ల్లో నేటి వరకు ఎలాంటి మరమ్మతులు చేపట్టకపోవడంతో కాలువల బ్యాంకింగ్‌లు, లైనింగ్‌లు దెబ్బతిని దిగువ ప్రాంతాలకు నీరు చేరడంలేదు. మండల వ్యాప్తంగా 10-16 వరకు ఎస్సార్బీసీ మైనర్, మేజర్ కాలువలు ఉన్నాయి. 10వ బ్లాక్ 8వ లెఫ్ట్ కాలువ శిథిలావస్థకు చేరుకుంది. దీంతో కమలపురి, నట్లకొత్తూరు, ముదిగేడు గ్రామాల్లో పంటలకు సాగు నీరు అందడంలేదు. ఇదే బ్లాక్‌లో 15 కుడి, 16 కుడి మైనర్ కాలువలు కూడా శిథిలావస్థకు చేరి నీరు వృథా అవుతోంది. ప్రతి ఏడాది కాలువల మరమ్మతులకు రూ.లక్షలు వెచ్చిస్తున్నా కాలువలు ఉన్న ప్రాంతాల్లో ఎలాంటి మరమ్మతులకు నోచుకోవడం లేదని రైతులు విమర్శిస్తున్నారు. గిద్దలూరు-కానాల మీదుగా ఏర్పాటైన 15వ బ్లాక్, 1ఆర్ కాలువ అధ్వానంగా మారింది. కానాల సమీపంలోని కాలువ భారీ కోతకు గురై ఎస్సార్బీసీల వెంట పరివాహక వ్యవసాయ భూముల్లో నీరు ప్రవహిస్తుండటంతో అక్కడి రైతులు పంటలు సాగుచేయలేని ఏర్పడింది.

నిధులు మంజూరైనా మరమ్మతులు చేపట్టని అధికారులు

ఎస్సార్బీసీల మరమ్మతులకు నిధులు మంజూరైనా అధికారులు మాత్రం మరమ్మతులు చేపట్టడం లేదని సాగునీటి సంఘాల అధ్యక్షులు ఆరోపిస్తున్నారు. ఎస్సార్బీసీల అభివృద్ధికి రూ. 26 లక్షల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులతో ఈపాటికే కాలువల మరమ్మతులు చేపట్టాల్సి ఉండగా ఇంత వరకు పనులు ప్రారంభించలేదు. వర్షాలు కురిసి కాలువలకు నీరు చేరితే ఈ ఏడాది పనులు చేపట్టడం సాధ్యం కాదు.

అధ్వానంగా కాలువల రహదారులు

ఎస్సార్బీసీల రహదారులు అధ్వానంగా మారాయి. కాలువలకు ఇరువైపులా ఏర్పాటు చేసిన రహదారులు ముళ్లపొదలతో నిండిపోయాయి. గిద్దలూరు చీమల తిప్ప నుంచి కానాల వరకు ఏర్పాటైన 15వ బ్లాక్ ఎస్సార్బీసీ రహదారి ఇరువైపులా ముళ్లపొదలతో నిండిపోయింది. ఆకుమళ్ల, ఆల్వకొండ, ముదిగేడు, కమలపురి గ్రామాల్లో ఏర్పాటైన కాలువ రహదారులు అధ్వానంగా మారాయి. పంటల ఉత్పత్తులను ఇళ్లకు చేర్చడంలో రైతులు ఇబ్బంది పడుతున్నారు.

దిగువ ప్రాంత రైతులకు సాగునీరు అందించండి



పై తట్టు ప్రాంతాల్లో కాలువ కట్టలు తెగిపోవడంతో దిగువ ప్రాంత రైతులకు నీరు అందడం లేదు. దీంతో పంటలు ఎండిపోతున్నాయి. తెగిపోయిన కాలువ కట్టలకు మరమ్మతులు చేపట్టి దిగువ ప్రాంత రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలి.

- కోటేష్, సంజామల

అసంపూర్తిగా ఉన్న కాలువ పనులు చేపట్టండి



అసంపూర్తిగా ఉన్న కాలువ పనులు చేపట్టాలి. సంజామల సమీపంలోని ఆల్వకొండ రస్తాలో 14వ బ్లాక్ పనులు నిలిచిపోయి ఏళ్ల గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కొత్తపేట సమీపంలో ఇదే పరిస్థితి చోటు చేసుకుంది. అసంపూర్తిగా నిలిచిపోయిన కాలువల్లో ఎస్సార్బీసీ నీరు ప్రవహిస్తే సమీపంలో ఉన్న పంటలు దెబ్బతింటున్నాయి. అధికారులు స్పందించి వెంటనే కాలువ పనులు పూర్తి చేయాలి.

- వెంకటకృష్ణుడు, సంజామల

సామూహిక వరలక్ష్మి వ్రతం విజయవంతం చేయండి

ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఎల్ల నాగయ్య



వాల్‌పోస్టర్లు విడుదల చేస్తున్న ఎల్ల నాగయ్య

బేతంచెర్ల: మద్దిలేటి స్వామి క్షేత్రంలో శుక్రవారం జరిగే సామూహిక వరలక్ష్మీవ్రతాన్ని విజయవంతం చేయాలని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఎల్ల నాగయ్య భక్తులను కోరారు. బుధవారం బేతంచెర్ల పట్టణంలో సామూహిక వరలక్ష్మి వ్రతం వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది శ్రావణ ద్వాదశిని పురస్కరించుకొని మద్దిలేటి స్వామి క్షేత్రంలో సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 5 గంటలకు స్వామి అమ్మవార్లకు అభిషేకాలు, విశేష పూజలు నిర్వహిస్తామన్నారు. అనంతరం స్వామి, అమ్మవారి విగ్రహాలను వరలక్ష్మి వ్రతం జరిగే ప్రాంగణం వద్దకు ఊరేగింపుగా తీసుకొచ్చి వరలక్ష్మి వ్రత మహోత్సవాలను ప్రారంభిస్తామన్నారు. ఈకార్యక్రమానికి హాజరయ్యే భక్తులకు పూజ సామగ్రి భక్తులకు ఉచితంగా అందజేస్తామన్నారు. అదేవిధంగా పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్ మాధ్యమిక పాఠశాలలో కూడా సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు వెంకటకృష్ణయ్య తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు మునీశ్వరరెడ్డి, రాధాకృష్ణ పాల్గొన్నారు.

కోవెలకుంట్లలో కుక్కల బెడద



సీవీ రామన్ కళాశాల వద్ద గుంపులుగా ఉన్న కుక్కలు

కోవెలకుంట్ల: పట్టణంలో అంకాలమ్మ గుడి, చర్చి, స్వామినగర్, ఎల్ఎన్ కాంపౌండ్, సీవీ రామన్ కళాశాల, సంతపేటల్లో పగలు, రాత్రి కుక్కలు గుంపులుగా ఉండి మోటారుసైకిళ్లపై వెళ్తున్న వారిని వెంబడించి కరవడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. బుధవారం సీవీ రామన్ కళాశాల వద్ద ఆల్వకొండ గ్రామానికి చెందిన బాషా అనే విద్యార్థిని కుక్కలు వెంబడించి కరిచాయి. కుక్కల బారిన నుంచి కాపాడాలని పలువురు కోరుతున్నారు.

ఈవోపీఆర్డీగా చక్రధర్

సంజామల: మండల ఈవోపీఆర్డీగా చక్రధర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో మురళీకళ్యాణికి ఆయన బదిలీ ఉత్తర్వులు అందచేసి విధుల్లో పాల్గొన్నారు. ఇక్కడ ఈవోపీఆర్డీగా పనిచేసే ప్రసాద్ పదవీ విరమణ పొందడంతో కొత్తపల్లె మండలంలో ఈవోపీఆర్డీగా పనిచేస్తున్న చక్రధర్‌ను బదిలీపై సంజామల మండల ఈవోపీఆర్డీగా నియమించారు.

9 మందిపై బైండోవర్ కేసు నమోదు

బనగానపల్లె రూరల్: మండలంలోని వెంకటాపురం గ్రామంలో 9 మందిపై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు నందివర్గం ఎస్ఐ హనుమంతరెడ్డి బుధవారం తెలిపారు. గ్రామానికి చెందిన కె పెద్ద తిమ్మడు, రాములమ్మ, మద్దయ్య, పేతురు, కె.మద్దయ్య మరో వర్గానికి కె.చిన్నమద్దిలేటి, చిన్న తిమ్మడు, నాగమ్మ, మద్దమ్మ బంజరు పొలం విషయంలో తగాదా పడుతుండడంతో ఇరువర్గాలపై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

సంజామలలో.. మండలంలోని గిద్దలూరు గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలిగించిన 8 మందిపై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విజయభాస్కర్ బుధవారం తెలిపారు. గ్రామానికి చెందిన బెల్లం పుల్లన్న, సుందరయ్య, మరో ఆరుగురు మద్యం తాగి నడిరోడ్డుపై ప్రజలను భయభ్రాంతులకు గురి చేసినట్లు ప్రవర్తించడంతో వీరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

'స్వచ్ఛభారత్ కింద వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోండి'

బనగానపల్లె: మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు స్వచ్ఛభారత్ కింద వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఎంపీడీవో బాలకృష్ణారెడ్డి కోరారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు లేని ఇళ్లను గ్రామ కార్యదర్శులతో ఇంటింటి సర్వే చేసి గుర్తిస్తున్నట్లు తెలిపారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి నిధుల కొరత లేదన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకున్న ప్రతి ఒక్కరికీ వెంటనే నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.

'ఎస్సీ, ఎస్టీ కేసులు వెంటనే పరిష్కరించాలి'

కొలిమిగుండ్ల: బనగానపల్లె నియోజకవర్గం పరిధిలోని ఎస్సీ, ఎస్టీ కేసులను వెంటనే పరిష్కరించాలని ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈరికమాను నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి కుళ్లాయప్ప బుధవారం డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో దళిత, గిరిజనులపై దాడులు పెరిగిపోతున్నాయన్నారు. కొలిమిగుండ్ల మండలం పెట్నికోటలో ఎస్సీ కేసుల్లో నిందితులు తిరుమలేష్ రెడ్డి, తిమ్మారెడ్డి, వెంకటసుబ్బారెడ్డిలను వెంటనే పోలీసులు అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కె రామయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

పశువైద్య కేంద్రం తనిఖీ

బనగానపల్లె: పట్టణంలోని పశువైద్య కేంద్రాన్ని జాయింట్ డైరెక్టర్ కార్యాలయ అధికారులు బుధవారం తనిఖీ చేశారు. జేడీ కార్యాలయ మేనేజర్ రామస్వామి, సూపరింటెండెంట్ నాగరాజు పశువైద్య కేంద్రానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. స్టాక్, అటెండెన్స్ రిజిస్టార్, ఇతర రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. పశువైద్యాధికారులు బ్రహ్మానందరెడ్డి, రాంకుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పశువైద్య సిబ్బంది ఉన్నారు.

రేపు చౌడేశ్వరి ఆలయంలో వరలక్ష్మి వ్రతం



నందవరం చౌడేశ్వరీ దేవి

బనగానపల్లె రూరల్: మండలంలోని నందవరం చౌడేశ్వరి ఆలయంలో శుక్రవారం శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీదేవి వ్రతం నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ పీవీ కుమార్ రెడ్డి, ఈవో రామానుజన్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలయ పాలక మండలి సభ్యులు ఎన్ లక్ష్మీరెడ్డి, బోయ వెంగన్న, సుబ్బరత్నమ్మ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

బేతంచెర్ల: మండలంలోని ఎం పెండేకల్ గ్రామంలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు బేతంచెర్ల ఎస్ఐ తిరుపాలు బుధవారం సాయంత్రం పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించారు. గ్రామానికి చెందిన మద్దిలేటితోపాటు మరో ఐదుగురు గ్రామ పొలాల్లో పేకాట ఆడుతుండగా అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.38 00 స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి గురువారం డోన్ కోర్టులో హాజరు పరుచనున్నట్లు ఎస్ఐ తిరుపాలు తెలిపారు.

ఎంఆర్ వ్యాక్సిన్ వేయించండి : జడ్జి

కోవెలకుంట్ల: తట్టు, రుబెల్లా వ్యాధుల నుంచి చిన్నారులను కాపాడడానికి ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని జూనియర్ సివిల్ జడ్జి బాబు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వాస్పత్రిలో జడ్జి బాబు పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తట్టు, రుబెల్లా వ్యాధులు ప్రాణాంతకమైనవని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ వినోద్, ఏఎస్ఐ నాగరాజు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం : సీడీపీవో





కొలిమిగుండ్లలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, బనగానపల్లె, కోవెలకుంట్లలలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లలితప్రభావతి, అంగన్‌వాడీ వర్కర్ బ్రహ్మావతి

కోవెలకుంట్ల: తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని సీడీపీవో విజయలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా కోవెలకుంట్లలోని 2, 7, 9 కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టినబిడ్డకు వెంటనే తల్లి ముర్రు పాలు తాపించాలని సూచించారు. ముర్రు పాలతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, బిడ్డలకు పాలు ఇవ్వడంతో తల్లి ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు బ్రహ్మావతి, సుగుణ, వెంకటలక్ష్మమ్మ, ఆయాలు పాల్గొన్నారు.

బనగానపల్లె: బనగానపల్లెలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బుధవారం పట్టణంలోని 8వ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులకు తల్లిపాలపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లలిత ప్రభావతి అవగాహన కల్పించారు. పుట్టిన బిడ్డకు గంట లోపే తల్లిపాలు తాపించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రామేశ్వరమ్మ, ఏఎన్ఎం విజయకుమారి, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల: కొలిమిగుండ్లలో తల్లిపాల వారోత్సవాలపై 4 అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు, పిల్లలు, బుధవారం ర్యాలీ నిర్వహించారు. శాంతినగర్ పోస్టాఫీసు, ఆర్టీసీ బస్టాండు వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలు తాపించాలని, ముర్రు పాలలో వ్యాధి నిరోధక శక్తి ఉందని అంగన్‌వాడీ కార్యకర్త పద్మావతి తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు రేణుక, త్రివేణి, అరుణ, ఆరోగ్య కార్యకర్తలు రామలక్ష్మి, ఆశా వలంటీర్లు బయమ్మ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

సంజామల: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని అంగన్‌వాడీ కార్యకర్తలు బాలింతలు, గర్భిణులకు సూచించారు. బుధవారం ముక్కమళ్ల, ఆకుమళ్ల గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించి తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు రమణమ్మ, నాగలక్ష్మి, వేదవతి, మహదేవమ్మ, శేషమ్మ పాల్గొన్నారు.

అద్దె భవనాల్లో 2,035 అంగన్‌వాడీ కేంద్రాలు

జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ జుబేదాబేగం



సమావేశంలో మాట్లాడుతున్న పీడీ జుబేదాబేగం

బనగానపల్లె: జిల్లాలో 2,035 అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉన్నట్లు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ జుబేదాబేగం తెలిపారు. బుధవారం పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విలేఖర్లతో మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 3,549 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయని, 1,514 కేంద్రాలకు సొంత భవనాలు ఉన్నాయని తెలిపారు. అద్దె భవనాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రా లకు సొంత భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో కొన్ని అంగన్‌వాడీ కేంద్రాలు నిర్మాణాల్లో వివిధ దశల్లో ఉన్నాయని, మరికొన్ని స్థలాలు లేక నిర్మించలేకపోయినట్లు తెలిపారు. జిల్లాలో కిలోమీటరు లోపు ఉన్న 3 అంగన్‌వాడీ కేంద్రాలను ఒకే కేంద్రంగా మార్చేందుకు ఆలోచనలు చేస్తున్నట్లు తెలిపారు. బనగానపల్లె పట్టణంలోని 7, 8వ అంగన్‌వాడీ కేంద్రాలను, కోవెలకుంట్ల పట్టణంలోని 2 అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఆమె వెంట బనగానపల్లె సీడీపీవో భవాని ఉన్నారు.

'ఎమ్మెల్యే సొంత నిధులతో బాలికల మరుగుదొడ్డి'

బనగానపల్లె: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికల కోసం ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి సొంత నిధులతో మరుగుదొడ్డి నిర్మించారు. గతంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో మరుగుదొడ్లు లేక బాలికలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యేకు ఉపాధ్యాయులు విన్నవించారు. దీంతో ఎమ్మెల్యే సొంత నిధులు రూ.1.76లక్షలతో మరుగుదొడ్డి నిర్మించారు. దీంతో బాలికలకు మరుగుదొడ్ల సమస్య తీరింది. ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డికి ఉపాధ్యాయులు, విద్యార్థినులు కృతజ్ఞతలు తెలిపారు.



పూర్తయిన బాలికల మరుగుదొడ్డి

వైభవ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మృతి

కోవెలకుంట్ల: పట్టణంలోని వైభవ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామసుబ్బారెడ్డి (53) బుధవారం మృతి చెందారు. ఆయన గత కొంత కాలంగా పచ్చకామెర్లతో బాధ పడుతుండేవాడు. పరిస్థితి విషమించడంతో హైదరాబాదు ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం కోలుకోలేక మృతి చెందారు. 2005లో పట్టణంలో అనంతరెడ్డి, రామసుబ్బారెడ్డి భాగస్వామ్యంతో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేశారు. అప్పట్నుంచి ఆయన కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేశారు. రామసుబ్బారెడ్డి మృతి పట్ల పలువురు ప్రముఖులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

'విద్యార్థులు సామాజిక సేవలో పాల్గొనాలి'



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

బనగానపల్లె: విద్యార్థులు సామాజిక సేవలో పాల్గొనాలని జేకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బ్రహ్మానందచారి తెలిపారు. బుధవారం పట్టణంలోని హరిహర జూనియర్ కళాశాలలో కరస్పాండెంట్ సురేష్ అధ్యక్షతన సామాజిక సేవ, 12 సూత్రాలపై ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మానందచారి మాట్లాడుతూ విద్యార్థులు స్వామి వివేకానంద, గాంధీజీ, మదర్‌థెరిస్సా స్ఫూర్తితో సామాజిక సేవలో పాల్గొనాలన్నారు. కోవెలకుంట్ల ప్రకృతి పీఠం సేవా సంస్థ కన్వీనర్ నారాయణ స్వామి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మానవ విలువలు దిగజారిపోతున్నాయన్నారు. యోగా గురువు మునిస్వామి మాట్లాడుతూ విద్యార్థులు భక్తి భావాన్ని పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సామాజిక సేవ, 12 సూత్రాలపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సుజాత, ముంతాజ్, సురేఖ, శ్రీనివాసులు, షరీఫ్, కళాస్రవంతి సంస్థ అధ్యక్షుడు శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

బాలికకు 'లైఫ్' చేయూత



బాలికతో లైఫ్ రక్త సహాయ బృందం సభ్యులు

బేతంచెర్ల: పట్టణ శివారులోని అయ్యాల చెరువు ప్రాంతంలో నివశిస్తున్న కిట్టమ్మ అనే బాలిక తండ్రిని కోల్పోయింది. బాలికను దాత సహకారంతో కర్నూలు సెయింట్ జోసెఫ్ కళాశాలలో చేర్పించి చేయూత అందించినట్లు లైఫ్ కన్వీనర్ రవికుమార్ బుధవారం తెలిపారు. కిట్టమ్మ తల్లి కూతురును చదివించేందుకు దాత సహకారంతో సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బైపీసీలో చేర్పించామన్నారు. లైఫ్ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, గౌరవాధ్యక్షుడు హుస్సేన్ రెడ్డి, సభ్యులు వెంకటేశ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

భూమా బ్రహ్మానందరెడ్డి నామినేషన్‌కు
తరలివెళ్లిన టీడీపీ నాయకులు

కోవెలకుంట్ల: నంద్యాల టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి నామినేషన్‌కు కోవెలకుంట్ల టీడీపీ నాయకులు బుధవారం తరలివెళ్లారు. ముందుగా మంత్రి అఖిలప్రియను కలిశారు. అనంతరం నామినేషన్‌కు తరలివెళ్లారు. అనంతరం నంద్యాలలోని వైఎస్ నగర్, శ్రీనివాస సెంటర్, సంజీవనగర్‌లో మంత్రి అఖిలప్రియతో కలిసి ప్రచారం నిర్వహించినట్లు కోవెలకుంట్ల మార్కెట్‌యార్డు చైర్మన్ నాగేశ్వర రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు, పట్టణ అధ్యక్షుడు మద్దిలేటి, మురళి, సిద్ధేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ

బనగానపల్లె రూరల్: మండలంలోని నందవరం గ్రామంలోని కోదండ రామస్వామి దేవస్థానంలో సీతారామ లక్ష్మణ హనుమత్సమేత విగ్రహ ప్రతిష్ఠ బుధవారం నుంచి ఘనంగా ప్రారంభమైంది. బుధవారం నుంచి శుక్రవారం వరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, ఋత్విగ్వరణం, నవగ్రహ తదితర పూజలు నిర్వహించారు. సాయంత్రం విగ్రహాలకు జలాధివాసం, దీక్షా హోమం, రాత్రి 8 గంటలకు హారతి ప్రసాద వినియోగం చేశారు. దీక్షాహోమంలో గ్రామ పెద్దలు పీఆర్ వెంకటేశ్వర రెడ్డి, తులశమ్మ, పలువురు దంపతులు పీఆర్ పార్థసారథిరెడ్డి, ఎన్ నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

శ్రీవారి సంకీర్తనకు వెళ్లిన
బెలుం భజన సంఘం సభ్యులు

కొలిమిగుండ్ల: తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవారి సంకీర్తన కార్యక్రమంలో పాల్గొనేందుకు బెలుం గ్రామానికి చెందిన సిద్ధరామేశ్వర స్వామి భజన మండలికి చెందిన 30మంది సభ్యులు బుధవారం తిరుపతికి బయల్దేరి వెళ్లారు. వీరు శ్రీవారి సన్నిధిలో హరినామ సంకీర్తనలు ఆలపిస్తారని భజన సంఘం నాయకుడు ఈశ్వర్‌రెడ్డి తెలిపారు. తిరుపతికి వెళ్లిన వారిలో సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు ఈశ్వరరెడ్డి, వెంకటశివారెడ్డి, అర్చకులు వెంకటేష్, రామసుబ్బారెడ్డి, శశిధర్, సుబ్రహ్మణ్యం, భార్గవ, శేఖర్ ఉన్నారు.



తిరుపతికి వెళ్తున్న భజన బృందం సభ్యులు

హైవేపై తనిఖీలు

డోన్: డోన్ హైవే ఓబులాపురం మిట్టవద్ద రూరల్ ఎస్ఐ రామసుబ్బయ్య ఆధ్వర్యంలో బుధవారం తనిఖీలు నిర్వహించారు. హైవే వెళ్తున్న పలు వాహనాలను తనిఖీలు చేశారు. రికార్డులు సరిగాలేని 5వాహనాలకు రూ.2100 జరిమానా విధించారు. అదే విధంగా రాంగ్‌రూట్‌లో వెళ్తున్న ట్యాంపర్ వాహనాన్ని సీజ్ చేశారు.

డోన్ సినిమాలు

రాజా : గౌతమ్‌నంద
శ్రీరామ : ఫిదా
రాఘవేంద్ర: రాక్షసి
శ్రీనివాస : డీజే

‘వాల్మీకుల సన్మాన సభను జయప్రదం చేయండి’



మాట్లాడుతున్న ఈశ్వర్‌నాయుడు

డోన్: డోన్‌లో 6న మంత్రి కాలువశ్రీనివాసులు, వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ బీటీ.నాయుడు నిర్వహించే సన్మానసభను జయప్రదం చేయాలని వాల్మీకి యువసేన జిల్లా అధ్యక్షుడు ఈశ్వర్‌నాయుడు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని వాల్మీకి యువసేన కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కుల సాధన కోసం వాల్మీకులంతా ఏకం కావాలన్నారు. డోన్ నియోజకవర్గంలోని వాల్మీకులంతా సన్మానసభకు తరలి రావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో వాల్మీకి సంఘం నాయకులు ఎర్రమలనాయుడు, సర్పంచులు రవి, ఆదినారాయణ, పూలశీను, శేఖర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల కోసం విద్యార్థుల ధర్నా

డోన్(రూరల్): డోన్ పట్టణం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం రోడ్డెక్కి ఆందోళన చేపట్టారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గదులను బహిష్కరించి ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు శివన్న, రంగన్న మాట్లాడుతూ మరుగుదొడ్ల సౌకర్యం కల్పించకపోతే భవిష్యత్తులో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

రూ.3కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ వెనక్కి

డోన్: డోన్ సబ్‌డివిజన్‌లో రైతుల బ్యాంక్ ఖాతాలు సక్రమంగా లేని కారణంగా రూ.3కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ వెనక్కి వచ్చింది. ఇటీవల సబ్‌డివిజన్‌లోని డోన్, ప్యాపిలి, వెల్దుర్తి, క్రిష్ణగిరి, బేతంచెర్ల మండలాలకు మంజూరైన ఇన్‌పుట్ సబ్సిడీలో రూ.69.39కోట్లు డోన్ సబ్‌ట్రెజరీలో జమ చేశారు. అయితే రైతుల బ్యాంక్ ఖాతాలు తప్పుగా ఉండటం, కొన్ని ఖాతాలు పనిచేయకపోవడం వంటి కారణాలతో రూ.3కోట్ల ని ధులు సబ్‌ట్రెజరీకి వెనక్కు వచ్చాయి. దీంతో ట్రెజరీ కార్యాలయంలో రూ.3కోట్ల నిధులు నిలిచిపోయాయి. తప్పుగా బ్యాంక్ ఖాతాల వివరాలను తిరిగి వ్యవసాయాధికారులకు ట్రెజరీ కార్యాలయం నుంచి పంపించారు.


ఎట్టకేలకు కొత్తకోట రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ: ఎట్టకేలకు డోన్ మండలంలోని కొత్తకోట రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ బిల్లులు సబ్‌ట్రెజరీ కార్యాలయానికి పంపారు. కొత్తకోట గ్రామానికి మంజూరైన 2015 ఇన్‌పుట్ సబ్సిడీలో అవతకతవకలు జరిగాయన్న కారణంగా బ్రేక్ పడింది. 2016కు సంబంధించి రూ.కోటి ఇన్‌పుట్ సబ్సిడీ కొత్తకోట రైతులకు మంజూరైంది. రెండురోజుల క్రితం ప్రత్యేకంగా కొత్తకోట రైతుల జాబితాతో రూ.కోటి ఇన్‌పుట్ సబ్సిడీని సబ్‌ట్రెజరీ కార్యాలయానికి పంపారు.

‘విద్యావిధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి’

డోన్(రూరల్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యావిధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రాము పిలుపునిచ్చారు. బుధవారం డోన్ పట్టణంలోని లక్ష్మి ఫంక్షన్ హాలులో ఎస్ఎఫ్ఐ ప్లీనరీ సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివశంకర్, నాగరాజు, ఆనంద్, అక్బర్, ప్రసాద్, చిన్న, సురేంద్ర, రవి, శివ పాల్గొన్నారు.

కంది రైతులకు బిల్లులేవీ?

- రూ.కోటిన్నరపైనే బకాయిలు
- మూడు నెలలకుపైగా అందని బిల్లులు
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బంది పడుతున్న రైతులు



డోన్: కంది రైతు కంటతడి పెడుతున్నాడు. చేతిలో చిల్లిగవ్వ లేక అల్లాడిపోతున్నాడు. మూడు నెలలకుపైగా కంది బిల్లులు అందక రైతులు గగ్గోలు పెడుతున్నారు. మార్క్‌ఫెడ్ అధికారుల నిర్లక్ష్యంతో.. కంది రైతు కుమిలిపోతున్నాడు. బిల్లులు ఎప్పుడు వస్తాయా అని.. రైతులు ఆశతో ఎదురుచూస్తున్నారు. ఇది డోన్ నియోజకవర్గంలోని కంది రైతుల దుస్థితి. రాష్ట్ర ప్రభుత్వం కంది రైతులను ఆదుకోవాలన్న ఉద్దేశంతో రూ.5,050 మద్దతు ప్రకటించింది. ఆ మేరకు కంది కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మార్క్‌ఫెడ్ ద్వారా కందులను సేకరించింది. ఇందులో భాగంగా డోన్ మార్కెట్‌యార్డుతో పాటు ప్యాపిలిలో కంది కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. గత ఏప్రిల్ నెలలో రైతుల నుంచి కందులను సేకరించారు. 15రోజుల్లోపు బిల్లులు రైతుల బ్యాంక్ ఖాతాల్లో మార్క్‌ఫెడ్ జమ చేయాల్సి ఉంది. అయితే కందులను రైతుల నుంచి తీసుకున్న మార్క్‌ఫెడ్ ఇప్పుడు చుక్కలు చూపిస్తోంది.

రూ.కోటిన్నరపైనే కంది బకాయిలు: డోన్, ప్యాపిలి మండలాల్లో రూ.కోటిన్నరపైనే కంది బకాయిలు ఉన్నాయి. రైతులు ఎంతో ఆశతో తమ దగ్గర ఉన్న కంది దిగుబడులను మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించారు. అయితే మూడు నెలలు గడిచినా.. చాలామంది రైతులకు కంది బిల్లులు అందడం లేదు. మార్క్‌ఫెడ్ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసినా కనికరించడం లేదు. కంది రైతులకు బిల్లుల చెల్లింపుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారన్న విమర్శలున్నాయి. కంది బిల్లులు రాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా మార్క్‌ఫెడ్ అధికారులు స్పందించి కంది బకాయిల బిల్లులు చెల్లించాలని రైతులు కోరుతున్నారు.



రూ.2లక్షల బిల్లులు ఇవ్వాలి



మార్క్‌ఫెడ్ అధికారులు రూ.2లక్షల బిల్లులు ఇవ్వాలి. దిగుబడులను విక్రయించినా 15రోజుల్లోపు బ్యాంకుల్లో బిల్లులు జమ చేస్తామని చెప్పారు. అయితే మూడు నెలలు దాటినా ఇంతవరకు బిల్లులు చెల్లించలేదు. స్థానికంగా మార్క్‌ఫెడ్ అధికారులు ఎవరూ లేరు.పై అధికారులకు ఫోన్ చేస్తే సరిగా స్పందించడం లేదు. తమ బిల్లులు వచ్చేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి.

ప్రతాప్‌రెడ్డి, కంది రైతు, కమడకుంట్ల

అప్పులు చేసి పంట సాగు చేశా



మార్క్‌ఫెడ్ అధికారుల నుంచి రూ.లక్ష బిట్లు రావాల్సి ఉంది. సకాలంలో బిల్లులు ఇవ్వలేదు. దీంతో ఖరీఫ్ సాగు కోసం అధిక వడ్డీలకు అప్పులు చేసి పంట సాగు చేశా. స్థానికంగా మార్క్‌ఫెడ్ అధికారులు లేకపోవడంతో ఎవరిని అడగాలో అర్థం కావడం లేదు. ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయా లి.

కిట్టు, కందిరైతు, ప్యాపిలి.

విద్యార్థులకు నీటి కష్టాలు

● బోరు వేశారు.. మోటారు మరిచారు

ప్యాపిలి: మండలంలోని బూరుగుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తాగునీటి కష్టాలు రోజురోజుకూ తీవ్రమవుతోంది. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మధ్యాహ్న భోజనానికి ఇంటి దగ్గర నుంచి నీటి తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇటీవల బోరు వేశారు.. కానీ విద్యుత్ మోటర్ బిగించలేదు. మోటార్ బిగించాలని అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. అధికారులు తక్షణమే బోరుకు మోటారు ఏర్పాటు చేసి నీటి కష్టాలు తీర్చాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.



నిరుపయోగంగా మారిన బోరు



మధ్యాహ్న భోజనానికి ఇంటి దగ్గర నుంచి తెచ్చుకున్న నీరు

5న మత్స్యకారుల సమావేశం

కర్నూలు(రూరల్): ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల (తెలుగు-బెస్త-గంగపుత్ర) సమావేశం శనివారం నిర్వహించనున్నట్లు ఏపీ మత్స్యకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ తెలిపారు. ఈ మేరకు ఆ సంఘం కార్యాలయంలో బుధవారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఆవరణలోని ఎంపీపీ హాల్‌లో రాయలసీమ జోన్ బెస్త, తెలుగు, గంగపుత్ర కులాల సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ప్రతిబెస్త కులస్థులు సమావేశానికి హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

'సంపూర్ణ ఆరోగ్యానికి యోగా'

కర్నూలు(స్పోర్ట్స్): ప్రతి రోజూ యోగా సాధన చేయడం వల్ల మనిషికి సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని రాష్ట్ర రగ్బీ సంఘం కార్యదర్శి సి.రామాంజనేయులు సూచించారు. బుధవారం స్థానిక డీఎస్‌ఏ స్టేడియంలోని యోగా హాల్‌లో జిల్లాస్థాయి యోగా ఎంపిక పోటీల ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగా సాధనవల్ల జ్ఞాపక శక్తి పెరుగుతుందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా యోగా విస్తరించడంలో ప్రధాని మోదీ పాత్ర అమోఘమైనదన్నారు. జిల్లా పరిధిలో ఆత్మకూరు, పాములపాడు, దొర్నిపాడు, నంద్యాల, కల్లూరు, ఆదోనితో సహా 150 మంది క్రీడాకారులు హాజరయ్యారు.

కార్యక్రమంలో జిల్లా యోగం సంఘం కార్యదర్శి ఎం.అవినాష్ శెట్టి, క్రీడా సంఘం ప్రతినిధులు నాగరత్నమయ్య, సునీల్ కుమార్, యోగా రెఫరీస్ సురేష్, శ్రీనివాసులు, విజయ్ కుమార్, పీఈటీలు జోసఫ్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



యోగాసనాలు ప్రదర్శిస్తున్న జాతీయ యోగా క్రీడాకారులు

సీ.క్యాంప్ రైతు బజార్

బుధవారం ధరలు (కిలో.. రూ.)

టమోటా	50
వంకాయ	36
బెండ	20
పచ్చిమిర్చి	40-46
కాకర	22
బీర	14
క్యాలీఫ్లవర్	36
క్యారెట్	64
క్యాబేజీ	24
బీన్స్	50
దొండ	28
ఆలు	20
ఉల్లి	12
చౌలేకాయలు	18
సొరకాయ	10
బుడంకాయ	10
దోసకాయ	14
చిక్కుడు	36
బీట్‌రూట్	36
ముల్లంగి	28
సీమవంకాయ	30
మునగ(1)	2
నిమ్మ(1)	2
అల్లం	60
చామ	36
క్యాప్సికం	46
ఎర్రమిర్చి	42

- కర్నూలు(అగ్రికల్చర్)

'సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి'



మాట్లాడుతున్న మనోహర్ మాణిక్యం

కర్నూలు(సీ.క్యాంప్): సమాన పనికి సమాన వేతన అమలు కోసం కార్మికులు ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మనోహర్ మాణిక్యం పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనాలు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కార్మికులకు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్ప, అజయ్ భాష, రఘురామమూర్తి, రామక్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'తల్లిపాలతో బీపీ, షుగర్ దూరం'



మాట్లాడుతున్న డాక్టర్ ఇందిరా

కర్నూలు(హాస్పిటల్): తల్లి పాలతో బిడ్డకు భవిష్యత్తులో బీపీ, షుగర్లు వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువని గైనకాలజీ హెచ్‌వోడీ డాక్టర్ ఇందిర అన్నారు. బుధ వారం కర్నూలు పెద్దాసపత్రిలో ని గైనిక్ విభాగంలో తల్లి పాల వారోత్సవాల సందర్భంగా బాలింతలు, గర్భిణులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ తల్లి పాలలో విటమిన్-ఏ సమృద్ధిగా ఉంటుందని తెలిపారు. ముర్రుపాలలో అత్యంత పోషకాలు ఉంటాయని, వాటిని పుట్టిన పిల్లలకు తప్పక తాపించాలని ఆమె సూచించారు. డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు మాట్లాడుతూ తల్లి పాలలో ఉండే ప్రొటీన్ల వల్ల క్యాన్సర్ రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, డయేరియా వంటి జబ్బులు భవిష్యత్తులో రాకుండా ఉంటాయని తెలిపారు.

'బ్రాహ్మణ సంక్షేమ పథకాలకు నిధులు విడుదల'



హనుమంతరావు

కర్నూలు(సీ.క్యాంప్): బ్రాహ్మణుల సంక్షేమ పథకాలకు నిధులు విడుదల అవుతున్నందున ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏపీ బ్రాహ్మణ సంఘం జిల్లా కో-ఆర్డినేటర్ సముద్రాల హనుమంతరావు తెలిపారు. బుధవారం స్థానిక బ్రాహ్మణ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కశ్యప పథకం ద్వారా పించన్లు తీసుకునే బ్రాహ్మణ లబ్ధిదారులకు జూన్, జూలై రెండు నెలల పించన్లు ఎవరి బ్యాంక్ అకౌంట్ వారికి ఆగస్టు మొదటి వారంలోగా జమ చేస్తారన్నారు. భారతి పథకం అమలులో ఉన్నందున స్కాలర్‌షిప్ పొందే ప్రతి విద్యార్థి వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 6వ తరగతి వరకు రూ.5వేలు, 7 నుంచి 10వ తరగతి వరకు రూ.7 వేలు, ఇంటర్ విద్యార్థులకు రూ.15 వేలు, డిగ్రీ విద్యార్థులకు రూ. 25 వేలు, ఎంసెట్ ర్యాంక్ వారికి రూ.35 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. గరుడ స్కీము అమలులో ఉందన్నారు. మృతి చెందిన వారికి 45 రోజుల లోపల మరణ ధృవీకరణ పత్రం జత చేసి కార్పొరేషన్ కార్యాలయంలో అందజేస్తే రూ. 10వేలు తక్షణమే ఇస్తారన్నారు. కార్పొరేట్ ఛైర్మన్ ఎండీ మార్పుల కారణంగా త్వరలోనే చాణిక్య స్కీం ప్రారంభం అవుతుందని లబ్ధిదారులు రుణాలు మంజూరులో నిధులు విడుదలలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

సీఏ-డీపీసీసీలో మాస్టర్‌మైండ్స్ ప్రభంజనం

కర్నూలు(ఎడ్యుకేషన్): ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) ప్రకటించిన సీఏ-ఐపీసీసీ పరీక్ష ఫలితాల్లో మాస్టర్ మైండ్స్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు బ్రాంచ్ అడ్మిన్ ప్రిన్సిపాల్ శివనాగేశ్వరరావు, అకడమిక్ ప్రిన్సిపాల్ షేక్ రియాజ్ బాషా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆల్ ఇండియా స్థాయిలో సి.నవీన్ కుమార్ 23వ ర్యాంక్, జోగి హరీష్ 386 మార్కులు, పి.రుతుజ 363 మార్కులు సాధించినట్లు వారు తెలిపారు. ఉత్తమ ఉత్తీర్ణత శాతంతో పాటు సింగిల్ గ్రూప్, రెండు గ్రూపులలో ఉత్తీర్ణులైన వారు అధిక సంఖ్యలో ఉన్నారన్నారు.

బీసీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాసులు

కర్నూలు(ఎడ్యుకేషన్): బీసీ ఫెడరేషన్ కర్నూలు జిల్లా అధ్యక్షుడిగా రజక శ్రీనివాసులును ఎంపిక చేసినట్లు ఏపీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దేవపూజ ధనుంజయాచారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రజక శ్రీనివాసులు ఆదోని డివిజన్ అధ్యక్షుడిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పని చేశారు. జిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన శ్రీనివాసులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.



నియామక పత్రం తీసుకుంటున్న శ్రీనివాసులు

విద్యార్థుల ఆశలపై నీళ్లు చల్లొద్దు

ఎంటీఎఫ్ ఆర్థిక కార్యదర్శి వెంకటరెడ్డి

కర్నూలు(కార్పొరేషన్): రాష్ట్రంలోని మున్సిపల్ పాఠశాలల్లో చదివే దళిత, బహుజన విద్యార్థుల ఆశలపై నీళ్లు చల్లొద్దని మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ (ఎంటీఎఫ్) ఆర్థిక కార్యదర్శి టి.వెంకటరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. మున్సిపల్ పాఠశాలలో అధిక శాతం ఎస్సీ, బీసీ విద్యార్థులు ఉన్నారనీ, మున్సిపల్ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టొద్దని ఉపాధ్యాయ సంఘం నాయకులు ధర్నా, ఆందోళనలు నిర్వహించడం విడ్డూరంగా ఉందని వెంకటరెడ్డి తెలిపారు. మురికివాడల్లో నివసించే విద్యార్థులకు మున్సిపల్ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం చదువులు చెప్పిస్తామని ప్రభుత్వం చెబుతుంటే పాప్టో నాయకులు తెలుగు మీడియం కావాలని కోరడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా జడ్పీ సంఘాలు మున్సిపల్ పాఠశాలలపై ఆధిపత్యం వదులుకోవాలని వెంకటరెడ్డి కోరారు.

జాతీయ తైక్వాండో పోటీలకు జశ్వంత్



కర్నూలు(స్పోర్ట్స్): ఆగ్రాలో ఈనెల 4 నుంచి 6వతేదీ వరకు జరిగే 3వ జాతీయ స్థాయి తైక్వాండో చాంపియన్‌షిప్‌కు కర్నూలుకు చెందిన సీహెచ్ జశ్వంత్ (45 కేజీల విభాగంలో) ఎంపికయ్యారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలో బంగారు పతకం సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా తైక్వాండో సంఘం జిల్లా కార్యదర్శి జి.శోభన్‌బాబు, మార్షల్స్ అభినందనలు తెలిపారు.

నేడు బస్సుల్లో ఖాళీ సీట్ల వివరాలు

రూటు	ఏ/సీ బస్సులో		నాన్ ఏ/సీ బస్సులో	
	పగలు	రాత్రి	పగలు	రాత్రి
హైదరాబాద్	102	31	240	173
బెంగళూరు	31	29	200	182
చెన్నై	0	53	61	28
విజయవాడ	0	0	258	156

రిజర్వేషన్ కోసం సెల్: 9959225826 (కర్నూలు రూరల్)

దాడి కేసు నమోదు

గడివేముల: గడివేముల మండలం గని గ్రామానికి చెందిన బంగి రాముడుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు. పొలం పంపకాల విషయంలో తేడాలు రావడంతో అదే గ్రామానికి చెందిన రామసుబ్బుడుపై బంగి రాముడు దాడి చేశాడని తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

'భాషా పండితులకు రీ కౌన్సెలింగ్ నిర్వహించాలి'

కర్నూలు(ఎడ్యుకేషన్): జిల్లాలోని తెలుగు, హిందీ, ఉర్దూ భాషా పండితులకు రీకౌన్సెలింగ్ నిర్వహించాలని బహుజన టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కె.సతీష్ కుమార్, రవికుమార్, మహిళా కార్యదర్శి వి.మంజులవాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జీవోఎంఎస్ నెం.14, 15 ప్రకారం భాషా పండితులకు పదోన్నతులు ఇవ్వాలని, ఆ తర్వాతనే బదిలీలు నిర్వహించాలని నెల్లూరు, చిత్తూరు జిల్లాల మినహా మిగతా జిల్లాల్లో ఈ ప్రక్రియను శనివారం నాటికి పూర్తిచేయాలని పాఠశాల విద్యాకమిషనర్ ఆదేశాలు జారీ చేశారన్నారు. ఇటీవల నిర్వహించిన బదిలీలను రద్దుచేసి భాషా ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి బదిలీలకు రీకౌన్సెలింగ్ నిర్వహించాలని వారు తెలిపారు.

'నగరంలో నేడు విద్యుత్ కోత'

కర్నూలు(రాజ్‌విహార్): నగరంలో వివిధ ఫీడర్ల (విద్యుత్ లైన్ల) మార్పు కోసం గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈఈ తిరుపతిరావు, ఏడీఈ రంగస్వామి బుధవారం తెలిపారు. ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జమ్మిచెట్టు, ఖమేలా, రాంబొట్ల దేవాలయం, చిన్నమార్కెట్, పెద్దపడఖాన, వన్‌టౌన్, చిన్నమ్మవారిశాల, బేకార్‌కట్ట, చిత్తారివీధి, కుమ్మరివీధి, బొంగుల బజారు, పింజారిగేరి, గడ్డవీధి ప్రాంతాల్లో విద్యుత్ కోత ఉంటుందని వారు పేర్కొన్నారు.

ఉద్యమంగా మొక్కలు నాటాలి

నగరపాలక సంస్థ ఎస్ఈ శివరామిరెడ్డి



స్టాంటన్‌పురంలో మొక్కలు నాటుతున్న మున్సిపల్ అధికారులు

కర్నూలు(కార్పొరేషన్): నగరంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంగా కొనసాగించాలని నగరపాలక సంస్థ ఎస్ఈ శివరామిరెడ్డి కోరారు. బుధవారం నగరంలోని స్టాంటన్‌పురం, నంద్యాల చెక్ పోస్టు ప్రాంతాల్లో మున్సిపల్ ఇంజనీర్లు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయా కాలనీల్లో సుమారు 500 మొక్కలు నాటినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఈ శివరామిరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఇళ్లల్లో, వీధుల వెంట విరివిగా మొక్కలు నాటాలని, అవసరమైన మొక్కలు నగరపాలకసంస్థ నర్సరీల్లో సిద్ధంగా ఉన్నాయని ఎస్ఈ తెలిపారు. నగరంలో 13 డివిజన్లకు మొక్కలు సరఫరా చేస్తున్నామని, అవసరమైన వారు ఫోన్ చేస్తే మొక్కలు పంపే ఏర్పాటు చేస్తామన్నారు. ఆవెన్యూప్లాంట్, పెల్‌టోఫాం, ప్రగడ, పాదం, డైజోమియా లాంటి మొక్కలతో పాటు మామిడి, టెంకాయ, జామ, నిమ్మ, నేరేడు లాంటి పండ్ల మొక్కలు నగర పాలకసంస్థ నర్సరీల్లో సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

కాగా బుధవారం బాలాజీనగర్, స్టాంటన్‌పురం, విజయలక్ష్మీ నగర్, సంతోష్ నగర్, గీతాముఖర్జీ నగర్, మమతా నగర్‌లకు సుమారు 3వేల మొక్కలు పంపిణీ చేసినట్లు ఈఈ రమణమూర్తి తెలిపారు. కార్యక్రమంలో డీఈ రాజశేఖర్, ఏఈ శ్రీనివాసనాయుడు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

'బీసీ హాస్టళ్లలో వసతులు కల్పించాలి'



సమావేశంలో మాట్లాడుతున్న పాలెగార్ సత్యనారాయణ రాజు

కర్నూలు(ఎడ్యుకేషన్): జిల్లాలోని బీసీ సంక్షేమ వసతి గృహాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, స్నానపుగదులు వంటి కనీస వసతులు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పాలెగార్ సత్యనారాయణరాజు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం స్థానిక బి.క్యాంప్‌లోని బీసీ బాలుర వసతి గృహంలో కర్నూలు జిల్లా వసతి గృహ సంక్షేమాధికారుల సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణరాజు మాట్లాడుతూ ఏడాదికి సరిపడ డైట్, కాస్మోటిక్ చార్జీలను ఒకేసారి విడుదల చేయాలన్నారు. వసతి గృహంలో ఉన్న స్టోర్‌లోని సరుకులకు విద్యార్థుల హాజరుతో సరిచూసినప్పుడు తరుగు వస్తోందని, తనిఖీ అధికారులు 10 శాతం వెసులుబాటు కల్పించాలన్నారు. వసతిగృహాల్లో విద్యార్థుల నిష్పత్తి ప్రకారం నాల్గో తరగతి సిబ్బందిని వెంటనే నియమించాలన్నారు. జీవో నెం. 559 ప్రకారం కళాశాల వసతి గృహాలకు అనుగుణంగా గ్రేడ్-1 హెచ్‌డబ్ల్యూవో పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. నాల్గో తరగతి సిబ్బంది నుంచి పదోన్నతులు పొందిన డబ్ల్యూహెచ్‌వో లందరినీ రెగ్యులర్ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మూడు విడతల డీఏలు, పీఆర్‌సీ అరియర్స్‌ను వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు క్యాష్‌లెస్ వైద్యానికి జారీ చేసిన హెల్త్‌కార్డులను కార్పొరేట్ వైద్యశాలలు అనుమతి ఇవ్వడంలేదని, ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా ఉద్యోగుల ఆరోగ్యం కాపాడాలన్నారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.శ్రీనివాసులు, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్.విక్టోరియారాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి అదురు శివుడు, ఆర్థిక కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, అసోసియేట్ అధ్యక్షుడు జి.శ్రీనివాసులు, హారతీదేవి, గిరిజారెడ్డి, పి.శ్రీనిఅవసులు, విజయుడు, మాదప్ప, భీమలింగప్ప, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న న్యూ క్రాఫ్ట్ ఇండియా ప్రదర్శనలు



న్యూ క్రాఫ్ట్ ఇండియా ఎగ్జిబిషన్‌లో ఉన్న వస్త్రాలు

కర్నూలు (కల్చరల్): న్యూ క్రాఫ్ట్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత, హస్తకళా ప్రదర్శనలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. బుధవారం స్థానిక ఆర్ఎస్ రోడ్డులోని ఏపీ ఆగ్రో సంస్థ మైదానంలో ఈ ప్రదర్శనలను సంస్థ నిర్వాహకులు ఎం. శ్రీనివాస్, ఎండీ పాషా ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ న్యూ క్రాఫ్ట్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో చేనేత, హస్తకళా ఉత్పత్తిదారులను ప్రోత్సహించే విధంగా ఈ ప్రదర్శనలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఉత్పత్తిదారులు నేరుగా అమ్ముకునేలా, దళారులు లేకుండా స్వల్ప ఆదాయంతో వీటిని విక్రయిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన చేనేత ఉత్పత్తిదారులు కలంకారీ, మంగళగిరి, గద్వాల చీరలు, లక్నో చికెన్ వర్క్, తమిళనాడు, జైపూర్ బెడ్‌షీట్లు, వరంగల్ టవల్స్, కాశ్మీరీ టాప్స్, బెంగాలీ కాటన్, బెనారస్ కాటన్ చీరలు వంటివి విక్రయిస్తున్నట్లు తెలిపారు.

హస్తకళా ఉత్పత్తుల్లో రాష్ట్రానికి చెందిన ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలు, హైదరాబాదు మేలి ముత్యాలు, జైపూర్ చెప్పులు, సారంగాపూర్ చెక్క వస్తువులు, కోల్‌కతా లెద ర్ వస్తువులు, రాజస్థాన్ గాజులు, ఇమిటేషన్ జ్యూయలరీ వంటివి ఈ ప్రదర్శనలో లభిస్తాయన్నారు. వీటితోపాటు గృహోపకరణాలు, పింగాణీ వస్తువులు తక్కువ ధరల్లో అందిస్తున్నామని, ఈ ప్రదర్శ ఆగస్టు 27 వరకు కొనసాగుతుందని వివరించారు.

అవాస్తవ ప్రచారాలు మానుకోవాలి

అనంతపురం జడ్పీ చైర్మన్ చమన్

నంద్యాల: వాస్తవాలతో ప్రజల మనసులు గెలవాలే తప్ప.. అవాస్తవ ప్రచారాలు చేస్తే పుట్టగతు లుండవని, ఈ విషయాన్ని వైసీపీ నాయకులు, ఆ పార్టీ పత్రిక, ఛానల్ తెలుసుకోవాలని అనంతపురం జిల్లా పరిషత్ చైర్మన్ చమన్ అన్నారు. బుధవారం మూలసాగరంలో వార్డు ప్రచార కార్యక్రమం జరిగింది. చమన్‌తో పాటు పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగూర్‌మీరా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చమన్ మాట్లాడుతూ కానాల గ్రామంలో 500 మందికిపైగా దూదేకుల కులస్థులు తనకు, మంత్రులకు అఖండ స్వాగతం పలికితే దీన్ని ఓర్వలేక వైసీపీ పత్రిక అవాస్తవాలను ప్రచురించిందని విమర్శించారు. నాగూర్‌మీరా, కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో దూదేకుల సంఘం నాయకులు బాబులాల్, సాయిబాబా, యాల్లూరు ఉసేన్, నూర్‌బాషా, మిద్దె ఉసేని, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్పొరేషన్ ఆరోగ్య అధికారిగా వీరశేఖర్



కర్నూలు(కార్పొరేషన్): నగరపాలక సంస్థ ఆరోగ్య అధికారిగా డాక్టర్ ఎం.వీరశేఖర్ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న ఎంహెచ్‌వో డాక్టర్ కళ్యాణ చక్రవర్తి రెండు నెలల క్రితం బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో ఓర్వకల్లు మండలం హుశ్శేనాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య అధికారిగా పనిచేస్తున్న వీరశేఖర్‌ను నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మున్సిపల్ ఆరోగ్య అధికారిగా ఆయన బాధ్యతలు చేపట్టారు.

6న జూనియర్ సివిల్ జడ్జిల మోడల్ టెస్ట్

కర్నూలు(లీగల్): ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం జూనియర్ సివిల్ జడ్జి మోడల్ టెస్ట్‌ను నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ కేంద్ర కమిటీ సభ్యుడు కే.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మోడల్ టెస్ట్‌ను స్థానిక ప్రసూనా లా కళాశాలలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఈ టెస్ట్ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒకేసారి నిర్వహిస్తున్నామని, అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

6న జిల్లా స్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్

కర్నూలు(స్పోర్ట్స్): జిల్లా ఫుట్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో డీఎస్ఏ ఔట్‌డోర్ స్టేడియంలో బాలుర అండర్-14కు ఆదివారం అంతర్ పాఠశాలల ఫుట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు పోటీల నిర్వాహకులు ఎంఎండీ బాషా తెలిపారు. క్రీడాకారులు 2003 సంవత్సరం జనవరి 1వ తేదీ నుంచి 31.12.2004 మధ్య జన్మించి ఉండాలన్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డుతో పోటీల్లో పాల్గొనాలని ఆయన తెలిపారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు జిల్లా జట్టును ఎంపిక చేస్తామన్నారు. వివరాలకు 9989460225, 9885965467 సంప్రదించాలని జిల్లా సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు తెలిపారు.

లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలి: పీడీఎస్‌యూ



డీవీఈవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు, విద్యార్థులు

కర్నూలు(ఎడ్యుకేషన్): జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ల పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వానికి పీడీఎస్‌యూ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక డీవీఈవో కార్యాలయం ఎదుట విద్యార్థులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఓంకార్ మాట్లాడుతూ ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. అలాగే కళాశాలలో పూర్తి స్థాయి వసతులు కల్పించాలన్నారు.

ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు కర్రెప్ప, బాలు, నాగేశ్, ఉదయ్, కిరణ్, అబిలాష్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపులు తొలగించాలి

నేడు అఖిలపక్ష పార్టీల సమీక్ష సమావేశం

కల్లూరు: కల్లూరు వక్కెరవాగు సమీపంలో ఏర్పాటు చేసిన మద్యం షాపులు తొలగించేవరకు పోరాటం ఆగదని సీపీఎం కల్లూరు నాయకులు రమణమూర్తి బుధవారం తెలిపారు. ఈ మేరకు గురువారం కల్లూరులోని ఊరువాకిలి వద్ద అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాలతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వక్కెరవాగు వద్ద మద్యంషాపులు తొలగించేవరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. అఖిలపక్ష పార్టీ నాయకులు అందరూ హాజరై కార్యాచరణ రూపొందించాలని ఆయన సూచించారు.

గాడితప్పిన పాలన

- ఆర్టీసీ బస్టాండ్ స్టాల్స్‌లో ఎంఆర్‌పీ ఉల్లంఘన
- ఇష్టారాజ్యంగా వస్తువుల విక్రయాలు
- వినియోగపడని మూడు చక్రాల సైకిళ్లు
- అధికారుల పర్యవేక్షణ కరువు

కర్నూలు(రూరల్): కర్నూలు కొత్త బస్టాండ్‌లో పాలన గాడితప్పింది. ఇక్కడ రెండు డిపోలు ఉండగా 19 ప్లాట్‌ఫామ్‌లున్నాయి. ప్రతిరోజూ 2100కు పైగా బస్సులు వివిధ ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తుంటాయి. దీంతో 24 గంటలు ప్రయాణికులతో బస్టాండ్ కిటకిటలాడుతోంది. రోజూ సుమారు 60 వేల మంది బస్సుల ద్వారా రాకపోకలు సాగిస్తుంటారు. మహాశివరాత్రి, సంక్రాంతి, దసరా, దీపావళి పండుగలతో పాటు సెలవులు, వివాహాలు, ఇతర శుభ దినాల్లో ప్రయాణికుల సంఖ్య లక్షకు పైగా ఉంటుంది. రూ.కోటికి పైగా ఆదాయం వస్తుంది. రాష్ట్రంలో విశాఖపట్నం, తిరుపతి, గుంటూరు, విజయవాడ, తర్వాత రాష్ట్రంలోనే నాలుగోస్థానం కర్నూలు బస్‌స్టేషన్‌కు ఉంది. అలాంటి చోట ప్రయాణికుల సమస్యను గాలికి వదిలేశారు. నిరంతరం పర్యవేక్షించాల్సిన అధికారులు కరువైపోయారు.



మూలన పడేసిన ట్రైసైకిల్స్

ఇష్టారాజ్యంగా వస్తువు విక్రయాలు

కొత్తబస్టాండ్‌లో ఉన్న కొన్ని స్టాల్స్‌నిర్వహకులు ఎంఆర్‌పీ ధరలకు తూట్లు పొడుస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో ఇష్టానుసారంగా వస్తువుల విక్రయాలు జరుపుతున్నారు. తద్వారా ప్రయాణికులను నిలువుదోపిడి చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా కూల్ డ్రింక్స్‌లో ఎంఆర్‌పీ ధరల కంటే ఒక్కొక్క దానిపై రూ.5 చొప్పున ప్రయాణికుల నుంచి అదనంగా వసూలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బస్టాండ్‌లోని ఏటీఎం కార్యాలయం పక్కన ఉన్న ఓ కూల్ డ్రింక్స్ దుకాణంలో హెరిటేజ్ బాదంపాలు బాటిల్‌పై రూ.25లు ఎంఆర్‌పీ ధర ఉండగా ప్రయాణికుడికి మాత్రం రూ. 30లకు విక్రయించారు. బాటిల్‌పై ధర చూసి విక్రయదారుడు ప్రశ్నించగా తిరిగి రూ. 5లు స్టాల్స్ నిర్వాహకులు వెనక్కు ఇచ్చాడు. పైగా ఆదుకాణంలో ఎంఆర్‌పీ ధరల పట్టిక లేక పోవడం గమనార్హం. అదేకోవలో బస్టాండ్ యందు చాలా స్టాల్స్ నిర్వహకులు ఇదే తంతు నిర్వహిస్తూ ప్రయాణికులను మోసం చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.



బస్టాండ్‌లో కూల్‌డ్రింక్స్ దుకాణాలు

వినియోగ పడని మూడు చక్రాల సైకిళ్లు

బస్టాండ్ యందు బస్సు కోసం, వచ్చిన రోగులు బస్సు దిగిన వికలాంగులు ఇతర కారణాలతో నడవలేని వారి కోసం ఆర్టీసీ ప్రత్యేకంగా మూడు చక్రాల సైకిళ్లను సిద్ధం చేసింది. ఆ సైకిల్‌ను బస్టాండ్ ముఖద్వారం వద్ద దిమ్మెకు గొలుసుతో కట్టి తాళం వేశారు. ఆ తాళాలను ఓ ప్రైవేటు వ్యక్తికి అప్పగించారు. ట్రైసైకిళ్లను వినియోగించుకోకపోవడంతో మూలన పడేశారు. ఎంక్వైరీ కేంద్రం వద్ద ఉండాల్సిన సైకిల్ ఓ మూలన ఎవరికీ పనికి రాకుండా పోయాయి. చేసేది ఏమీ లేక రోగులు, వికలాంగులు, రెండు కాళ్లు కోల్పోయిన ప్రయాణికులు అష్టకష్టాలు పడుతూ నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

పర్యవేక్షణ కరువు

డిపోమేనేజర్‌గా బదిలీ చేయడంతో ఆ పోస్టు ఖాళీ ఏర్ప డింది. సుమారు రెండు నెల లు కావస్తున్నా ఆర్టీసీ యాజమాన్యం ఎవ రినీ కూడా నియమించలేదు. పైగా ఈ పోస్టును పూర్తిగా ఎత్తివేసే ఆలోచనలో ఆర్టీసీ యాజమాన్యం ఉన్నట్లు తెలిసింది. ఇదే జరిగితే బస్టాండ్‌లో పాలన మరింత అస్తవ్యస్థంగామారి స్టాల్స్ యందు ఎంఆర్‌పీ ధరలకు రెక్కలు వచ్చే పరిస్థితి నెలకొంటుందని ప్రయాణికులు చెబుతున్నారు.

-ప్రసాద్, బస్టాండ్ ఏటీఎం ఎమ్మిగనూరు

అధిక ధరలకు అమ్ముతున్నారు



బస్టాండ్‌లోప స్టాల్స్‌లో ఏ వస్తువు కొన్నా ఎంఆర్‌పీ ధరల కంటే అధిక ధరలకుఅమ్ముతున్నారు. దీంతో ప్రయాణికులు ఏమికొనాలన్నా ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించాలి. అధిక ధరలకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకోవాలి.

- గౌస్, ప్రయాణికుడు

అన్ని కూల్‌డ్రింక్స్‌పై తీసుకుంటాం



మా షాపులో అమ్మే అన్ని రకాల కూల్‌డ్రింక్స్‌పై రూ. 5 అదనంగా తీసుకుంటాం. కూలింగ్ కోసం వసూలు చేస్తాం.

- రవి, స్టాల్స్ నిర్వహకుడు

పోలీస్ స్టార్స్

- హోదాను తెలిపే నక్షత్రాలు
- ఎస్పీ నుంచి హోంగార్డు వరకు ప్రత్యేక గుర్తింపు చిహ్నాలు
- డ్రస్ కోడింగ్‌లోనూ తేడాలు
- టోపీలలో మార్పులు

కర్నూలు: పోలీసులు వివిధ రకాల విధులు నిర్వహిస్తుంటారు. వాహనాలు తనిఖీలు చేస్తుంటారు. ఏదైనా సంఘటనలు జరిగినప్పుడు హాజరవుతుంటారు. పోలీస్‌శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ ధరించే యూనిఫామ్ ఒక్కటైనా కొన్ని గుర్తుల(స్టార్స్)ను బట్టి ఫలానా హోదా అధికారి అని సులభంగా గుర్తించవచ్చు. పోలీసుల్లో ఏ ర్యాంకు అధికారి వచ్చారో.. అందులో ఎవరిని ఎలా గుర్తు పట్టాలో తెలిపే ప్రత్యేక కథనం ఇది..

సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ)

ఈ అధికారి జిల్లాలో ఉన్న పోలీసులందరికి బాస్‌గా వ్యవహరిస్తారు. వీరి యూనిఫాంలో ఎడమవైపుగా నల్లటి రంగు దారం (బైనార్ట్)తో పాటుగా తలపై గుండ్రటి టోపీ, చేతిలో చిన్నసైజు కర్ర, రెండు భుజాలపై ఒక నక్షత్రపు ఆకారం గుర్తుకు తోడు ఇరువైపుల ఒకటి చొప్పున అశోక చిహ్నాలు ఉంటాయి. తలపై గుండ్రటి టోపీ ఆధారంగా వీరిని ఎస్పీగా గుర్తించవచ్చు. ఈ అధికారికి ప్రత్యేక వాహనాన్ని ఇద్దరు నుంచి నలుగురు వరకు బాడీ గార్డు (గన్‌మెన్)లతో ఎస్కార్ట్ వాహనాన్ని కేటాయిస్తారు. జిల్లాలోని శాంతిభద్రతలు కాపాడటం, డీఎస్పీలు, సీఐల విధులను పర్యవేక్షించడం, సీఐలు, ఎస్సైల బదిలీల్లో కీలకపాత్ర, కానిస్టేబుళ్ల బదిలీలకు ప్రతి ఏడాది కౌన్సెలింగ్ నిర్వహించడం, హోంగార్డుల నియామకం, జీతభత్యాల పర్యవేక్షణ వీరి బాధ్యతలు.

అడిషినల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఏఎస్పీ)

ఎస్పీ తర్వాత ఈయన రెండో బాస్‌గా వ్యవహరిస్తారు. వీరు ధరించే యూనిఫాం కూడా డీఎస్పీ స్థాయి అధికారితో సమానంగా ఉంటుంది. వీరు ఎడమవైపుగా నల్లటి రంగు దారం (బైనార్ట్)తోపాటుగా తలపై గుండ్రటి టోపీ, రెండు భుజాల పైన భాగంలో అశోకచిహ్నం, చేతిలో చిన్న సైజు కర్ర ఉంటుంది. ఈ స్థాయి అధికారికి ప్రత్యేక వాహనంతో పాటు ఇద్దరు బాడీగార్డు (గన్‌మెన్)లను కేటాయిస్తారు.

డివిజనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)



డివిజన్‌లోని పోలీస్‌స్టేషన్‌లకు ఈ అధికారి బాస్‌గా ఉంటారు. డివిజన్‌లో ఉన్న సర్కిల్ కార్యాలయాలకు ఈయన అధికారిగా వ్యవహరిస్తారు. వీరు దరించే యూనిఫాం మాత్రం కాస్త వేరుగా ఉంటుంది. ఎడమవైపుగా నల్లటిరంగు దారం (బైనార్ట్)ను వీరు ధరిస్తారు. దీంతో పాటుగా రెండు భుజాలకు పైన మూడు నక్షత్రపు ఆకారం గుర్తులు ఉంటాయి. వీరు ప్రత్యేకంగా ఎలాంటి తుపాకిని ధరించరు. ఈ స్థాయి వారికి ప్రాంతాన్ని బట్టి ఒకరి నుంచి ఇద్దరి వరకు బాడీ గార్డ్స్ (గన్‌మెన్)లను కేటాయిస్తారు. అలాగే వీటికి ప్రత్యేకంగా ఓ వాహనాన్ని కూడా ఇస్తారు. వీరి తలపై గుండ్రటి టోపితో పాటు విధి నిర్వహణలో వీరి చేతిలో చిన్న సైజు గల ఓ కర్ర కూడా ఉంటుంది. జిల్లాలో ఆరు సబ్ డివిజన్లలో ఆరు మంది డీఎస్పీలు ఉన్నారు. వీరితో పాటు ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ-1, -2, ట్రాఫిక్ డీఎస్పీ, మహిళా పోలీస్‌స్టేషన్ డీఎస్పీ, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ, సీసీఎస్ డీఎస్పీలు ఉన్నారు.

సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)

మూడు, నాలుగు పోలీస్‌స్టేషన్లు ఒక సర్కిల్‌గా ఏర్పాటు చేసి సీఐని కేటాయిస్తారు. నగరంలో అయితే ఒక్కో స్టేషన్‌కు ఒక్కో సీఐని కేటాయిస్తారు. ఈ అధికారి యూనిఫాంపై రెండు భుజాలపై మూడేసి నక్షత్ర గుర్తులుంటాయి. ఇవి ఉంటే వీరిని సిఐగా గుర్తించవచ్చు. వీరి యూనిఫాం నడుము భాగంలో తుపాకి ఉంటుంది. ప్రత్యేకంగా వాహనాన్ని, ప్రాంతాన్ని బట్టి గన్‌మెన్‌ను కేటాయిస్తారు. మూడు నుంచి నాలుగు మండలాల పోలీస్‌స్టేషన్లకు సీఐ బాస్‌గా వ్యవహరిస్తారు. కర్నూలు, నంద్యాల, ఆదోనిలోని పోలీస్‌స్టేషన్‌లన్నీ అప్‌గ్రేడ్ అయ్యాయి. మొత్తం 36 సర్కిల్ పోలీస్ స్టేషన్లు ఉన్నాయి.

సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ)

మండలానికి చెందిన పోలీస్‌స్టేషన్ వీరి అధీనంలో ఉంటుంది. వీరి యూనిఫాంలో ఎడమవైపున ఎర్రరంగా దారం (బెనార్ట్)తో పాటుగా కుడివైపున నడుము భాగాన తుపాకిని కలిగి ఉంటారు. అంతే కాకుండా వీరు ధరించే యూనిఫాంలో రెండు భూజాలపైన రెండేసి నక్షత్ర ఆకారం గుర్తులు, గోధుమ రంగు షూ ఆధారంగా వీరిని ఎస్సైలుగా గుర్తించవచ్చు. పోలీస్‌స్టేషన్‌లో ఉన్న సిబ్బందికి ఈ అధికారి బాస్‌గా వ్యవహరిస్తారు. కేసులను తయారుచేసే అధికారం ఉంటుంది. వీరిని కూడా ప్రత్యేకంగా ఓ పోలీస్ వాహనాన్ని కేటాయిస్తారు. జిల్లాలో 85 పోలీస్‌స్టేషన్లు ఉన్నాయి. అప్‌గ్రేడ్ అయిన స్టేషన్లలో ముగ్గురు లేదా నలుగురు ఎస్సైలు ఉంటారు. ఇక్కడ ఎస్‌హెచ్‌వోగా సీఐ వ్యవహరిస్తుంటారు.

అడిషనల్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ఐ)

వీరి విధి నిర్వహణ మాత్రం ఎస్సై స్థాయి అధికారితో సమానంగా ఉంటుంది. కానీ హోదా మాత్రం ఎస్సై స్థాయి కంటే తక్కువగా ఉంటుంది. వీరి యూనిఫాంలో ఎడమవైపున ఉవ్వెత్తుగా ఉన్న ఎర్రరంగు దారం (బైనార్ట్)తో పాటు రెండు భుజాలపై ఒక నక్షత్రం, నడుముకు గోదుమ వర్ణంతో కూడిన బెల్ట్ ఉంటుంది.

సివిల్ హెడ్ కానిస్టేబుల్


సివిల్ హెడ్ కానిస్టేబుల్ యూనిఫాంలో కుడిపైపున మూడు గీతలు గీసిన బంగారం లేదా ఎర్రవర్ణంతో కూడిన గుర్తు ఉంటుంది. అంతే కాకుండా ఎడమవైపు నల్లటి ఒకే మడతతో కూడిన ఉవ్వెత్తుగా ఉన్న (విజిల్ బైనార్ట్), తలపై నీలిరంగు టోపి ఉంటుంది.

కానిస్టేబుల్

హోంగార్డు స్థాయి కంటే వీరి స్థాయి కాస్త ఎక్కువ. వీరు వేసుకునే యూనిఫాంలో ఎడమవైపు రెండు మడతలు కలిగిన నల్లటి దారం (విజిల్ బైనార్ట్)తో పాటుగా కుడివైపున 'సత్యమేవ జయతే' అనే నీలిరంగుతో కూడిన గుర్తు ఉన్న స్టిక్కర్ ఉంటుంది. వీరు తలపై నీలిరంగు టోపిని ధరిస్తారు.

హోం గార్డు

కానిస్టేబుల్ కంటే తక్కువ స్థాయిగా వీరిని పరిగణిస్తారు. వీరు ధరించే యూనిఫాంలో కుడి, ఎడమ భాగాల్లో ఎలాంటి దారం (లైనార్ట్) ఉండదు. తలపై గుండ్రటి టోపీని మాత్రమే పెట్టుకుంటారు. కానిస్టేబుళ్‌తో పోలిస్తే హోంగార్డు ఇద్దరు ఒకేలా కనిపిస్తారు. అయితే నడుం భాగంలో క్లాత్‌తో తయారు చేసిన బెల్టును వీరు ధరిస్తారు.



ఉపాధి కూలీలకు జాబ్‌కార్డు తప్పనిసరి: ఏపీవో

సి.బెళగల్: ఉపాధి కూలీలకు జాబ్‌కార్డు తప్పనిసరి అని ఏపీవో కేజీ నాయక్ అన్నారు. బుధవారం టెక్నికల్ సిబ్బందితో సమావేశమయ్యారు. మండల పరిధిలోని 12 గ్రామ పంచాయతీల్లో ఉపాధి పనులకు వచ్చే కూలీలు, జాబ్‌కార్డు, ఆధార్ నెంబరు, వ్యక్తిగత బ్యాంకు ఖాతా తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని అన్నారు. రైతులు ఖాళీ పొలాల్లో ఫారంపాండ్ గుంతలు తవ్వుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో ఈసీ మల్లికార్జునగౌడ్, టెక్నికల్ అసిస్టెంట్లు రాంశంకర్, కిశోర్‌కుమార్, అరుణ ఉన్నారు.

'శిశువుకు అమ్మపాలు అమృతం'


ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఐసీడీఎస్ అధికారులు

ఓర్వకల్లు: అప్పుడే పుట్టిన శిశువుకు అమ్మపాలు అమృతం లాంటివని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షమీలాబీ అన్నారు. తల్లి పాల వారోత్సవాల సందర్భంగా మంగళవరం మండలంలోని హుసేనాపురం గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. శిశువుకు ముర్రుపాలు శ్రేష్ఠం, అమ్మపాలు ఆరోగ్యకరం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిశువు పుట్టిన గంటలోపే ముర్రుపాలు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. రెండు గంటలకోసారి తల్లులు పిల్లలకు పాలు ఇవ్వాలని కోరారు. ముర్రుపాలు తాపడం వల్ల బిడ్డలు ఆరోగ్యంగా ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో వర్కర్లు రోజమ్మ, శాంతికుమారి, రంగమ్మ, రాములమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి వ్యాక్సిన్ వేయించుకోవాలి: ఎంఈవో


విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న ఎంఈవో ఫైజున్నిసాబేగం

ఓర్వకల్లు: 9 నెలల నుంచి 15 సంవత్సరాల వరకు గల పిల్లలందరూ తట్టు, రుబెల్లా వ్యాధి నివారణకు వ్యాక్సిన్ తప్పకుండా వేయించుకోవాలని ఎంఈవో ఫైజున్నీసా బేగం కోరారు. బుధవారం ఓర్వకల్లులో వ్యాక్సిన్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రతి విద్యార్థికీ తట్టు, రుబెల్లా వ్యాక్సిన్ వేస్తున్నామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

'రూ.7 లక్షలతో చెత్తనుంచి సంపద తయారీ కేంద్రం'


చెత్తనుంచి సంపద తయారీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో షేక్ అమానుల్లా, ఈవోఆర్డీ

గూడూరు: గూడూరు మండలంలోని బూడిదపాడు గ్రామంలో రూ. 7 లక్షల రూపాయలతో చెత్తనుంచి సంపద తయారీ కేంద్రం నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఎంపీడీవో షేక్ అమానుల్లా చెప్పారు. బుధవారం ఈవోఆర్డీ నాగేశ్వరరెడ్డితో కలిసి ఎంపీడీవో షేక్ అమానుల్లా బూడిదపాడు గ్రామంలో పర్యటించారు. చెత్తతో సంపద తయారు కేంద్రం పనులను పరిశీలించారు. నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలని సూచించారు.

'పొదుపు మహిళలు రుణాలు సక్రమంగా చెల్లించాలి'


పొదుపు లక్ష్మి మహిళలతో మాట్లాడుతున్న ఏపీఎం

సి.బెళగల్: పొదుపు మహిళలు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని ఏపీఎం జయశ్రీ అన్నారు. బుధవారం మండల ఐకేపీ కార్యాలయంలో పొదుపు మహిళలతో సమావేశమయ్యారు. మండల పరిధిలోని 12 గ్రామ పంచాయతీల్లో 960 పొదుపు సంఘాల్లో 680 పొదుపు సంఘాలు మాత్రమే తీసుకున్న రుణాలను చెల్లించడంలో నిర్లక్ష్యం తగదన్నారు.

అలాగే వ్యక్తిగత రుణాలు, గొర్రెల పెంపకం, చేతివృత్తుల వారు తప్పనిసరిగా రుణాలు చెల్లించాలని కోరారు. సమావేశంలో సీసీలు గోవిందు, మారెన్న, పొదుపు మహిళలు ఉన్నారు.

అప్పుల ఊబిలో ఎన్టీఆర్ ఇళ్ల లబ్ధిదారులు

బిల్లుల చెల్లింపులో జాప్యం ● లబ్ధిదారులను వేధిస్తున్న హౌసింగ్ అధికారులు


బిల్లులు అందక అర్ధాంతరంగా నిలిచిపోయిన ఎన్టీఆర్ ఇల్లు

కోడుమూరు: ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంతో సొంతింటి కల నెరవేరుతుందని పేద లబ్ధిదారులు ఎంతో ఆశపడ్డారు. ఎన్టీఆర్ ఇల్లు మంజూరైందనే ఆనందంలో ఉన్న ఇంటిని కూల్చి నిర్మాణ పనులు ప్రారంభించారు. ప్రభుత్వం దశల వారిగా రూ.1.50 లక్షలు లబ్ధిదారుల ఖాతాలో వేయాల్సిఉంది. అయితే అధికారుల నిర్లక్ష్యం కారణంగా బిల్లులు అందక కొంత మంది లబ్ధిదారులు అప్పు చేసి ఇల్లు కడుతుండడంతో ఇల్లు, ఒళ్లు గుల్లవుతోంది. అప్పుల ఊబిలో చిక్కి విలవిల్లాడుతున్నారు. హౌసింగ్ అధికారుల చూట్టూ తిరుగుతున్న లబ్ధిదారులకు అధికారులు లంచాల కోసం షరతులు విధిస్తూ చుక్కలు చూపిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అప్పులు చేయలేక కొంత మంది ఇళ్ల నిర్మాణాన్ని మధ్యలోనే ఆపేస్తున్నారు. పేదోడి సొంతింటి కల ఏమో గాని ఉన్న ఇంటిని కూడా కూల్చేసుకొని కష్టాలను కొనితెచ్చుకొంటున్నామని లబ్ధిదారులు వాపోతున్నారు.

కోడుమూరు మండలంలో 2016 - 2017 సంవత్సరానికి 179 మందికి ఎన్టీఆర్ ఇళ్లు మంజూరయ్యాయి. ఆరు నెలల్లో ఇళ్లు నిర్మించుకోకపోతే బిల్లులు రావని హౌసింగ్ అధికారులు బలవంతంగా సుమారు 75 మంది లబ్ధిదారుల చేత ఉన్న ఇళ్లను కూలగొట్టించారు. అధికారుల ఆదేశాల మేరకు ఏడాది కిందట లబ్ధిదారులు ఎన్టీఆర్ ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. అద్దె ఇళ్లలో నివాసం ఉంటూ అప్పులు చేసి ఇల్లు నిర్మించుకొంటున్నారు. ప్రభుత్వం బిల్లులు సకాలంలో అందిస్తే చేసిన అప్పులో కొంతైనా తీర్చవచ్చని లబ్ధిదారులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. హౌసింగ్ అధికారులు బిల్లుల మంజూరు జాప్యం చేయడంతో లబ్ధిదారుల నిరాశ చెందుతున్నారు. దీనికి తోడు ఇంటికి చేసిన అప్పుల వల్ల ఒత్తిళ్లు పెరుగుతున్నాయని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో ఎక్కడికి వెళ్లినా అప్పులు చేసి ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసినప్పటికీ సగం బిల్లులు అందలేదని వాపోతున్నారు. మరి కొందరు అప్పులకు భయపడడంతో మొండి గోడలే దర్శనమిస్తున్నాయి. కేవలం అధికారుల నిర్లక్ష్యం వలనే ప్రభుత్వం లక్ష్యం నీరుగారుతోందని విమర్శలు వెలువడుతున్నాయి.

ఎనీ టైం మూతే..

స్థానిక హౌసింగ్ కార్యాలయం తలుపు తెరుచుకోవడమే గగనమైంది. ఇక్కడ పని చేస్తున్న ఈఏ సోమవారం మాత్రమే కనిపిస్తాడని లబ్ధిదారులు చెబుతున్నారు. బిల్లులు ఎప్పుడు వస్తాయని చెప్పేవారే ఇక్కడ కరువయ్యారని వాపోయారు. బిల్లుల సమస్య గూర్చి డీఈ బాలవెంకటరెడ్డికైనా చెప్పుకొందామంటే ఆయన కర్నూలుకే పరిమితం అయ్యారని, ఆయన ముఖం ఇంతవరకు చూడలేదని లబ్ధిదారులు పేర్కొంటున్నారు.

అప్పు చేసి ఇల్లు నిర్మించుకొన్నాను: అనసూయమ్మ, కోడుమూరు



ఎన్టీఆర్ ఇంటిని నిర్మించుకొనేందుకు అప్పులపాలయ్యాం. ఉన్న ఇంటిని పడగొట్టి అద్దె ఇంట్లో ఉండి ఇంటిని పూర్తి చేశాం. ఇంత వరకు ఒక్క పైసా కూడా చేతికి అందలేదు. అధికారుల మాటలు నమ్మి ఇంటిని నిర్మించుకొంటే అప్పులు మిగిలాయి.

కలెక్టర్ స్పందించాలి: రాజు, ఏఐటీయూసీ, తాలూకా కార్యదర్శి



హౌసింగ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా బిల్లులు అందడం లేదు. మండలంలో 179 ఇళ్లు మంజూరయితే 75 ఇళ్లు మాత్రమే నిర్మాణ దశలో ఉన్నాయి. ఇందులో చాలా మందికి పైసా కూడా అందని పరిస్థితి ఉంది. ఎన్టీఆర్ ఇంటి నిర్మాణం చేపట్టిన వారి పరిస్థితి చూసి మిగిలిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించేందుకు ముందుకు రావడం లేదు. అధికారుల వల్ల ప్రభుత్వానికి మచ్చ వస్తోంది.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి: ఎంఈవో


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో అనంతయ్య

కోడుమూరు: మధ్యాహ్న భోజనం పథకంలో సూచించిన మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని ఎంఈవో అనంతయ్య కోరారు. బుధవారం స్థానిక కొండపేట స్కూల్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. 230 మంది విద్యార్థుల్లో 169 మంది విద్యార్థులు పాఠశాలకు హాజరయినట్లు గుర్తించారు. ఏ మోతాదులో విద్యార్థులకు భోజనాన్ని అందిస్తున్నారని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. భోజన పథకాన్ని సక్రమంగా అమలు చేసి విద్యార్థులకు సరిపడా అన్నాన్ని అందించాలని హెచ్‌ఎం ఉమాదేవిని ఆదేశించారు. అనంతరం డాక్టర్ అనురాధ పిల్లకు నిర్వహించే ఫిజియో థెరపీని ఆయన పర్యవేక్షించారు.

'వీఆర్వోలు రెవెన్యూ గ్రామాల్లో ఉండాలి'

సి.బెళగల్: గ్రామ రెవెన్యూ అధికారులు రెవెన్యూ గ్రామాల్లో ఉండాలని తహసీల్దార్ అన్వర్‌హుసేన్ వీఆర్వోలకు సూచించారు. బుధవారం గ్రామ వీఆర్వోలతో మాట్లాడుతూ మండల పరిధిలోని పది రెవెన్యూ కార్యాలయాల్లో వీఆర్వోలు ఉండాలన్నారు. అలాగే రైతులు ఆన్‌లైన్ అడంగల్, చుక్కల భూములు, వెబ్ ల్యాండ్, వంక పోరంబోకు, కాల్వ పోరంబోకు భూముల వివరాలను సేకరించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని చౌక దుకాణాలను తనిఖీ చేసి నిత్యావసర సరుకులు కార్డుదారులకు అందేలా చూడాలని సూచించారు.

కార్డుదారులు ఫిర్యాదు చేస్తే డీలర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఆయా గ్రామాల వీఆర్వోలు, డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్, ఆర్ఐ శారద ఉన్నారు.

సర్వర్ పనిచేయక నిలిచిన ప్రజాపంపిణీ


ప్రజాపంపిణీ మిషన్ సర్వర్ పని చేయడం లేదని చూపుతున్న డీలర్ దస్తగిరి

గూడూరు: సర్వర్ పనిచేయకపోవడంతో చౌక దుకాణాల్లో ప్రజాపంపిణీ నిలిచిపోయింది. గూడూరు మండలంలో 29 చౌక దుకాణాలు ఉన్నాయి.

ఆగస్టు 1వ తేదీ నుంచి ప్రతి చౌక దుకాణంలో నిత్యావసర సరుకుల పంపిణీ జరగాల్సి ఉంది. అయితే సర్వర్ పనిచేయకపోవడంతో అన్ని చౌక దుకాణాల్లో పంపిణీ ప్రక్రియ నిలిచిపోవడంతో కార్డుదారులు ఇబ్బందులు పడుతున్నారు. డీలర్ దస్తగిరి 6వ షాపులో 475 కార్డులు ఉన్నాయనీ, సర్వర్ పనిచేయకపోవడంతో ఒక్క కార్డుదారుడికి కూడా పంపిణీ చేయలేక పోయామన్నారు. సర్వర్ పనిచేయకపోవడం వల్ల మిషన్‌ను కర్నూలుకు తీసుకెళ్తున్నట్లు చెప్పారు. ఇలా మండలంలో అన్ని చౌక దుకాణాల్లో పరిస్థితి ఇలాగే ఉండటంతో కార్డుదారులు ఇబ్బందులు పడుతున్నారు.

ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించాల్సి ఉంది.

'ఛలో ఢిల్లీని జయప్రదం చేయండి'

కోసిగి: ఉపాధి కూలీల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 9న ఢిల్లీలోని పార్లమెంట్ వద్ద జరగనున్న మహా ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం డివిజన్ నాయకుడు లింగన్న పేర్కొన్నారు. బుధవారం కోసిగిలో ధర్నాకు సంబంధించిన గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు రోజుకు రూ.200 వేతనం ఇవ్వాలని, వ్యవసాయ కార్మికులకు పింఛన్ ఇవ్వాలన్నారు. సమస్యల పరిష్కారం కోసమే ధర్నా చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాముడు, మల్లికార్జున, సిద్దప్ప, నరసయ్య పాల్గొన్నారు.

ఆహ్లాదం.. ఆరోగ్యం

- మంత్రాలయంలో ఆకట్టుకుంటున్న పార్క్.
- వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటు

మంత్రాలయం: నేటి పోటీ ప్రపంచంలో ఆరోగ్యం పట్ల జాగ్రత్త తీసుకునే వారు చాలా తక్కువ. చాలా మందికి వ్యాయామం చేద్దామని ఉన్నా సమయం లేకపోవటమో, స్థలం లేకో చేయలేకపోతుంటారు. ఇటువంటి వారికోసమే పట్టణంలో రాఘవేంద్రస్వామి మఠం ఆధ్వర్యంలో రూ.50లక్షలు వెచ్చించి అందమైన పార్కును ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ పార్కులో ఎంతో మంది చిన్నారులు, యువకులు, మహిళలు, పెద్దలు ఉల్లాసవంతంగా గడుపుతున్నారు. యువకుల కోసం ఓపెన్ జిమ్ అందుబాటులో ఉంది. దీంతో ఉదయం, సాయంత్రం వేళల్లో యువకులు వ్యాయామం చేస్తున్నారు. వాకింగ్ ట్రాక్‌లో మహిళలు, వృద్ధులు ఉదయం, సాయంత్రం వేళల్లో నడకతో వ్యాయామం చేస్తున్నారు.





పార్కులు చిన్నారుల కేరింతలు, ఇన్‌సెట్‌లో చిన్నారి



ఓపెన్ జిమ్‌లో యువకులు

శ్రీమఠంలో సీడబ్ల్యూసీ కమిషనర్



దర్శనానికి వచ్చిన సీడబ్ల్యూసీ కమిషనర్ కపార్డె

మంత్రాలయం: రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకోవటానికి బుధవారం సీడబ్ల్యూసీ కమిషనర్ కపార్డె వచ్చారు. మఠం అధికారులు ఆలయ సాంప్రదాయాలతో స్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మ దేవిని దర్శించుకుని కుంకుమార్చన, మహా మంగళహారతి వంటి పూజలు చేశారు. అనంతరం రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు ఫల, పుష్ప, మంత్రాక్షింతలు ఇచ్చి ఆశీర్వదించారు. సర్పంచ్ భీమన్న, ఉప సర్పంచ్ గోరుకల్లు కృష్ణ, వ్యాసారాజాచార్, బిందు మాధవ్ పాల్గొన్నారు.

శ్రీమఠంలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి

మంత్రాలయం: రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకోవటానికి బుధవారం కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి సుజ్రో కమల్ ముఖర్జీ కుటుంబ సమేతంగా వచ్చారు. మఠం అధికారులు ఆలయ సాంప్రదాయాలతో స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మ దేవిని దర్శించుకుని కుంకుమార్చన, మహా మంగళహారతి చేశారు. అనంతరం రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు స్వామి వారి శేషవస్త్రం, పట్టుచీర, మెమోంటో, ఫల, పుష్ప, మంత్రాక్షింతలు ఇచ్చి ఆశీర్వదించారు. అనంతరం మఠంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు.



మఠంలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి

'పంటను కాపాడుకోవాలి'



పొలంలో రైతులకు సూచనలు ఇస్తున్న ఏవో

మంత్రాలయం రూరల్: వర్షాభావ పరిస్థితు నేపథ్యంలో పంటలు ఎండిపోకుండా రైతులు కాపాడుకోవాలని ఏవో శివశంకర్ పేర్కొన్నారు. బుధవారం సూగూరు, బూదూరు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు రాకపోవడంతో 20గ్రాముల యూరియాను లీటరు నీటిలో కలిపి ఎకరాకు 200ల లీటర్లు చొప్పున పిచికారి చేయాలన్నారు. ఎంపీఈవోలు సుభాష్, సుధ, రైతులు పాల్గొన్నారు.

పంచాయతీ రాజ్ ఏఈగా సోమప్ప

కౌతాళం: పంచాయతీ రాజ్ ఏఈగా సోమప్ప బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఏఈగా పనిచేస్తున్న మోహన్ పదవి విరమణ చేయడంతో తుగ్గలిలో పనిచేస్తున్న సోమప్పను కౌతాళం మండలానికి అధికారులు బదిలీ చేశారు. సోమప్ప మాట్లాడుతూ మండల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానన్నారు.

వర్షం కోసం భజనలు..

కౌతాళం: బుధవారం మండల కేంద్రమైన కౌతాళంలో జలాలతో పురవీధుల గుండా ఊరేగింపుగా తరలివచ్చి ఆయా ఆలయాల్లో వర్షం కోసం ప్రత్యేక పూజలు చేశారు. భజనలు చేసుకుంటూ ప్రార్థనలు చేశారు. మండల పరిధిలోని అగసలదిన్నె గ్రామంలోను వర్షం కోసం సప్త భజనలు, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

● కొడుకులే కాడెద్దులైన వేళ..



ఎన్టీఆర్ కాలనీలోని వీరాస్వామి అనే రైతుకు నాలుగు ఎకరాల పొలం ఉంది. గొర్రు వేయడానికి ఎద్దులకయ్యే ఖర్చు భరించలేక ఇద్దరు కుమారులను కాడెద్దులుగా మార్చి ఇలా గొర్రు వేశాడు. **- కోసిగి రూరల్**

'పాఠశాలలో వసతులు కల్పించాలి'



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పెద్దకడుబూరు: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌళిక వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు దుబ్బన్న, ప్రకాష్ డిమాండ్ చేశారు. బుధవారం తహసీల్దార్ నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. జడ్పీహెచ్ఎస్ పాఠశాల, బీసీ వసతి గృహాల సమీపాన మరుగుదొడ్లు నిర్మించిన నీటి వసతి లేక నిరుపయోగంగా మారడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాగునీటి వసతి లేక మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు పొలాల్లో ఉన్న బోర్లను, చెరువు ఆశ్రయిస్తున్నారన్నారు. నవీన్, రాజు, ఈరన్న పాల్గొన్నారు.

'బెల్టుషాపు నిర్వహిస్తే కఠిన చర్యలు'



నిందితుడిని తహసీల్దార్ వద్ద హాజరుపరచిన ఎక్సైజ్ సిబ్బంది

పెద్దకడుబూరు: గ్రామాల్లో సారా విక్రయించినా బెల్టుషాపులు ఏర్పాటు చేసినా కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ ఆదినారాయణరావు హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని కల్లుకుంట గ్రామానికి చెందిన బోయ నరసింహులు అనే వ్యక్తిపై బైండోవర్ కేసు నమోదు చేసి తహసీల్దార్ నాగరాజు ముందు హాజరు పరిచారు.

'కోసిగిని కరువు మండలంగా ప్రకటించాలి'

కోసిగి: కోసిగిని కరువు మండలంగా ప్రకటించాలని రైతులు కోసిగయ్య, కిష్టప్ప, తాయన్న డిమాండ్ చేశారు. బుధవారం కోసిగిలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ సంవత్సరం ఖరీఫ్‌లో వేసిన పంటలకు వర్షంలేక దెబ్బతిన్నా యన్నారు. పక్కనే పెద్దకడుబూరు మండలంలో పంటనష్ట పరిహారం ఇస్తున్నా కోసిగిలో మాత్రం రైతులకు ఒక పైసా రాకపోవడం వ్యవసాయాధికారుల నిర్లక్ష్యమేనన్నారు. పంటలకు పెట్టిన పెట్టుబడి రాక రైతులు అప్పులపాలై వలసలు వెళ్తున్నారన్నారు. కరువు మండలంగా ప్రకటించి పరిహారం చెల్లించాలన్నారు

విద్యార్థుల ఆకలి కేకలు..

మంత్రాలయం మండలంలోని తిమ్మాపురం ఎంపీపీ పాఠశాలో రేషన్ బియ్యం అందక వంట చేయడం లేదు. దీంతో విద్యార్థులు పస్తులుండాల్సి వస్తోంది. అధికారులు స్పందించి రేషన్ బియ్యం అందేలా చూడాలని, విద్యార్థులు కోరుతున్నారు.

- తిమ్మాపురం ఎంపీపీ పాఠశాలలో నిలిచిపోయిన మధ్యాహ్న భోజనం
- పస్తులు ఉన్న విద్యార్థులు

మంత్రాలయం రూరల్: మండలంలోని వి.తిమ్మాపురం ఎంపీపీఎస్ పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజనం వండకపోవడంతో విద్యార్థులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. బియ్యం స్టాకు లేనందున వంట నిర్వాహకులు వంట చేయలేదు. దీంతో విద్యార్థులకు పస్తులు తప్పలేదు. రెండు నెలలుగా బియ్యం కోటా లేనందున ప్రధానోపాధ్యాయుడే తన సొంత ఖర్చులతో బియ్యాన్ని కొనుగోలు చేసి మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రేషన్ దుకాణంలో వేలి ముద్రలు సక్రమంగా పడకపోవడం వల్ల డీలర్లు బియ్యం కోటా ఇవ్వడం లేదన్నారు. దీనిని వల్ల విద్యార్థులకు వంట నిర్వాహకులు వంట చేయడం లేదు. దీంతో విద్యార్థులు పస్తులుండాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాల్సి ఉంది.



మూతపడిన వంటగది

పస్తులు ఉన్నాం



మధ్యాహ్నవ పాఠశాలలో వంట చేయలేదు. దీంతో విద్యార్థులమంతా పస్తులు ఉన్నాం. హెచ్ఎం సారు స్పందించి బియ్యాన్ని సొంత ఖర్చులతో కొనుగోలు చేసి వంట చేయిస్తున్నాడు. **- ప్రియాంక, నాలుగో తరగతి**

ఎమ్ఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి: ఎంఈవో

పగిడ్యాల: పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా వేయించాలని ఎంఈవో సుభాన్ ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని పాలమర్రి, బీరవోలు, ఆంజనేయనగర్ గ్రామాల్లోని ఎంపీయూపీ పాఠశాలలను బుధవారం ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న ఎమ్ఆర్ వ్యాక్సిన్‌ను అందజేసేందుకు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు సమయవేళలు పాటిస్తూ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలన్నారు.

భూములు పరిశీలించిన ఆర్డీవో


భూములను పరిశీస్తున్న ఆర్డీవో హుసేన్‌సాహెబ్

జూపాడుబంగ్లా: జూపాడుబంగ్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని కర్నూలు ఆర్డీవో హుసేన్‌సాహెబ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రి నిర్మాణానికి ఎకరా స్థలం కేటాయించామని, భవన నిర్మాణం కోసం స్థలాన్ని వైద్యశాఖకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. అలాగే జైన్ ఇరిగేషన్ పరిశ్రమ కేసీ కాలువను అనుకొని 20ఎకరాల భూమి ఇవ్వాలని గతంలో కలెక్టర్‌ను కోరింది. ఈ భూమిని కూడ ఆర్డీవో పరిశీలించారు. జైన్ ఇరిగేషన్ పరిశ్రమ భూముల్లో వాగులపై చెక్‌డ్యామ్‌లు నిర్మించకుండా అడ్డు పడుతున్నారని తహసీల్దార్ జాకీర్‌హుసేన్ ఆర్డీవోకు తెలిపారు. వాగులపై నిర్మాణాలను ఎలా అడ్డుకుంటారని, డ్వామా పీడీతో చర్చించి చెక్‌డ్యామ్‌లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాగులను యథావిధిగా ఉండేలా చూస్తామని, వాగులను పూడ్చితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, సర్వేయర్, వీఆర్వో పాల్గొన్నారు.

'రికార్డుల్లో పూర్తి వివరాలు నమోదు చేయాలి'


అంగన్‌వాడీ వర్కర్లకు అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మి

పగిడ్యాల: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న పౌష్టికాహారంతోపాటు చిన్నారుల వివరాలను రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మి అంగన్‌వాడీ వర్కర్లకు సూచించారు. పగిడ్యాలలోని అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డుల నిర్వహణపై బుధవారం అంగన్‌వాడీ వర్కర్లకు అవగాహన కల్పించారు. కేంద్రాలకు ప్రతి నెల ఎంత పౌష్టికాహారం వచ్చింది, వాటిని పంపిణీ చేసే విధానాన్ని రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయాలన్నారు. చిన్నారుల వివరాలను ఎప్పటికప్పుడు ట్యాప్‌ల్లో నమోదు చేసి అందజేయాలని సూచించారు. అంగన్‌వాడీ వర్కర్లకు కేటాయించిన ట్యాప్‌లను సొంత పనులకు కాకుండా సెంటర్ల నిర్వహణకు ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

'5న జిల్లా స్థాయి జూడో పోటీలకు ఎంపిక'

నందికొట్కూరు టౌన్: జిల్లాస్థాయి బాలబాలికల జూడో పోటీల ఎంపిక 5వ తేదీన నిర్వహిస్తున్నట్లు కర్నూలు జిల్లా జూడో సంఘం కార్యదర్శి శ్రీధర్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 19నుంచి 21వ తేదీ వరకు విజయవాడలో రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ జూడో పోటీలు జరుగుతాయని, దీని కోసం కర్నూలు జిల్లా క్రీడాకారులను ఎంపిక చేస్తున్నామన్నారు. శనివారం నందికొట్కూరు శ్రీనవనంది హైస్కూల్‌లో బాలుర, బాలికల విభాగంలో ఎంపిక చేస్తామన్నారు. ఎంపిక చేసిన అనంతరం శిక్షణను ఇచ్చి సబ్‌జూనియర్ పోటీలకు పంపిస్తామన్నారు. క్రీడాకారులు వయో ధ్రువీకరణ పత్రం, స్టడీ సర్టిఫికెట్‌తో హాజరు కావాలన్నారు. వివరాలకు 9440291484 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

7న కలెక్టరేట్ ముట్టడి: డీవైఎఫ్ఐ


మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి రామన్న

నందికొట్కూరు రూరల్: ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, నిరుద్యోగ భృతి చెల్లించాలని 7వ తేదీ కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తున్నట్లు డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్న తెలిపారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలను నెలకొల్పి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. టీడీపీ అధికారంలోకి వస్తే ఉద్యోగావకాశాలు కల్పిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడం లేదన్నారు. బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, నిరుద్యోగులకు రూ.2వేల భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, డివిజన్ నాయకులు నాగార్జున, షాకీర్ పాల్గొన్నారు.

చినుకు రాలదు..చింత తీరదు

బోర్లు, బావుల్లో అడుగంటుతున్న జలాలు

ఎండిపోతున్న చెరువులు, కాలువలు

వేల ఎకరాల్లో సాగుచేసిన పంటలు ప్రశ్నార్థకం


ఎండుతున్న మొక్కజొన్న పంట

జూపాడుబంగ్లా: చినుకు రాలదు.. చింత తీరదు అన్నట్లుగా ఉంది రైతుల పరిస్థితి. దేవునిపైన భారం వేసి కురిసిన అరకొర వర్షాలకు పంటలు సాగుచేశారు. ఆ తర్వాత వర్షం కోసం రైతులు ఆకాశం వైపు ఎదురు చూస్తున్నారు. జూన్ మొదట్లో కురిసిన వర్షాలకు రైతులు విస్తారంగా పంటలు సాగుచేశారు. రెండు నెలలు గడిచినా ఒక్క భారీ వర్షం కురవలేదు. అడపాదడపా పడిన చిరుజల్లులకు పంటలు పెరగడం లేదు. ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో చెరువులు వెలవెలబోతున్నాయి. నందికొట్కూరు డివిజన్‌లోని దామగట్లు, మద్దిగుండం, తంగడంచ, పారుమంచాల, మండ్లెం చెరువుల్లో నీరు అడుగంటి పోయింది. కృష్ణానదికి నీరు రాకపోవడంతో నందికొట్కూరు నియోజకవర్గంలోని ముచ్చుమర్రి, నాగటూరు, జూపాడుబంగ్లా, పాములపాడు మండలాల్లో ఎత్తిపోతల పథకాలు నిరుపయోగంగా ఉన్నాయి. ఎత్తిపోతల పథకాల నుంచి నీరొస్తుందన్న ఆశతో రైతులు వర్షాధార భూముల్లో ఆరుతడి పంటలు సాగుచేశారు. కృష్ణానదికి వరద లేకపోవడంతో పంటలు ఎండు ముఖం పట్టాయి. నందికొట్కూరు వ్యవసాయ సబ్ డివిజన్‌లో 39,789 హెక్టార్లు సాధారణ విస్తీర్ణం ఉండగా ఖరీఫ్‌లో 22వేల ఎకరాల్లో మొక్కజొన్న, మినుము, కంది, పత్తి, మిరప, పెసర, ఉల్లి పంటలను సాగుచేశారు. అధిక విస్తీర్ణంలో మొక్కజొన్న సాగు చేశారు. జూన్ నెలలో సాధారణ వర్షపాతం 76 మి.మీ కాగా 69.8 మి.మీ నమోదైంది. జూలైలో సాధారణం 135.మి.మీ కాగా 112.8 మి.మీటర్లు నమోదైంది. గడిచిన రెండు నెలల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు కావడం, ఈదురు గాలులు, ఎండ తీవ్రత పెరగడంతో భూమిలోని తేమశాతం ఆరిపోతోంది. దీంతో పంటలు ఎండిపోతున్నాయి. రూ.లక్షలు ఖర్చు చేసి పంటలు సాగు చేసిన రైతులు వర్షం పడక ఎండిపోతుండడంతో ఆందోళన చెందుతున్నారు. కొందరు రైతులు పంట చేతికొచ్చే పరిస్థితి లేక దున్నేస్తున్నారు. మరికొందరు పశువులకు మేతకు వదులుతున్నారు. వారం, పదిరోజుల్లో వర్షం పడకపోతే వేలాది ఎకరాల్లో పంటలు నిలువునా ఎండిపోయే అవకాశం ఉంది.


నీరు లేక అడుగంటిన తంగడంచ చెరువు

పంటలు ఎండిపోతున్నాయి



వర్షంపడక సాగుచేసిన పంటలు ఎండిపోతున్నాయి. రెండు నెలలు గడుస్తున్నా వర్షం లేక పైరు పెరగడం లేదు. చెరువుల్లో నీరు లేక బోరుబావులు కూడా అడుగంటి పోతున్నాయి. ఇంతటి దారుణమైన పరిస్థితి ఎప్పుడూ చూడలేదు.

- వెంకటేశ్వరరెడ్డి, రైతు, తంగడంచ

కేసీకి నీరొస్తుందని ఆరుతడి పంటలు వేశాం



గతేడాది లాగానే ఈ ఏడాది కూడా కేసీ కాల్వకు నీరొస్తుందని ఆరుతడి పంటలు సాగుచేశాం. వర్షం కురవక, కేసీకి నీరు రాక పంటలు దెబ్బతింటున్నాయి. రూ.వేల పెట్టుబడులు పెట్టి సాగుచేసిన పంటలు చేతికొచ్చే పరిస్థితి కనిపించడం లేదు. పంటలు పండక ప్రతిఏటా నష్టపోతున్నాం. జూపాడుబంగ్లా మండలాన్ని కరువు ప్రాంతంగా గుర్తించి రైతులను ఆదుకోవాలి.

- ఉశేనయ్య, రైతు, భాస్కరాపురం

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

జూపాడుబంగ్లా: మండలంలోని రబ్బాని వేర్‌హౌస్ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వలి(38) అనే వ్యక్తి కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన మరో వ్యక్తి యూసుప్ పరిస్థితి కూడ విషమంగా ఉన్నట్లు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

పాఠశాలల తనిఖీ

జూపాడుబంగ్లా: జూపాడుబంగ్లా ఎంపీడీవో సుబ్బారెడ్డి, ఎంఈవో శ్రీనివాసులు బుధవారం మండల పరిధిలోని తాటిపాడు, జూపాడుబంగ్లా జంగాల పేట పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని వర్కర్లను ఆదేశించారు.

ఎమ్మార్సీ అభివృద్ధికి చేయూత


ఎంఈవోకు చెక్కును అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘాలు

జూపాడుబంగ్లా: జూపాడుబంగ్లా మండల రిసోర్స్ కేంద్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఉపాధ్యాయ సంఘాలు యూటీఎఫ్, పీఆర్‌టీయూ, ఎస్టీయూ నాయకులు చేయూతను అందించారు. ఎమ్మార్సీ భవనం చుట్టూ ఫెన్సింగ్ వేసి, పార్కును ఏర్పాటు చేసి పరిసరాలను అందంగా తీర్చిదిద్దేందుకు సంఘాల నాయకుడు షఫిక్‌అహ్మద్ ఆధ్వర్యంలో రూ.20వేల చెక్కును ఎంఈవో శ్రీనివాసులుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు విద్యాభివృద్ధికి కృషి చేయడంతోపాటు ఎమ్మార్సీ భవనం అభివృద్ధికి కూడ నిధులు ఇవ్వడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో త్వరలో కమిటీని నియమించి అన్ని పనులు కమిటీ ఆధ్వర్యంలోనే చేపడతామని ఎంఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

'విద్యుత్ సరఫరా నిలిపివేత'

నందికొట్కూరు రూరల్: నందికొట్కూరు విద్యుత్‌శాఖ సబ్‌డివిజన్ పరిధిలో గురు, శుక్రవారాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ మదన్‌మోహన్ బుధవారం తెలిపారు. పట్టణంలోని 130 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతు కారణంగా నందికొట్కూరు, జూపాడుబంగ్లా, మిడుతూరు, పగిడ్యాల మండలాలు, నందికొట్కూరు పట్టణంలో ఉదయం 7 గంటల నుంచి 10గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఆయన తెలిపారు.



ఉపాధి పనులు పూర్తి చేయండి: ఎంపీడీవో

గడివేముల: జాతీయ ఉపాధి హామీ పథకంలో నిర్దేశించుకున్న పనులను త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో శ్రీనివాసులు సీనియర్ మేటీలను ఆదేశించారు. బుధవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ మేటీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైస్కూళ్లల్లో క్రీడా మైదానంలోని కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ కోర్టులను త్వరగా నిర్మించాలన్నారు. పంట గుంటలు, చెత్త నుంచి ఆదాయ సేకరణ కేంద్రాలను త్వరగా ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో హరికృష్ణ, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

గడివేముల: గడివేముల మండలంలోని గడిగరేవుల ప్రాథమిక పాఠశాలలో బుధవారం శాంతిరామ్ మెడికల్ కాలేజి, జనరల్ హాస్పిటల్ వైద్య సిబ్బంది విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ముక్కు, గొంతు, చెవులకు వచ్చే వ్యాధుల గురించి డాక్టర్ రవిబాబు, మహేశ్వర్‌రెడ్డి విద్యార్థులకు వివరించారు. 55 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి 15 మందిని శాంతిరామ్ జనరల్ హాస్పిటల్‌కు రెఫర్ చేశారు. చెవుడు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గడిగరేవుల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయప్రకాష్, వైద్యులు సరసయ్య, కిషోర్‌బాబు, వీవీ రమణ పాల్గొన్నారు.

'భూ సమస్యలను త్వరగా పరిష్కరించండి'


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ నాగకళ్యాణి

గడివేముల: మీ ఇంటికి-మీభూమి కార్యక్రమంలో వచ్చిన భూ సమస్యలను త్వరగా పరిష్కరించాలని గడివేముల తహసీల్దార్ నాగకళ్యాణి వీఆర్వోలను ఆదేశించారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో భూ కొలతల కోసం వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వెంకటరమణ, వీఆర్వోలు పాల్గొన్నారు.

బ్రహ్మానందరెడ్డి నామినేషన్‌కు తరలిన జనం

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ తరపున పోటీ చేస్తున్న భూమా బ్రహ్మానందరెడ్డి నామినేషన్‌కు బుధవారం మండలం నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. మండల కన్వీనర్ ఏరాసు చంద్రశేఖర్‌రెడ్డి, టీడీపీ నాయకులు శీలం భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, తులసీశ్వరరెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డిల ఆధ్వర్యంలో మండలం నుంచి భారీ సంఖ్యలో వాహనాలు బయలు దేరాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దివంగత ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి నంద్యాల అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిదన్నారు. భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు నల్లేరుపై నడకేనన్నారు. ప్రజలు అభివృద్ధికి ఓటు వేస్తారని పేర్కొన్నారు.

ముప్పుగా మారుతున్న ముళ్లపొదలు

పట్టించుకోని ఆర్అండ్‌బీ అధికారులు ● పెరిగిపోతున్న ప్రమాదాలు



పెద్దదేవళాపురం వద్ద రోడ్డుపైకి వచ్చిన కంపచెట్లు, పరమటూరు సమీపాన మలుపులో ప్రమాదకరంగా కంపచెట్లు

బండిఆత్మకూరు: నంద్యాల-ఆత్మకూరు ప్రధాన రహదారి పక్కన ముళ్ల పొదలు వాహనదారుల పాలిట ముప్పుగా మారాయి. బండిఆత్మకూరు మండలంలోని ఏ.కోడూరు గ్రామం వద్ద నుంచి పెద్దదేవళాపురం వరకు పదిహేను మలుపులు ఉన్నాయి. మలుపుల వద్ద ముళ్ల చెట్లు పెరిగి రోడ్లపైకి వస్తున్నాయి. శ్రీశైలం, మహానంది ప్రముఖ శైవ క్షేత్రాలకు ఈ దారే ప్రధాన రహదారి. ప్రతి రోజూ వందలాది జీపులు, మోటార్ బైక్‌లు, ప్రైవేటు, ఆర్‌టీసీ బస్సులు, లారీలు వచ్చిపోతుంటాయి. మలుపుల వద్ద రోడ్లపైకి వచ్చిన కంపచెట్ల కారణంగా ఎదురుగా వస్తున్న వాహనాలు అటు, ఇటు వైపుల వాహనదారులకు కనిపించవు. కాస్త వేగంగా వచ్చే వాహనదారులు ప్రమాదాల భారీన పడుతున్నారు. నెల రోజుల క్రితం సంతజూటూరు సమీపాన మలుపులో వెంగళరెడ్డిపేట గ్రామానికి చెందిన ఉసేన్‌బాషా అనే వ్యక్తి బైక్ బోల్తాపడి మృత్యువాత పడ్డ విషయం విదితమే. రోడ్డుకు ఇరువైపులా ఆర్అండ్‌బీ స్థలం ఉన్నా రైతులు పూర్తిగా రోడ్డు వరకు భూమిని సాగు చేస్తున్నా ఆర్అండ్‌బీ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవటం లేదని, దీంతో రోడ్డుకు సైడ్ బరమ్ లేదని, ఉన్న కొద్ది స్థలంలో ముళ్ల కంపలు పెరిగి రోడ్లపైకి వచ్చి ముప్పుగా మారిపోతున్నాయి.

కంపచెట్లు తొలగించాలి: బారెడ్డి శ్రీనివాసరెడ్డి, భోజనం



రోడ్లపైకి పెరిగి వస్తున్న కంప చెట్లను రోడ్లు, భవనాల శాఖ అధికారులు తొలగించాలి. ప్రతి నిత్యం నంద్యాల-ఆత్మకూరు రోడ్డులో వందలాది వాహనాలు వచ్చి పోతూ ఉంటాయి. తరచూ ఏదో ఒక ప్రమాదం జరుగుతున్నా కంపచెట్లు తొలగించడం లేదు. మలుపుల వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయటం లేదు. అధికారులు వెంటనే స్పందించి, ప్రమాదాలు జరగకుండా చూడాలి.

'ప్రపంచ ఆదివాసీ దినోత్సవ మహాసభకు తరలిరండి'


మహాసభ కరపత్రాలను విడుదల చేస్తున్న జీవీఎస్ నాయకులు

నంద్యాల (కర్నూలర్): నంద్యాలలో ఆగస్టు 9వ తేదీన జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి గిరిజనులు తరలి రావాలని గిరిజన విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షుడు రవీంద్ర నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ నాగరాజనాయుడు ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కరపత్రాలను విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు అభివృద్ధి, ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్‌నాయక్, నాగేంద్రనాయక్, రాజునాయక్, శ్రీను నాయక్, పాల్గొన్నారు.

'అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి'


వినతిపత్రం అందిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

నంద్యాల టౌన్: అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యదర్శి హన్నయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ సెంటర్లలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెడుతున్నామని చెప్పి సెంటర్లను కుదించి వేసిందన్నారు. అంగన్‌వాడీల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీలుగా మార్చాలని ప్రకటించి చర్యలు తీసుకోలేదన్నారు. జీవో 3211ను ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రభుత్వం ప్రైవేటు స్కూల్స్‌కు సంబంధించిన అనుమతులను రద్దు చేయాలన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గౌస్, కొండమ్మ, అనురాధ, జమృత్‌బేగం, ఉమ, సారమ్మ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

బెల్టు షాపు నిర్వహిస్తే నాన్‌బెయిలబుల్ కేసు

రామాంజనేయరెడ్డి, ఎస్ఐ, గడివేముల



గడివేముల: గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని గడివేముల ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో బెల్ట్‌షాప్‌లు లేకుండా చేశామని తెలిపారు.

ప్రశ్న: నాటుసారా నిర్మూలనకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు.

జవాబు: నాటుసారా ఉన్న ప్రాంతాల్లో ప్రతి నెల నవోదయ కమిటీ ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. నాటుసారా తాగడం వల్ల వచ్చే అనర్థాలను ప్రజలకు వివరిస్తున్నాం. నాటుసారా తయారీదారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం.

ప్ర: ఫ్యాక్షన్ గ్రామాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.

జ: ఫ్యాక్షన్ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నాం. ఫ్యాక్షన్ వల్ల వచ్చే నష్టాల గురించి ప్రజలకు వివరిస్తున్నాం. ఫ్యాక్షన్‌ను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం.

ప్ర: మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఎలాంటి చర్యలు తీసుకున్నారు.

జ: గడివేముల, పెసరవాయి, బిలకలగూడూరు గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. త్వరలో దుర్వేశి, మంచాలకట్ట, కరిమద్దెల గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రజలతో మమేకమై ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం.

సమాచారం

బండిఆత్మకూరు మండల అధికారుల ఫోన్ నంబర్లు

గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్	7093931284
పంచాయతీ రాజ్ ఇంజనీర్	8886111487
ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్	9642641846
మండల వ్యవసాయాధికారి	8886613103
ఎస్ఐ	9440795532 , 08514- 232433
వెలుగు ఏపీఎం	9177101437
బీసీ వసతి గృహ అధికారి	9908747425
తహసీల్దార్	8333988977
ఏఈ ట్రాన్స్‌కో	9440813402
పశువైద్యాధికారి	8790997527
ఈవోపీఆర్డీ	9866288704
ఏపీవో	7702074787
అటవీ రేంజ్ ఆఫీసర్	7093008664
కస్తూర్బా స్కూల్ స్పెషల్ ఆఫీసర్	9493548637
మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్	9966467780
మండల అభివృద్ధి అధికారి	9704234590
ఓంకారం క్షేత్ర ఈవో	9440323285
వైద్యాధికారి (నారాయణపురం)	9493353539
వైద్యాధికారి (బండిఆత్మకూరు)	7702299949
సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం	08514- 252840

ఆంధ్రజ్యోతి
12
పత్తికొండ
కర్నూలు । గురువారం 3 ఆగస్టు 2017
పత్తికొండ । దేవనకొండ । మద్దికెర । తుగ్గలి

అందరికీ ఉపాధి కల్పిస్తాం: ఏపీవో

తుగ్గలి: వర్షాభావ పరిస్థితుల వల్ల గ్రామాల్లో వ్యవసాయ కూలీలు వలసలు వెళ్లకుండా అందరికీ పనులు కల్పిస్తామని ఏపీవో మాధవశంకర్ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం టీఏలు, ఎఫ్ఏలు, సీనియర్ మేటీలతో సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఫారం పాండ్స్ తదితర పనులను ప్రారంభించాలని సూచించారు. అయితే పాత పనులనే మళ్లీ చేస్తే అలాంటి వాటికి బిల్లులు చెల్లించకపోవడమే కాకుండా చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో టీఏలు ఆలీఖాన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తీర్చండి

● ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ కార్యాలయాన్ని ముట్టడించిన విద్యార్థులు



మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

పత్తికొండటౌన్: దాహం వేస్తే తాగేందుకు కళాశాలలో గుక్కెడు నీళ్లు కూడా లేవని, వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించానలి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రిన్సిపాల్ కార్యాలయాన్ని ముట్టడించారు. సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి హనుమేష్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సుమారు 600మంది విద్యార్థులు ఉన్నారని, అయితే తాగడానికి నీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నీటి సమస్యను అడిగితే ఏదో ఒకపూట కలుషిత నీటిని వదులుతున్నారని, ఆ నీరు తాగిన విద్యార్థులు రోగాల బారిన పడుతున్నారని వారు ఆరోపించారు. కళాశాలలో అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, కంప్యూటర్ ల్యాబ్ తెరవాలని వారు డిమాండ్ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్‌కు పై సమస్యలపై ఎన్నిమార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని వారు వాపోయారు. ఇప్పటికైనా ప్రిన్సిపాల్ తనవైఖరిని మార్చుకుని విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ డిగ్రీ కళాశాల అధ్యక్షుడు మహేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వెంకటేష్, రాఘవేంద్ర, రామాంజి, రాజ్‌గోపాల్, రాజు, రవి, దత్తు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పరిహారం ఇచ్చి న్యాయం చేయండి

● బాధితుడు, కుటుంబ సభ్యుల ఆందోళన


దీక్షకు దిగిన బాధిత కుటుంబ సభ్యులు

దేవనకొండ: మండలంలోని బుర్రకుంట గ్రామానికి చెందిన మంగలి రామాంజనేయులు నెల రోజుల క్రితం విద్యుత్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో అతడి చేతులకు తీవ్ర గాయాలు కాగా వైద్యులు ఒక చెయ్యిని పూర్తిగా తొలగించారు. దీంతో బాధితుడు, కుటుంబ సభ్యులు బుధవారం దేవనకొండలో విద్యుత్ ఫోల్టు ఫోల్ కాంట్రాక్ట్ కార్మికుడి ఇంటి ఎదుట పరిహారం కోసం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుడు పనుల నిమిత్తం రామాంజనేయులును వెంట తీసుకెళ్లాడని, విద్యుత్ స్తంభాన్ని ఎక్కించి పనులు చేయించడంతో ప్రమాదానిక గురయ్యాడని, దీంతో ఒక చెయ్యి కోల్పోయాడని తెలిపారు. నష్ట పరిహారం ఇప్పించి న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులు అధికారులను కోరారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ గంగయ్య యాదవ్ ఇరువురితో చర్చించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ఎమ్మార్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి

● విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది ర్యాలీ


తెర్నేకల్లులో ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయుల, విద్యార్థులు

దేవనకొండ: ఎమ్మార్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని కోరుతూ తెర్నేకల్లులోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బందితో కలిసి గ్రామ వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఎమ్మార్ టీకాను వేయించడం వల్ల రెండు వ్యాధులు దరిచేరవన్నారు. పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు అశ్రద్ధ చూపకూడదని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజన్న, ఉపసర్పంచ్ సత్యరాజు, ప్రధానోపాధ్యాయుడు ఉచ్చీరప్ప, ఎంపీపీ మెయిన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరారెడ్డి, శ్రీలక్ష్మి, వివేకానంద పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జయరాజు, కోటేష్, పాఠశాల సిబ్బంది రాజశేఖర్, శివకుమార్, రాజన్న, శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు న్యాయం చేయాలి

● తహసీల్దార్ ఫిర్యాదు చేసిన సీపీఎం నాయకులు

పత్తికొండటౌన్: ఇంటి పట్టాలు జారీ చేసిన నుదలె న్యాయం చేయాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి వీరశేఖర్, సీనియర్ నాయకులు రంగారెడ్డిలు రెవెన్యూ అధికారులను కోరారు. సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఈశ్వర్‌రెడ్డి భవన్ నుంచి కార్యకర్తలు పట్టణ వీధుల గుండా ర్యాలీ నిర్వహిస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైపాస్ సమీపంలో ఉన్న 218 సర్వే నెంబరులో 115 మంది నిరుపేదలకు రెవెన్యూ అధికారులు పట్టాలు జారీ చేశారని, అయితే ఈ స్థలం తనదంటూ హుసేన్‌రెడ్డి అనే ఓ వ్యక్తి వచ్చి గుడిసెలను దౌర్జన్యంగా తొలగించేందుకు తన అనుచరులతో వచ్చారని తెలిపారు. దౌర్జన్యానికి పాల్పడిన హుసేన్‌రెడ్డిపై చర్యలు తీసుకొని ఆ స్థలం పేదలకు చెందేలా రెవెన్యూ అధికారులు న్యాయం చేయాలని వారు కోరారు. పేదలకు కేటాయించిన ఆ స్థలాలను కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే సహించబోమన్నారు. అనంతరం తహసీల్దార్ పుల్లయ్యకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు దస్తగిరి, వెంకటేశ్వరరెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు అమృతం లాంటివి

● ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తులసమ్మ



ర్యాలీలో పాల్గొన్న అంగన్‌వాడీ సిబ్బంది

మద్దికెర: పిల్లలకు తల్లిపాలు అమృతం లాంటివని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తులసమ్మ అన్నారు. మద్దికెర గ్రామంలో బుధవారం తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ తల్లిపాలతో పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. పుట్టిన వెంటనే పిల్లలకు ముర్రుపాలు ఇవ్వాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందిస్తున్నామని, గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పౌష్టికాహారం సక్రమంగా అందించకపోతే చర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు రామాంజినమ్మ, విశాలమ్మ, రాజేశ్వరమ్మ, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

'బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే చర్యలు'

మద్దికెర: నిత్యావసర వస్తువులు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ నరసింహులు రేషన్ డీలర్లను హెచ్చరించారు. తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం డీలర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న నిత్యావసర వస్తువుల్లో తూకాలు తక్కువ వేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని, ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం చౌకదుకాణాన్ని తెరవాలని ఆయన ఆదేశించారు. కొత్త రేషన్‌కార్డులకు కూడా బియ్యం వేయాలని ఆదేశించారు.

సులభ పద్ధతిలో బోధించాలి: ఎంఈవో

మద్దికెర: విద్యార్థులకు సులభ పద్ధతిలో బోధన అందించాలని విద్యాధికారి రంగస్వామి సూచించారు. మండల రిసోర్స్ కార్యాలయంలో బుధవారం ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని ఆదేశించారు. అన్ని పాఠశాలలో బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బిల్లులు ఇవ్వాలని ఫిర్యాదు

మద్దికెర: మండలంలోని ఎం.అగ్రహారం, మద్దికెర గ్రామాల్లో వాటర్‌షెడ్ పథకం కింద చేపట్టిన పనుల బిల్లులను ఇవ్వాలని జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినట్లు రైతులు తెలిపారు. బుధవారం రైతులు మాట్లాడుతూ వాటర్‌షెడ్ కింద పనులు చేపట్టి మూడు నెలలు అయినప్పటికీ ఇంతవరకు బిల్లులు ఇవ్వకపోతే ఎలా అని ప్రశ్నించారు. రైతులు, ఉపాధి కూలీలు చేసిన పనులకు బిల్లులు ఇవ్వలేదని తెలిపారు. వాటర్‌షెడ్ అధికారులను ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోడం లేదని వాపోయారు. దీంతో జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు కూలీలు ఇవ్వాలని, లేకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

'జీపుజాతాను జయప్రదం చేయండి'

పత్తికొండటౌన్: నియోజకవర్గంలో ఏర్పడిన కరువు పరిస్థితులను తెలుసుకునేందుకు తలపెట్టిన జీపుజాతాను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి కారన్న పిలుపునిచ్చారు. సీఆర్ భవన్‌లో బుధవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో వివిధ పంటలను సాగు చేశారని, అయితే నెల గడుస్తున్నా వర్షాలు కురవకపోవడంతో పంటలన్ని ఎండుముఖం పట్టాయని ఆవేదన వ్యక్తం చేశారు. కరువు పరిస్థితులను పరిశీలించి రైతులకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సీపీఐ ఆధ్వర్యంలో గురువారం నుంచి పత్తికొండ, తుగ్గలి, మద్దికెర మండలాల్లో జీపుజాతా చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రయ్య, రాష్ట్ర సమితి సభ్యులు భీమలింగప్పతో పాటు నియోకవర్గ స్థాయి నాయకులు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు.

మద్దికెరలో..

నష్టపోయిన రైతుల వివరాలు తెలసుకునేందుకు సీపీఐ నాయకులు మండలానికి,వస్తున్నారని, రైతులు పంట నష్ట వివరాలు తెలపాలని ఆ పార్టీ మండల కార్యదర్శి హనుమప్ప కోరారు. నష్టపోయిన రైతుల వివరాలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

అందరికీ ఉపాధి కల్పిస్తాం: ఏపీవో

తుగ్గలి: వర్షాభావ పరిస్థితుల వల్ల గ్రామాల్లో వ్యవసాయ కూలీలు వలసలు వెళ్లకుండా అందరికీ పనులు కల్పిస్తామని ఏపీవో మాధవశంకర్ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం టీఏలు, ఎఫ్ఏలు, సీనియర్ మేటీలతో సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఫారం పాండ్స్ తదితర పనులను ప్రారంభించాలని సూచించారు. అయితే పాత పనులనే మళ్లీ చేస్తే అలాంటి వాటికి బిల్లులు చెల్లించకపోవడమే కాకుండా చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో టీఏలు ఆలీఖాన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తీర్చండి

● ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ కార్యాలయాన్ని ముట్టడించిన విద్యార్థులు

పత్తికొండటౌన్: దాహం వేస్తే తాగేందుకు కళాశాలలో గుక్కెడు నీళ్లు కూడా లేవని, వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రిన్సిపాల్ కార్యాలయాన్ని ముట్టడించారు. సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి హనుమేష్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సుమారు 600మంది విద్యార్థులు ఉన్నారని, అయితే తాగడానికి నీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నీటి సమస్యను అడిగితే ఏదో ఒకపూట కలుషిత నీటిని వదులుతున్నారని, ఆ నీరు తాగిన విద్యార్థులు రోగాల బారిన పడుతున్నారని వారు ఆరోపించారు. కళాశాలలో అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, కంప్యూటర్ ల్యాబ్ తెరవాలని వారు డిమాండ్ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్‌కు పై సమస్యలపై ఎన్నిమార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని



మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

వారు వాపోయారు. ఇప్పటికైనా ప్రిన్సిపాల్ తనవైఖరిని మార్చుకుని విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ డిగ్రీ కళాశాల అధ్యక్షుడు మహేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వెంకటేష్, రాఘవేంద్ర, రామాంజి, రాజ్‌గోపాల్, రాజు, రవి, దత్తు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పరిహారం ఇచ్చి న్యాయం చేయండి

● బాధితుడు, కుటుంబ సభ్యుల ఆందోళన


దీక్షకు దిగిన బాధిత కుటుంబ సభ్యులు

దేవనకొండ: మండలంలోని బుర్రకుంట గ్రామానికి చెందిన మంగలి రామాంజనేయులు నెల రోజుల క్రితం విద్యుత్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో అతడి చేతులకు తీవ్ర గాయాలు కాగా వైద్యులు ఒక చెయ్యిని పూర్తిగా తొలగించారు. దీంతో బాధితుడు, కుటుంబ సభ్యులు బుధవారం దేవనకొండలో విద్యుత్ ఫోల్టు ఫోల్ కాంట్రాక్ట్ కార్మికుడి ఇంటి ఎదుట పరిహారం కోసం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుడు పనుల నిమిత్తం రామాంజనేయులును వెంట తీసుకెళ్లాడని, విద్యుత్ స్తంభాన్ని ఎక్కించి పనులు చేయించడంతో ప్రమాదానిక గురయ్యాడని, దీంతో ఒక చెయ్యి కోల్పోయాడని తెలిపారు. నష్ట పరిహారం ఇప్పించి న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులు అధికారులను కోరారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ గంగయ్యయాదవ్ ఇరువురితో చర్చించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ఎమ్మార్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి

● విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది ర్యాలీ


తెర్నేకల్లులో ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయుల, విద్యార్థులు

దేవనకొండ: ఎమ్మార్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని కోరుతూ తెర్నేకల్లులోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బందితో కలిసి గ్రామ వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఎమ్మార్ టీకాను వేయించడం వల్ల రెండు వ్యాధులు దరిచేరవన్నారు. పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు అశ్రద్ధ చూపకూడదని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజన్న, ఉపసర్పంచ్ సత్యరాజు, ప్రధానోపాధ్యాయుడు ఉచ్చీరప్ప, ఎంపీపీ మెయిన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరారెడ్డి, శ్రీలక్ష్మి, వివేకానంద పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జయరాజు, కోటేష్, పాఠశాల సిబ్బంది రాజశేఖర్, శివకుమార్, రాజన్న, శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు న్యాయం చేయాలి

● తహసీల్దార్ ఫిర్యాదు చేసిన సీపీఎం నాయకులు

పత్తికొండటౌన్: ఇంటి పట్టాలు జారీ చేసిన నుదలె న్యాయం చేయాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి వీరశేఖర్, సీనియర్ నాయకులు రంగారెడ్డిలు రెవెన్యూ అధికారులను కోరారు. సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఈశ్వర్‌రెడ్డి భవన్ నుంచి కార్యకర్తలు పట్టణ వీధుల గుండా ర్యాలీ నిర్వహిస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైపాస్ సమీపంలో ఉన్న 218 సర్వే నెంబరులో 115 మంది నిరుపేదలకు రెవెన్యూ అధికారులు పట్టాలు జారీ చేశారని, అయితే ఈ స్థలం తనదంటూ హుసేన్‌రెడ్డి అనే ఓ వ్యక్తి వచ్చి గుడిసెలను దౌర్జన్యంగా తొలగించేందుకు తన అనుచరులతో వచ్చారని తెలిపారు. దౌర్జన్యానికి పాల్పడిన హుసేన్‌రెడ్డిపై చర్యలు తీసుకొని ఆ స్థలం పేదలకు చెందేలా రెవెన్యూ అధికారులు న్యాయం చేయాలని వారు కోరారు. పేదలకు కేటాయించిన ఆ స్థలాలను కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే సహించబోమన్నారు. అనంతరం తహసీల్దార్ పుల్లయ్యకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు దస్తగిరి, వెంకటేశ్వరరెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు అమృతం లాంటివి

● ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తులసమ్మ



ర్యాలీలో పాల్గొన్న అంగన్‌వాడీ సిబ్బంది

మద్దికెర: పిల్లలకు తల్లిపాలు అమృతం లాంటివని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తులసమ్మ అన్నారు. మద్దికెర గ్రామంలో బుధవారం తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ తల్లిపాలతో పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. పుట్టిన వెంటనే పిల్లలకు ముర్రుపాలు ఇవ్వాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందిస్తున్నామని, గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పౌష్టికాహారం సక్రమంగా అందించకపోతే చర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు రామాంజినమ్మ, విశాలమ్మ, రాజేశ్వరమ్మ, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

'బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే చర్యలు'

మద్దికెర: నిత్యావసర వస్తువులు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ నరసింహులు రేషన్ డీలర్లను హెచ్చరించారు. తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం డీలర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న నిత్యావసర వస్తువుల్లో తూకాలు తక్కువ వేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని, ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం చౌకదుకాణాన్ని తెరవాలని ఆయన ఆదేశించారు. కొత్త రేషన్‌కార్డులకు కూడా బియ్యం వేయాలని ఆదేశించారు.

బిల్లులు ఇవ్వాలని ఫిర్యాదు

మద్దికెర: మండలంలోని ఎం.అగ్రహారం, మద్దికెర గ్రామాల్లో వాటర్‌షెడ్ పథకం కింద చేపట్టిన పనుల బిల్లులను ఇవ్వాలని జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినట్లు రైతులు తెలిపారు. బుధవారం రైతులు మాట్లాడుతూ వాటర్‌షెడ్ కింద పనులు చేపట్టి మూడు నెలలు అయినప్పటికీ ఇంతవరకు బిల్లులు ఇవ్వకపోతే ఎలా అని ప్రశ్నించారు. రైతులు, ఉపాధి కూలీలు చేసిన పనులకు బిల్లులు ఇవ్వలేదని తెలిపారు. వాటర్‌షెడ్ అధికారులను ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోడం లేదని వాపోయారు. దీంతో జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు కూలీలు ఇవ్వాలని, లేకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

సులభ పద్ధతిలో బోధించాలి: ఎంఈవో

మద్దికెర: విద్యార్థులకు సులభ పద్ధతిలో బోధన అందించాలని విద్యాధికారి రంగస్వామి సూచించారు. మండల రిసోర్స్ కార్యాలయంలో బుధవారం ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. అన్ని పాఠశాలలో బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'జీపుజాతాను జయప్రదం చేయండి'

పత్తికొండటౌన్: నియోజకవర్గంలో ఏర్పడిన కరువు పరిస్థితులను తెలుసుకునేందుకు తలపెట్టిన జీపుజాతాను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి కారన్న పిలుపునిచ్చారు. సీఆర్ భవన్‌లో బుధవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో వివిధ పంటలను సాగు చేశారని, అయితే నెల గడుస్తున్నా వర్షాలు కురవకపోవడంతో పంటలన్ని ఎండుముఖం పట్టాయని ఆవేదన వ్యక్తం చేశారు. కరువు పరిస్థితులను పరిశీలించి రైతులకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సీపీఐ ఆధ్వర్యంలో గురువారం నుంచి పత్తికొండ, తుగ్గలి, మద్దికెర మండలాల్లో జీపుజాతా చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రయ్య, రాష్ట్ర సమితి సభ్యులు భీమలింగప్పతో పాటు నియోకవర్గ స్థాయి నాయకులు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు.

మద్దికెరలో..

నష్టపోయిన రైతుల వివరాలు తెలసుకునేందుకు సీపీఐ నాయకులు మండలానికి,వస్తున్నారని, రైతులు పంట నష్ట వివరాలు తెలపాలని ఆ పార్టీ మండల కార్యదర్శి హనుమప్ప కోరారు. నష్టపోయిన రైతుల వివరాలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

బీఎస్‌యూ నూతన కార్యవర్గం ఎన్నిక

ఎమ్మిగనూరు: పట్టణంలోని పూలే అంబేద్కర్ లైబ్రరీలో బుధవారం బహుజన స్టూడెంట్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని జిల్లా కో ఆర్డినేటర్ దేవదానం సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా వీరేష్, ప్రధాన కార్యదర్శిగా జయరాజు, కార్యదర్శిగా నాగేష్, నరసింహుడు, సంపత్, కుమార్, ఈరన్న, సురేష్, విజయ్, సునీల్, ఆశోక్‌కుమార్, నబిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దేవదానం మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన హక్కుల కొరకు పోరాడాలని నూతన కార్యవర్గ సభ్యులకు సూచించారు.

సూక్ష్మ సాగునీటిపై అవగాహన కల్పించండి

● కలెక్టర్ సత్యనారాయణ
● కేవీకేలో పంటల పరిశీలన

ఎమ్మిగనూరు రూరల్/గోనెగండ్ల: డివిజన్ పరిధిలోని రైతులకు సూక్ష్మ సాగునీటి పథకాలు, పంటలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సత్యనారాయణ సూచించారు. బుధవారం మండల పరిధిలోని కృషివిజ్ఞాన కేంద్రంలో ఆదోని డివిజన్ స్థాయి డ్రిప్ అధికారుల, ఎంపీఈవోలతో సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో తక్కువ నీటితో రైతులు పంటలను సాగుచేసుకునేందు డ్రిప్ పద్ధతిపై అవగాహన కల్పించాలన్నారు. ఆయా మండలాల్లోని అధికారులు తమకు ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. సమస్యలుంటే స్థానిక అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రంలో శాస్త్రవేత్తలు సాగుచేసిన పంటలను పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఆర్డీవో ఓబులేసు, ఏపీఎం ఐపీ పీడీ శ్రీనివా సులు, తహసీల్దార్ వెంకటే శ్వర్లు, ఎంపీడీవో రమణ మూర్తి, ఏపీవో చంద్రశేఖర్, అధికా రులు పాల్గొన్నారు.

గోనెగండ్ల : గ్రామ శివారులో ఓ రైతు ఏర్పాటు చేసిన ఉల్లి గోడౌన్‌ను కలెక్టర్ సత్యనారాయణ బుధవారం పరిశీలించారు. గోదామును పరిశీలిస్తూ దీని ఏర్పాటుకు ప్రభుత్వం ఎంత సబ్సిడీ ఇచ్చింది, ఎంత అదాయం పొందుతున్నారని రైతును అడిగి తెలుసుకున్నారు. అలాగే మిరప, టమోట, పూల నారను పరిశీలించారు. రైతు షేక్ ఆహ్మద్ మాట్లాడుతూ అదాయం పెద్దగా లేకపోయినా కూలీలకు పని కల్పిస్తున్నామన్నారు. అనంతరం అక్కడ పనిచేస్తున్న కూలీలతో ఆయన మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉద్యానవన శాఖ జిల్లా పీడీ శ్రీనివాసులు, ఏడీఏ రఘునాథరెడ్డి, శ్రీవాణి, మంగమ్మ, తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో నాగరాజు, ఏపీవో మల్లికార్జున, ఏవో సరిత, పాల్గొన్నారు.



పంటలను పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యనారాయణ



ఉల్లి గోదామును పరిశీలిస్తూ..

రవీంద్రభారతిలో ఇంగ్లీష్ క్లబ్ వేడుకలు



సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులు

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలోని రవీంద్రభారతి పాఠశాలలో బుధవారం ఇంగ్లీష్ క్లబ్ వేడుకలు జరిగాయి. ప్రిన్సిపాల్ అల్తాఫ్, డీన్ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇంగ్లీష్‌కు ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. అన్ని రంగాల్లో రాణించాలంటే ఇంగ్లీష్ భాష చాలా అవసరమన్నారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

'మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి'



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

ఎమ్మిగనూరు టౌన్: ఎమ్మిగనూరులో మహిళా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎన్ఎస్‌యూఐ తాలుకా అధ్యక్ష, కార్యదర్శులు వీరేష్ యాదవ్, ఉసేని కోరారు. బుధవారం బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంకు వచ్చిన కలెక్టర్‌ను కలిసి వివిధ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. మహిళా డిగ్రీ కళాశాల లేకపోవడంతో విద్యార్థినులు ఇంటర్‌తోనే చదువులకు స్వస్తి చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే నందవరం, గోనెగండ్లలలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని, ఎస్సీ, బీసీ హాస్టల్లో, ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని కోరారు.

'ప్రజలకు ఆన్‌లైన్ సేవలను చేరువ చేయాలి'

ఎమ్మిగనూరు: పురపాలక సంఘం పరిధిలో ప్రజలకు ఆన్‌లైన్ సేవలను మరింత చేరవయ్యేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని మున్సిపాలిటీల నోడల్ అధికారిణి, జాయింట్ డైరెక్టర్ ఏవీ రమణి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలో సంజీవయ్య నగర్, ముగతి పేట, మేకల మార్కెట్‌లో ఏర్పాటు చేసిన ప్రీ స్కూళ్లను పరిశీలించారు. అలాగే ఎంఎస్‌నగర్‌లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆన్‌లైన్ సేవలను మరింత మెరుగు పరచేందుకు అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, డీఈలు వెంకటేశ్వర్లు, రవి ప్రకాష్, ఏఈ ఆదినారాయణ రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఏవీ రమణి

శిఖరధ్వజ నాగప్రతిష్ఠ

గోనెగండ్ల: మండల పరిధిలోని కులమాల గ్రామంలో బుధవారం పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ శిఖరధ్వజ నాగ ప్రతిష్ఠ ఘనంగా జరిగింది. గ్రామంలోని మహిళలు, పిల్లలు, వృద్ధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. శాస్త్రోక్తంగా వేద పండితులు పూజలు నిర్వహించి యంత్ర, ధ్వజ, శిఖర, నాగ ధ్వజ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందాంబకు కల్యాణ మహోత్సవం నిర్వహించి అన్నదానం చేశారు. పూజ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయ శిరీష, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, రామిరెడ్డి, వీరస్వామి, పాండురంగారెడ్డి, లోకనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

'వైద్యులపై చర్య తీసుకోవాలి'

ఎమ్మిగనూరు టౌన్: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో సమయ పాలన పాటించని వైద్యులపై చర్యలు తీసుకోవాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నరసన్న డిమాండ్ చేశారు. వేలాది రూపాయల వేతనాలు తీసుకుంటూ దనార్జనే ధ్యేయంగా ప్రైవేటు ఆస్పత్రులకు ప్రాధాన్యత నిస్తున్నారని ఆరోపించారు.

'జీ ప్లస్ 3 గృహాలు నిర్మించొద్దు'



సోమప్ప సర్కిల్‌లో రాస్తారోకో చేస్తున్న మైనార్టీ కాలనీ వాసులు

ఎమ్మిగనూరు: పట్టణ శివారులోని ఎన్టీఆర్ ముస్లిం మైనార్టీ కాలనీలో జీప్లస్ 3 గృహాలు నిర్మించరాదని కాలనీ వాసులు బుధవారం పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. సోమప్ప సర్కిల్‌కు చేరుకొని మానవహారం చేపట్టారు. అర్ధగంటకు పైగా ఆందోళన చేశారు. జీప్లస్ 3గృహాలు నిర్మించవద్దని, ఎమ్మెల్యే, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, రూరల్ ఎస్ఐ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. కొద్దిసేపు రోడ్డుపై బైఠాయించారు. ఎస్ఐ హరిప్రసాద్‌అక్కడికి చేరుకొని ఆందోళన విరమించాలని కోరారు. రూరల్ ఎస్ఐని పిలిపించాలని ఎస్ఐతో కొద్దిసేపు వాగ్వాదానికి దిగారు. ఎట్టకేలకు ఎస్ఐ సర్దిచెప్పి మీ సమస్య తహసీల్దార్‌కు చెప్పుకోవాలని సూచించారు. అక్కడి నుంచి తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని అక్కడ కొద్దిసేపు బైఠాయించి పెద్ద పెట్టున నినాదాలు చేశారు. తహసీల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మీ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం వారు మున్సిపల్ కమీషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

'కరువు మండలంగా ప్రకటించాలి'

గోనెగండ్ల: మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కలెక్టర్ సత్యనారాయణకు గోనెగండ్ల వైసీపీ నాయకులు బాస్కర్ రెడ్డి, గోవిందు, దొరబాబు, వెంకటరెడ్డి, ఉల్చాల రంగన్న వినతి పత్రం అందజేశారు. మండలంలోని రైతులు తీవ్ర అనావృష్టితో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఈ ఏడాదైన మండలంను కరువు మండలంగా ప్రకటించాలని కోరారు.

కార్లు ఢీ.. ఆరుగురికి గాయాలు



ప్రమాద స్థలం వద్ద గుమికూడిన జనం

ఎమ్మిగనూరు టౌన్: కార్లు పరస్పరం ఢీకొనడంతో ఆరుగురికి గాయాలయ్యాయి. మంత్రాలయంకు చెందిన సర్పంచ్ భీమన్న, ఉప సర్పంచ్ గోరుకల్లు కృష్ణలతో పాటు మరో నలుగురు బుధవారం ఎమ్మిగనూరుకు కారులో బయల్దేరారు. నందవరం మండలం హాలహర్వి గ్రామ ప్రధాన రహదారి వద్ద కేరళ నుంచి వస్తున్న మరో కారు వేగంగా వచ్చి వీరి కారును ఢీకొంది. దీంతో సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్ గోరుకల్లు కృష్ణ, బడేసాబ్, సంజీవ్‌కులకర్నిలకు గాయాలయ్యాయి. అలాగే కేరళ నుంచి వస్తున్న వాహనంలో ప్రయాణిస్తున్న మోహన్‌దాసు, శివప్రసాద్‌కు గాయాలయ్యాయి. స్థానికులు ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆస్పత్రికి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించారు. ఆరుగురు గాయపడి ఆస్పత్రికి చేరుకున్న సమయంలో వైద్యులు లేకపోవడంతో క్షతగాత్రుల బంధువులు ఆందోళనకు దిగారు. నందవరం ఎస్ఐ జగన్మోహన్‌యాదవ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పోకిరీల ఆగడాలు

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలోని బస్టాండ్‌లో సాయంత్రం అయితే చాలు కొందరు యువకులు తిష్టవేస్తున్నారు. విద్యాపరంగా అభివృద్ధి చెందిన ఎమ్మిగనూరుకు మండల విద్యార్థులేగాక మంత్రాలయం, పెద్దకడుబూరు, నందవరం, గోనెగండ్ల, దేవనకొండ, పత్తికొండ తదితర ప్రాంతాల నుంచి ప్రతిరోజూ వస్తుంటారు. అయితే సాయంత్రం పాఠశాలలు, కళాశాలలు వదిలే సమయంలో బస్టాండ్ విద్యార్థులతో రద్దీగా మారుతుంది. కొంతమంది విద్యార్థులు తమ వెకిలి చేష్టలతో పలువురిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లుగా తెలుస్తోంది. వీరి ఆగడాలకు విద్యార్థినులు, మహిళలు పడుతున్న ఇబ్బందులు వర్ణ నాతీతం. బస్టాండ్‌కు వచ్చిపోయే బస్సులకు దారిని కూడా వదలడంలేదు. దీంతో అక్కడ నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. విద్యార్థులు గొడవలకు దిగి ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లుగా పలువురు ఆరోపిస్తు న్నారు. బస్సులు వచ్చినప్పుడు ఎక్కేందుకు పోటీపడు తుండటంతో కొంతమంది ప్రయాణికులు కిందపడి గాయాలపాలవుతున్న ఘటనలు ఉన్నాయి. బాలికల జూనియర్ కళాశాల వద్ద కొంతమంది పోకిరీలు తిష్టవేస్తూ బాలికలు, యువతులను కామెంట్ చేస్తున్ననట్లు సమాచారం. సాయంకాలం ఇంటికెళ్లే సమయంలో బాలికలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

'వాల్మీకులకు న్యాయం జరిగే వరకు పోరాటం'



కరపత్రాలను విడుదల చేస్తున్న వాల్మీకి సంఘం నాయకులు

గోనెగండ్ల: వాల్మీకులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేసామని వీఆర్‌పీఎస్ తాలూకా అధ్యక్షుడు వీజీఆర్ కొండయ్య అన్నారు. బుధవారం అల్వాల గ్రామంలో కరపత్రాలను విడుదల చేశారు. తెలుగుదేశం ఎన్నికల సమయంలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని హామీ ఇచ్చి పెట్లు గడుస్తున్నా నేరవేర్చలేదన్నారు. ఈనెల 6వ తేదిన ఎమ్మిగనూరు శివసర్కిల్ దిగ్బంధనం చేపడుతున్నామన్నారు. వాల్మీకులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రంగన్న, అల్వాల రాముడు, ప్రమోద్ నాయుడులు పాల్గొన్నారు.

బీఎస్‌యూ నూతన కార్యవర్గం ఎన్నిక

ఎమ్మిగనూరు: పట్టణంలోని పూలే అంబేద్కర్ లైబ్రెరీలో బుధవారం బహుజన స్టూడెంట్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని జిల్లా కో ఆర్డినేటర్ దేవదానం సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా వీరేష్, ప్రధాన కార్యదర్శిగా జయరాజు, కార్యదర్శిగా నాగేష్, నరసింహుడు, సంపత్, కుమార్, ఈరన్న, సురేష్, విజయ్, సునీల్, ఆశోక్‌కుమార్, నబిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దేవదానం మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన హక్కుల కొరకు పోరాడాలని నూతన కార్యవర్గ సభ్యులకు సూచించారు.

సూక్ష్మ సాగునీటిపై అవగాహన కల్పించండి

- కలెక్టర్ సత్యనారాయణ
- కేవీకేలో పంటల పరిశీలన

ఎమ్మిగనూరు రూరల్/గోనెగండ్ల: డివిజన్ పరిధిలోని రైతులకు సూక్ష్మ సాగునీటి పథకాలు, పంటలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సత్యనారాయణ సూచించారు. బుధవారం మండల పరిధిలోని కృషివిజ్ఞాన కేంద్రంలో ఆదోని డివిజన్ స్థాయి డ్రిప్ అధికారుల, ఎంపీఈవోలతో సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో తక్కువ నీటితో రైతులు పంటలను సాగుచేసుకునేందు డ్రిప్ పద్ధతిపై అవగాహన కల్పించాలన్నారు. ఆయా మండలాల్లోని అధికారులు తమకు ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. సమస్యలుంటే స్థానిక అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రంలో శాస్త్రవేత్తలు సాగుచేసిన పంటలను పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఆర్డీవో ఓబులేసు, ఏపీఎం ఐపీ పీడీ శ్రీనివా సులు, తహసీల్దార్ వెంకటే శ్వర్లు, ఎంపీడీవో రమణ మూర్తి, ఏపీవో చంద్రశేఖర్, అధికా రులు పాల్గొన్నారు.

గోనెగండ్ల : గ్రామ శివారులో ఓ రైతు ఏర్పాటు చేసిన ఉల్లి గోదామును కలెక్టర్ సత్యనారాయణ బుధవారం పరిశీలించారు.

గోదామును పరిశీలిస్తూ దీని ఏర్పాటుకు ప్రభుత్వం ఎంత సబ్సిడీ ఇచ్చింది, ఎంత అదాయం పొందుతున్నారని రైతును అడిగి తెలుసుకున్నారు. అలాగే మిరప, టమోట, పూల నారును పరిశీలించారు. రైతు షేక్ అహ్మద్ మాట్లాడుతూ అదాయం పెద్దగా లేకపోయినా కూలీలకు పని కల్పిస్తున్నామన్నారు. అనంతరం అక్కడ పనిచేస్తున్న కూలీలతో ఆయన మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉద్యానవన శాఖ జిల్లా పీడీ శ్రీనివాసులు, ఏడీఏ రఘునాథ్‌రెడ్డి, శ్రీవాణి, మంగమ్మ, తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో నాగరాజు, ఏపీవో మల్లికార్జున, ఏవో సరిత, పాల్గొన్నారు.



పంటలను పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యనారాయణ



ఉల్లి గోదామును పరిశీలిస్తూ..

రవీంద్రభారతిలో ఇంగ్లీష్ క్లబ్ వేడుకలు



సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులు

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలోని రవీంద్రభారతి పాఠశాలలో బుధవారం ఇంగ్లీష్ క్లబ్ వేడుకలు జరిగాయి. ప్రిన్సిపాల్ అల్తాఫ్, డీన్ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇంగ్లీష్‌కు ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. అన్ని రంగాల్లో రాణించాలంటే ఇంగ్లీష్ భాష చాలా అవసరమన్నారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

'మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి'



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

ఎమ్మిగనూరు టౌన్: ఎమ్మిగనూరులో మహిళా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎన్ఎస్‌యూఐ తాలుకా అధ్యక్ష, కార్యదర్శులు వీరేష్ యాదవ్, ఉసేని కోరారు. బుధవారం బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంకు వచ్చిన కలెక్టర్‌ను కలిసి వివిధ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. మహిళా డిగ్రీ కళాశాల లేకపోవడంతో విద్యార్థినులు ఇంటర్‌తోనే చదువులకు స్వస్తి చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే నందవరం, గోనెగండ్లలలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని, ఎస్సీ, బీసీ హాస్టల్‌లో, ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని కోరారు.

'ప్రజలకు ఆన్‌లైన్ సేవలను చేరువ చేయాలి'



ఏవీ రమణి

ఎమ్మిగనూరు: పురపాలక సంఘం పరిధిలో ప్రజలకు ఆన్‌లైన్ సేవలను మరింత చేరవయ్యేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని మున్సిపాలిటీల నోడల్ అధికారిణి, జాయింట్ డైరెక్టర్ ఏవీ రమణి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలో సంజీవయ్య నగర్, ముగతి పేట, మేకల మార్కెట్‌లో ఏర్పాటు చేసిన ప్రీ స్కూళ్లను పరిశీలించారు. అలాగే ఎంఎస్‌నగర్‌లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆన్‌లైన్ సేవలను మరింత మెరుగు పరచేందుకు అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, డీఈలు వెంకటేశ్వర్లు, రవి ప్రకాష్, ఏఈ ఆదినారాయణ రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'జీ ప్లస్ 3 గృహాలు నిర్మించొద్దు'



సోమప్ప సర్కిల్‌లో రాస్తారోకో చేస్తున్న మైనార్టీ కాలనీ వాసులు

ఎమ్మిగనూరు: పట్టణ శివారులోని ఎన్టీఆర్ ముస్లిం మైనార్టీ కాలనీలో జీప్లస్ 3 గృహాలు నిర్మించరాదని కాలనీ వాసులు బుధవారం పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. సోమప్ప సర్కిల్‌కు చేరుకొని మానవహారం చేపట్టారు. అర్ధగంటకు పైగా ఆందోళన చేశారు. జీప్లస్ 3గృహాలు నిర్మించవద్దని, ఎమ్మెల్యే, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, రూరల్ ఎస్ఐ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. కొద్దిసేపు రోడ్డుపై బైఠాయించారు. ఎస్ఐ హరిప్రసాద్‌అక్కడికి చేరుకొని ఆందోళన విరమించాలని కోరారు. రూరల్ ఎస్ఐని పిలిపించాలని ఎస్ఐతో కొద్దిసేపు వాగ్వాదానికి దిగారు. ఎట్టకేలకు ఎస్ఐ సర్దిచెప్పి మీ సమస్య తహసీల్దార్‌కు చెప్పుకోవాలని సూచించారు. అక్కడి నుంచి తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని అక్కడ కొద్దిసేపు బైఠాయించి పెద్ద పెట్టున నినాదాలు చేశారు. తహసీల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మీ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం వారు మున్సిపల్ కమీషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

'కరువు మండలంగా ప్రకటించాలి'

గోనెగండ్ల: మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కలెక్టర్ సత్యనారాయణకు గోనెగండ్ల వైసీపీ నాయకులు బాస్కర్ రెడ్డి, గోవిందు, దొరబాబు, వెంకటరెడ్డి, ఉల్చాల రంగన్న వినతి పత్రం అందజేశారు. మండలంలోని రైతులు తీవ్ర అనావృష్టితో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఈ ఏడాదైన మండలంను కరువు మండలంగా ప్రకటించాలని కోరారు.

శిఖరధ్వజ నాగప్రతిష్ఠ

గోనెగండ్ల: మండల పరిధిలోని కులమాల గ్రామంలో బుధవారం పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ శిఖరధ్వజ నాగ ప్రతిష్ఠ ఘనంగా జరిగింది. గ్రామంలోని మహిళలు, పిల్లలు, వృద్ధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. శాస్త్రోక్తంగా వేద పండితులు పూజలు నిర్వహించి యంత్ర, ధ్వజ, శిఖర, నాగ ధ్వజ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందాంబకు కల్యాణ మహోత్సవం నిర్వహించి అన్నదానం చేశారు. పూజ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయ శిరీష, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, రామిరెడ్డి, వీరస్వామి, పాండురంగారెడ్డి, లోకనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

'వైద్యులపై చర్య తీసుకోవాలి'

ఎమ్మిగనూరు టౌన్: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో సమయ పాలన పాటించని వైద్యులపై చర్యలు తీసుకోవాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నరసన్న డిమాండ్ చేశారు. వేలాది రుపాయల వేతనాలు తీసుకుంటూ దనార్జనే ధ్యేయంగా ప్రైవేటు ఆస్పత్రులకు ప్రాధాన్యత నిస్తున్నారని ఆరోపించారు.

కార్లు ఢీ.. ఆరుగురికి గాయాలు



ప్రమాద స్థలం వద్ద గుమికూడిన జనం

ఎమ్మిగనూరు టౌన్: కార్లు పరస్పరం ఢీకొనడంతో ఆరుగురికి గాయాలయ్యాయి. మంత్రాలయంకు చెందిన సర్పంచ్ భీమన్న, ఉప సర్పంచ్ గోరుకల్లు కృష్ణలతో పాటు మరో నలుగురు బుధవారం ఎమ్మిగనూరుకు కారులో బయల్దేరారు. నందవరం మండలం హాలహర్వి గ్రామ ప్రధాన రహదారి వద్ద కేరళ నుంచి వస్తున్న మరో కారు వేగంగా వచ్చి వీరి కారును ఢీకొంది. దీంతో సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్ గోరుకల్లు కృష్ణ, బడేసాబ్, సంజీవ్‌కులకర్నిలకు గాయాలయ్యాయి. అలాగే కేరళ నుంచి వస్తున్న వాహనంలో ప్రయాణిస్తున్న మోహన్‌దాసు, శివప్రసాద్‌కు గాయాలయ్యాయి. స్థానికులు ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆస్పత్రికి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించారు. ఆరుగురు గాయపడి ఆస్పత్రికి చేరుకున్న సమయంలో వైద్యులు లేకపోవడంతో క్షతగాత్రుల బంధువులు ఆందోళనకు దిగారు. నందవరం ఎస్ఐ జగన్మోహన్‌యాదవ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పోకిరీల ఆగడాలు

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలోని బస్టాండ్‌లో సాయంత్రం అయితే చాలు కొందరు యువకులు తిష్టవేస్తున్నారు. విద్యాపరంగా అభివృద్ధి చెందిన ఎమ్మిగనూరుకు మండల విద్యార్థులేగాక మంత్రాలయం, పెద్దకడుబూరు, నందవరం, గోనెగండ్ల, దేవనకొండ, పత్తికొండ తదితర ప్రాంతాల నుంచి ప్రతిరోజూ వస్తుంటారు. అయితే సాయంత్రం పాఠశాలలు, కళాశాలలు వదిలే సమయంలో బస్టాండ్ విద్యార్థులతో రద్దీగా మారుతుంది. కొంతమంది విద్యార్థులు తమ వెకిలి చేష్టలతో పలువురిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లుగా తెలుస్తోంది. వీరి ఆగడాలకు విద్యార్థినులు, మహిళలు పడుతున్న ఇబ్బందులు వర్ణ నాతీతం. బస్టాండ్‌కు వచ్చిపోయే బస్సులకు దారిని కూడా వదలడంలేదు. దీంతో అక్కడ నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. విద్యార్థులు గొడవలకు దిగి ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లుగా పలువురు ఆరోపిస్తు న్నారు. బస్సులు వచ్చినప్పుడు ఎక్కేందుకు పోటీపడు తుండటంతో కొంతమంది ప్రయాణికులు కిందపడి గాయాలపాలవుతున్న ఘటనలు ఉన్నాయి. బాలికల జూనియర్ కళాశాల వద్ద కొంతమంది పోకిరీలు తిష్టవేస్తూ బాలికలు, యువతులను కామెంట్ చేస్తున్ననట్లు సమాచారం. సాయంకాలం ఇంటికెళ్లే సమయంలో బాలికలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

'వాల్మీకులకు న్యాయం జరిగే వరకు పోరాటం'



కరపత్రాలను విడుదల చేస్తున్న వాల్మీకి సంఘం నాయకులు

గోనెగండ్ల: వాల్మీకులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని వీఆర్‌పీఎస్ తాలుకా అధ్యక్షుడు వీజీఆర్ కొండయ్య అన్నారు. బుధవారం అల్వాల గ్రామంలో కరపత్రాలను విడుదల చేశారు. తెలుగుదేశం ఎన్నికల సమయంలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా నేరవేర్చలేదన్నారు. ఈనెల 6వ తేదిన ఎమ్మిగనూరు శివసర్కిల్ దిగ్బంధను చేపడుతున్నామన్నారు. వాల్మీకులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రంగన్న, అల్వాల రాముడు, ప్రమోద్ నాయుడులు పాల్గొన్నారు.